

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర! 9లో

నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి

ఒంగోలు,

fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 282 పేజీలు: 12 వెల: 8.00

# ఇక సీ-ప్లేన్‌తో పర్యాటకం పరుగు







### విజయవాడ పున్నమిఘాట్ వద్ద సీ-ప్లేన్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు

### ఏపి బ్రాండ్‌కు పునర్వైభవం తెస్తాం

### కొత్త ఆవిష్కరణలతోనే సంపద సృష్టి

### యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి: సిఎం



శనివారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి సీ-ప్లేన్‌లో ప్రయాణించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాత వార్త ప్రతినిధి:** నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకు వీలవుతుందన్నారు.. సీప్లేన్‌సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకు నిద్ర >>2


చాగంటి కోటేశ్వరరావు


పట్టాభిరామ్


జివి రెడ్డి


తేజస్వి

## వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

### 59 మందికి అందిన నామినేటెడ్ పదవులు

### రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి, మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహ్మద్ షరీఫ్, నాటక అకాడెమీ చైర్మన్‌గా మళ్లీ గుమ్మడి గోపాలకృష్ణ, కాపు కార్పొరేన్‌కు కొత్తపల్లి, వైశ్య కార్పొరేషన్‌కు పారేపల్లి

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నామినేటెడ్ పదువుల రెండో జాబితా విడుదల చేసింది ప్రభుత్వం. మిత్ర పక్షాలైన జనసేన, బిజెపి నేతలతో కసరత్తు చేసిన అనంతరం సిఎం చంద్రబాబు ఆయా నామినేటేడ్ పదవులకు ఎంపిక చేశారు. శనివారం సిఎం నామినేటెడ్ పోస్టుల లిస్టును విడుదల చేసారు. ఈ జాబితాలో 59మంది నేతలకు పదవులు దక్కాయి. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులువరించాయి. దూండీ రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితులయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకట >>10

## శ్రీశైలం అభివృద్ధికి మంత్రుల కమిటీ

### టిటిడి తరహాలో దేవస్థానం మెరుగుకు చర్యలు

**నంద్యాల,నవంబర్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు స్పష్టం చేసారు. శనివారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమీ ఘాట్ నుంచి సి-ప్లేన్‌ను నూతనంగా ప్రారంభించి అక్కడి నుండి ముఖ్యమంత్రి, కేంద్ర విమానయనామంత్రి రామ్మోహన్ నాయుడుతో కలసి శ్రీశైలంకు రెండు గంటలకు చేరు కున్నారు. శ్రీశైలం పాతళంగంగ వద్ద బోటింగ్ పాయింటు వద్ద సి-ప్లేన్ విజవంతంగా ల్యాండు కావడం జరిగింది. శ్రీశైలం పాతళగంగలో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం >>2

## ఇక 'వాట్సాప్ గవర్నెన్స్'

### ప్రజల సమగ్ర డేటా అనుసంధానం ద్వారా మెరుగైన సేవలు

### అర్హులకే పథకాలు అందేలా ఆర్టీజిఎస్

### పుట్టిన ప్రతిబిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)పై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టిబిల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాటాడుతూ ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని అన్నారు.

అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానంచేసి, ప్రభుత్వపథకాలు, కార్యక్రమాలను డాటాద్వారా విశ్లేషించాల న్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జిపిఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సిఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలు న్నప్పటికీ అధికారుల్లో చాలామందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థు లను, ఇంటర్వ్యూ లకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు.

రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరిచేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపా యాలపై కసరత్తు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమీక్షలో ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## దుర్మార్గులను వదలొద్దు

### పోలీసులకు సూచించిన హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** నేర నియంత్రణపై అత్యంత బాధ్యయుతంగా పోలీసు వ్యవహరించాల్సి ఉందని ఏపీ హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. నమోదు చేసిన ప్రతి కేసు సాక్ష్యాధారాలు ఉండాలన్నారు. న్యాయ స్థానాల్లో ఆయా కేసులకు సంబంధించి చోటు చేసుకున్న అంశాలపై స్పష్టతతో వివరించే దిశలో కేసులు నమోదు ఉండాలన్నారు పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళలు, చిన్నారుల భద్రత, గంజాయి నిర్మూలన, సోషల్ మీడియాలో అశ్లీల, అసభ్య పోస్టుల నియంత్రణపై డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ ఎడిజి లడ్డా, యాంటి నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ, లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్, సిఐడి ఎడిజి >>2

## అక్రమ గ్రానైట్ తవ్వకాలపై కఠిన చర్యలు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ అనుమతులు లేకుండా అడ్డదిడ్డంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే తీవ్ర పరిణామాలుంటాయనీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పంచాయతీరాజ్ ఆస్తులకు భంగం కలిగించినా, ఇబ్బందులు పెట్టినా సహించేది లేదని స్పష్టం చేసారు. ఎస్.జగన్నాథపురం గ్రామంలో అనుమతులకు విరుద్ధంగా సాగిన రెడ్ గ్రావెల్ తవ్వకాలపై విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు ఇవ్వడంతో అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడ్డాయి. బెకెమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థ 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6 లక్షల క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు గుర్తించారు. ఇటీవల పవన్ కల్యాణ్ దీపం 2 పథకం ప్రారంభం కోసం ఐ.ఎస్.జగన్నాథపురంలో పర్యటించారు. అక్కడి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొండ సమీపంలో ఎర్ర కంకర తవ్వారు. భారీగా తవ్వకాలు సాగించినట్లు చూస్తుంటేనే కనిపించే పరిస్థితి ఉండటంతో ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ తవ్వకాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి విచారణ నివేదిక చేరింది. ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలోని సర్వే నెంబర్ 425 లో 6.18 ఎకరాల్లో 74,875 క్యూబిక్ మీటర్లు తవ్వుకొనేందుకు అనుమతి తీసుకొని ఎలాంటి తవ్వకాలు చేయలేదు. అదే సర్వే నెంబర్‌లో మరోచోట 1.48 ఎకరాల్లో 36,107 క్యూబిక్ మీటర్లకు అనుమతి తీసుకొని 33,637 క్యూబిక్ మీటర్లు తవ్వుకున్నారు. అదే సర్వే నెంబర్‌లో మరో చోట ఎలాంటి అనుమతులు లేకుండా 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6,15,683 క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు తాజా విచారణలో గుర్తించారు. అనుమతిఉన్నచోట తవ్వకుండా మరోచోట తవ్వడం నిబంధనలకు విరుద్ధం. అలా తవ్విన రెడ్ గ్రావెల్‌ను అనుమతి ఉన్న ప్రదేశాల >>2

## అమరావతిలో 500 పడకలతో ఇఎస్ఐ ఆసుపత్రి

**విజయవాడ నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిరాజధాని అమరావతిలో 500 పడకల ఇఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటు 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో వైద్య కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతి తెలిపింది. ఉమ్మడి ఎపిలో ఏర్పాటు చేసిన ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి విభజన అనంతరం తెలంగాణకు వెళ్లిపోయింది. ఆ తర్వాత రాష్ట్రంలో ఆ స్థాయి ఆసుపత్రిలేదు. దీంతో అమరావతిలో ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్‌లో నిర్మించినట్లే అమరావతిలోనూ ఏర్పాటు చేయనున్నారు. ఆసుపత్రి వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించి వివరణాత్మ నివేదికను సమర్పించేందుకు ఇఎస్ఐ కార్పొరేషన్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వ ఇఎస్ఐ కార్పొరేషన్‌కు సమర్పించనుంది. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం వైద్య కళాశాల ఏర్పాటుకు 25 ఎకరాలు ఇఎస్ఐసి నిబంధనల ప్రకారం 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 10 ఎకరాలు ఉండాలి. ఈ మేరకు భూములు కేటాయించనున్నారు. ఆసుపత్రి నిర్మాణం నిర్వహణను ఇఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాలనుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. అమరావతిని కలుపుతూ ఇప్పటికే జాతీయ రహదారులు రైలు మార్గాలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు హోటళ్లు, విద్యా సంస్థలు పరిశ్రమలు వస్తాయి. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఇఎస్ఐ పరిధిలోకి వస్తారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1455987 మంది ఇఎస్ఐ ఉద్యోగులు ఉంటే విజయవాడ, గుంటూరు నగరాల పరిధిలో 4 లక్షలకు పైగా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరగనుంది.

వీరిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. గతంలో రాష్ట్రానికి మంజూరై ప్రారంభానికి నోచుకోని ఆసుపత్రులను వేగంగా పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఆ మేరకు చర్యలు చేపట్టింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో నిర్మించనున్న 30 పడకల ఆసు పత్రి పనులకు ఇటీవలే శంకుస్థాపన జరిగింది. గుంటూరు తిరుపతిలోని శ్రీసిటీలో 100 పడకల ఆసుపత్రులను మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమిని ఇఎస్ఐ కార్పొరేషన్‌కు అప్పగించారు. పెనుకొండ కర్నూలుల్లో 30 పడకల చొప్పున ఆసుపత్రులను మంజూరు చేయగా రాష్ట్రం భూమి కేటాయించింది. కర్నూలులో భూమి కేటాయించి కార్పొరేషన్‌కు అప్పగించారు.

## తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్



### కల్తీ నెయ్యి ఉదంతంపై ఇక జోరుగా దర్యాప్తు

### తిరుమలలోనే ఉండి విచారణ జరుపనున్న అధికారులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని "సిట్"బృందం ఏర్పాటైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దాదాపు నెలరోజుల తరువాత సిబిఐ నేతృత్వంలోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం పూర్తిస్థాయిలో శనివారం ఏర్పాటైంది.

ఈ బృందంలోని అధికారులు రెండు రోజుల్లో తిరుమలకు చేరుకోనున్నారనేది సమాచారం. వారం రోజులపాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల, తిరుపతిలోనే ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులతో బాటు టిటిడి అధికారులు, ఉద్యోగులను ఆశ్చర్యానికి గురిచేసింది.

కల్తీనెయ్యి వాడారనే దుమారం తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. రాష్ట్రంలోని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమిప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేవుని లడ్డూ కల్తీనెయ్యి దుమారంపై సంచలన ప్రకటన చేశారు. దీంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీ నెయ్యిలో జంతువులకొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తనిఖీలు చేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధారణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా >>2

## కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం 9లో

## వర్రా రవీంద్రారెడ్డిపై ఎస్సీ, ఎస్టి కేసు

**పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ సోషియల్ మీడియా కన్వీనరుగా పనిచేసిన వర్రా రవీంద్రారెడ్డిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గత ప్రభుత్వంలో సోషియల్ మీడియాలో ప్రముఖ రాజకీయ నాయకులపైన, ప్రతిపక్ష పార్టీ ముఖ్య కార్యకర్తలపైన వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టింగులు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో రవీంద్రపై పలు కేసుల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం పులివెందుల అర్బన్ స్టేషన్‌లో సింహాద్రిపురం మండలం సింహాద్రిపురానికి చెందిన పుల్లప్పగారి గంగన్న కుమారుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవీంద్రారెడ్డిపై సిఐ జీవన్ గంగనాథ్‌బాబు ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

సోషియల్ మీడియాలో హరిని మాదిగలు అంటూ కులాన్ని దూషిస్తూ పోస్టింగులు పెట్టారని, తద్వారా హరికి అవమానం జరిగినట్లు, కావున పోస్టింగులు పెట్టిన సంబంధిత రవీంద్రారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అసభ్యకరంగా దూషిస్తూ చేసిన పోస్టింగులపై మరికొన్ని ఫిర్యాదులు కూడా అందినట్లు, వాటిపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై డీఎస్పీ మురళినాయక్‌ను వివరణ కోరగా ఇంకా కేసు నమోదు విషయం నా దృష్టికి రాలేదని, త్వరలో విచారించి వివరాలు తెలియజేస్తానన్నారు.




శనివారం విజయవాడ పున్నమిఘాట్‌లో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పర్యాటకం పరుగు

>> పోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో సీప్లేన్ లాంచ్‌ను సిఎం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడారు.

**కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:**

ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అవహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఏపిని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రంలో టూరిజం ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని సిఎం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీగారు కూడా సీప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. సీప్లేన్‌కు ఎక్కువ విమానాశ్రయాలు అవసరం లేదు. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలతో పాటు సీప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏదైనా కాలంలో పది సీప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీప్లేన్లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నా. రాబోయే రోజుల్లో హెలీ పోర్ట్ కంటే స్మార్ట్ పోర్ట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ పోర్ట్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. మనకు ఏడు పోర్టులున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు.

**సీప్లేన్ ఓ కొత్త ప్రయోగం:**

సీప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అది అమరావతిలోనే జరగాలి.. మెట్టమొదట మనమే దాన్ని ప్రారంభించాలనేదే నా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలెన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ ముఖ్యమంత్రి తెలిపారు.భవిష్యత్ అంతా వ్యాపారానిదే అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సీప్లేన్ లాంచింగ్ కార్యక్రమంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశైలం పాతాళ గంగలో సీ ప్లేన్ డెమోలాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎఫ్ఐసీసీఐ పార్ట్నర్స్‌గా ఉన్నారు. శనివారం విజయవాడ పున్నమిఘాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు సీ ప్లేన్ ప్రారంభించి కేంద్ర విమానయాన శాఖ మంత్రిరామ్మోహన్ నాయుడుతో కలిసి అందులో ప్రయాణించి శ్రీశైలానికి విచ్చేశారు. శ్రీశైలం పాతాళగంగలో సురక్షితంగా సీ ప్లేన్ ల్యాండ్ అయ్యింది. రాష్ట్ర మంత్రులు ఎస్ఎండి ఫరూక్ , బీసీ జనార్దన్ రెడ్డి , కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు.

# అభివృద్ధికి మంత్రుల కమిటీ

>> నిర్వహించడం జరిగింది.అనంతరం పాతళగంగ నుండి ఏపి టూరిజం తీగమార్గంన పైకి రావడం జరిగింది.అక్కడి నుండి శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనంనుకు రోడ్డు మార్గం కాన్వయ్‌లో వెళ్లడం జరిగింది.దర్శనానంతరం పర్యటకశాఖ తీగమార్గం వద్దకు చేరుకోని అక్కడ విలేఖర్లతో మాట్లడటం జరిగింది.ఇక్కడ ఈ రోజు అతిముఖ్యమైన కార్యక్రమం ప్రారంబించడం జరిగిందన్నారు. నల్లమల్ల కొండల్లో భ్రమరాంబదేవి,మల్లికార్జునస్వామి స్వయంబుగా కొలువైఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం,విశ్వాసం అన్నారు.శ్రీశైలక్షేత్రం ఓ దివ్యక్షేత్రం ఇక్కడ పర్యాటక రంగంను కూడా ప్రమోట్ చేయాడాని అనుకూలంగా ఉందని చెప్పారు.తుమ్మలబైలు టైగర్ సఫారిగా తయారు చేసుకోవాడానికి అవకాశం ఉందని అన్నారు. దేశంలోనే శ్రీశైలం డ్యాం ఒక పెద్ద డ్యాం పర్యటకులు ఎక్కువగా వస్తారు అన్నారు.ఒక ప్రక్క శ్రీశైలం రోఫ్‌వే దినిని నేనే ప్రారంబించాను.ఇప్పుడు నేనే చూసాను ఒక అద్భుతమైన అనుభూతి నాకు కూడ కలిగిందన్నారు.సి-ప్లేన్ ఎక్కిన తరువాత విజయవాడ నుండి శ్రీశైలంకు 40నిమిషాల్లో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఈ రోజు నేను ప్రయాణం చేయడం ఓ క్రొత్త అనుభూతి అన్నారు.తిరుమల ఒక పవిత్రమైన దివ్యక్షేత్రం,శ్రీశైలం ఇంకోక పవిత్రమైన దివ్యక్షేత్రం ఇలాంటి వాతవరణం ఎక్కడ దొరకదని అన్నారు.2017వ సంవత్సరంలో ప్రసాదం స్కిం క్రింద 47 కోట్లును తీసుకురావడం జరిగిందని అప్పట్లోనే దినిని ఒక స్పిర్చువల్ సెంటర్‌గా,ఒక టూరిజం సెంటర్‌గా చేయాలని ముందుకుపోవడం జరిగిందని వివరించారు. శ్రీశైలం అబివృద్ధికి మంత్రులతో కమిటి ఏమ్మెల్యేల సలహాలు తీసుకోని అటవి,దేవదాయశాఖ,కలేక్టర్లు అందరు కూర్చోని దీనికి ఒక మాస్టర్‌ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని పేర్కన్నారు.దీనిని అబివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది త్వరలోనే నివేదికలు సమర్పిస్తారని అ నివేదికల అధారంగా చేసుకోని సుండిపెంటను కూడా నివాసయేగ్యంగా తయారుచేస్తు తిరుమల-తిరుపతి దేవస్థానం మాదిరిగా చేయలని అలోచన చేయడం జరుగుతుందన్నారు.

# దుర్మార్గులను వదలొద్దు

>> రవిశంకర్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలతో సమావేశమైన హోంమంత్రి అనిత ఆడబిడ్డలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు(క్రైమ్ ఎగినేస్ట్ విమెన్) నేరాలకు సంబంధించి చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇటువంటి కేసుల్లో నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. వారిపై తగిన ఆధారాలు, నేరాలకు సంబంధించిన సమగ్ర నివేదికతో కేసు నమోదు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అడ్డదిడ్డంగా పోస్టులు పెట్టడం,వాటిని ఇతరులకు పంపించడం,వారు మరొకరకి పంపించడం నేరమనే విషయం ప్రతి ఒక్కరి తెలియాలన్నారు.బాధ్యతాయుతమైన వారిపైన పోస్టింగ్ ఫిర్యాదు చేయడానికి అవకాశం లేని రీతిలో పోస్టింగ్‌లు పెడుతున్నారనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. అతి చిన్న పిల్లలపై లైంగిక అత్యాచారాల అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. నేరస్తుల పట్ల వివక్ష చూపకండన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగానే గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి. ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందంటూ అభాండాలు వేస్తున్నారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు. దుర్గమ్మ గుడికివెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయా లంటే చేయండి మేం ఎదుర్కొంటాం. బాధ్యతగా సమాధానం ఇస్తాం. అంతే కాని అసభ్యంగా పోస్టులు పెట్టేవారిని క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి పిచ్చి పనులు చేసేవారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్‌కు తెలుసా? సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైకాపా కార్యకర్తలను హెచ్చరిస్తున్నామన్నారు,నేరస్తులను మాత్రం వదిలిపెట్టడానికి వీలు లేదన్నారు.అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు.ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ మూలాలున్న ప్రతి కేసుపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక పోలీస్ చట్టాలను ప్రయోగించి ఇకపై సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హోంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం చేయాలని కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిష్కరించాలన్నారు. అన్ని జిల్లాలలో సిసి కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా అన్ని ప్రాంతాలను సిసి కెమెరాల పరిధిలోకి తేవడానికి చర్యలు చేపట్టాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై అఘా యిత్యాలు, అదృశ్యమైన కేసుల ఛేదన దిశగా మరింత శ్రద్ధ పెడతామన్నారు.




జమ్ములో ఇటీవలి ఉగ్రహింసకు నిరసనగా శనివారం గళమెత్తిన విద్యార్థులు

## భూముల మార్కెట్ విలువ

# పెంపునకు ప్రభుత్వ కసరత్తు

## గరిష్ట పెంపు 20 శాతం

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మరో పిడుగు లాంటి వార్త ఇప్పటికే కరెంటు ఛార్జీలతో ఎడాపెడా బాదేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు ఇప్పుడు మరో భారీ బాదుడుకు కొరఢా ఝులిపించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువను పెంచేందుకు రంగం సిద్ధం చేసింది. తద్వారా ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపేందుకు చకచక ఏర్పాట్లు చేస్తోంది. సాధారణ రివిజన్‌లో భాగంగా 20శాతమే పెరుగుదల ఉంటుందని చెప్తున్నా అది ఇంకా ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. భూముల క్లాసిఫికేషన్‌ల ప్రకారం కాకుండా వాటిని మార్చి అందులో రెండు విలువలను జోడించడం ద్వారా దొడ్డి దారిన ఆదాయాన్ని పెంచుకునేందుకు కొత్త ఎత్తుగడ వేశారు. ఇందుకోసం లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకొస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో భూములను పలు రకాలుగా వర్గీకరించారు. వ్యవసాయ భూమి అయితే మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమి, ఇళ్ల స్థలాలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూమి, ఇలా పలు రకాలుగా విభజించారు. డిసెంబర్ 1నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు కానున్నట్లు తెలిసింది. భూముల మార్కెట్ విలువ పెంపునకు అంతరంగం సిద్ధమైంది. ఏ ప్రాంతంలో ఎంత మేర పెంచాలనే దానిపై క్షేత్ర పరిశీలనతో పాటు సమీక్ష కూడా పూర్తయింది. ప్రభుత్వానికి తగినంత ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలపై పెద్దగా భారం పడకుండా ఈసారి విలువల పెంపు ఉండనున్నట్లు సమాచారం. అయినప్పటికి భాగా పెంచే ఆలోచనలో ఉన్నట్లు ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గత వైకాపా పాలకులు ఇష్టారాజ్యంగా భూముల విలువలు పెంచేశారు. ఎక్కడా నిబంధనలు పాటించలేదు. దీంతో క్రయవిక్రయదారులపై పెనుభారం పడింది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పెంపును గరిష్టంగా 20 శాతానికి పరిమితం చేసినట్లు సమాచారం. సాధారణంగా ఏటా ఆగష్టు 1 నుంచి పట్టణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి గ్రామాల్లో భూముల మార్కెట్ విలువ పెంచుతారు. ఈ ఏడాది ఆరంభంలో ఎన్నికల హడావుడి, కొత్త ప్రభుత్వ ఏర్పడ్డాక వర్షాలు, ఇతర ఆటంకాలు వల్ల ఇప్పటి వరకు ఈ పక్రియ పట్టాలెక్కలేదు. పునర్విభజన తరువాత జిల్లా కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మార్కెట్ విలువలను వైకాపా పాలకులు భారీగా పెంచేశారు. ఇలాంటి ప్రాంతాల్లో మళ్లీ విలువ పెంచితే రిజిస్ట్రేషన్లు గణనీయంగా పడిపోతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కఠిన చర్యలు

>> నుంచి తవ్వినట్లు నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ తప్పిదాలపై బెకెమ్ ఇన్ఫ్రా సంస్థకు నోటీసులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, గనుల శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు తెలియచేశారు. ఐ.ఎస్. జగన్నాథపురం తవ్వకాలు సాగించిన ప్రదేశంలో భారీగా పచ్చదనం దెబ్బ తిన్నట్లు, జీవ వైవిధ్యానికి విఘాతం వాటిల్లిన విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది. ఈ అంశంపైనా అటవీ శాఖ అధికారులను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 451378
2nd Prize Rs.7000/- 38373
3rd Prize Rs.3500/-
02050 15373 16527 25380 37270
57096 59682 64297 66491 84694
4th Prize Rs.200/-
0411 0421 2045 2930 4208
5391 6647 8111 8464 8865
5th Prize Rs.100/-
0270 2364 2695 3099 4638
7211 8227 8529 8544 9921
6th Prize Rs.50/-
0140 2029 3209 5549 7290 8937
0391 2039 3474 5642 7336 8952
0426 2110 3740 5711 7454 9007
0774 2130 3742 5730 7497 9078
0787 2134 3812 5767 7517 9149
0815 2151 3857 6061 7604 9180
0892 2273 4010 6123 7638 9311
0945 2361 4138 6385 7841 9363
1131 2504 4518 6665 8079 9520
1151 2512 4758 6767 8121 9730
1338 2758 4937 6809 8163 9866
1538 2874 5256 6825 8195 9892
1606 2961 5304 6863 8310 9897
1652 2970 5324 7041 8694 9955
1804 3059 5382 7158 8729 9982
1847 3075 5385 7208 8802
1982 3178 5420 7229 8831

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 062236
2nd Prize Rs.7000/- 50703
3rd Prize Rs.3500/-
06006 21338 40240 42248 48059
57089 64386 73257 79378 99983
4th Prize Rs.200/-
2251 2255 4719 4799 5115
5179 6312 6317 7360 7387
5th Prize Rs.100/-
0196 2031 4499 4606 5310
6994 7584 8807 9062 9508
6th Prize Rs.50/-
0094 1400 3085 4858 6675 8956
0126 1606 3440 4887 6783 8960
0256 1730 3929 5063 6822 9067
0304 1756 4150 5202 6902 9130
0534 1853 4347 5223 6910 9159
0556 2032 4367 5413 6920 9295
0661 2305 4417 5486 6976 9315
0666 2516 4445 5501 7169 9363
0722 2523 4465 5526 7171 9496
0727 2552 4510 5638 7206 9569
0821 2658 4524 5828 7560 9660
0995 2664 4559 6009 7566 9727
1185 2675 4626 6048 7649 9738
1252 2680 4690 6255 8089 9848
1312 2698 4704 6300 8115 9857
1345 2747 4746 6365 8363
1388 3051 4753 6412 8591

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 014300
2nd Prize Rs.7000/- 38027
3rd Prize Rs.3500/-
04267 09342 25383 28178 54638
63555 74008 85443 89166 99620
4th Prize Rs.200/-
1192 1339 2054 2807 3441
3881 4456 6038 6442 7746
5th Prize Rs.100/-
1833 2049 2086 5055 5087
6977 7149 7972 9288 9691
6th Prize Rs.50/-
0052 1620 3367 5175 6735 8569
0092 1739 3447 5185 6804 8624
0184 1762 3477 5474 6907 8730
0267 1780 3702 5475 7407 8859
0403 1991 3906 5508 7461 8989
0538 2058 4084 5547 7494 9056
0687 2081 4186 5565 7714 9177
0716 2151 4351 5597 7859 9213
0801 2370 4378 5632 7862 9231
0997 2561 4507 5810 7967 9413
1046 2644 4583 5990 8100 9524
1073 2672 4667 5995 8172 9559
1113 2717 4709 6093 8271 9782
1157 2837 4723 6185 8275 9982
1313 2924 4823 6529 8300 9984
1352 2979 4921 6581 8314
1572 3251 4985 6647 8400

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 354189
2nd Prize Rs.7000/- 72494
3rd Prize Rs.3500/-
03585 16552 29360 43203 55009
55762 57807 58862 97652 98926
4th Prize Rs.200/-
0334 1510 1874 2243 4280
4471 5072 7156 7645 9672
5th Prize Rs.100/-
0907 1491 2053 2232 2326
2576 2730 4852 8269 9591
6th Prize Rs.50/-
0033 1319 3799 5168 7031 8490
0088 1458 3844 5339 7056 8587
0131 1572 3948 5469 7107 8608
0294 1577 3950 5642 7324 8967
0327 1834 4265 5894 7339 8992
0538 1927 4383 6048 7609 9111
0603 2030 4402 6063 7612 9243
0681 2086 4473 6077 7694 9261
0715 2447 4680 6094 7809 9305
0778 2694 4703 6196 7925 9423
0985 2721 4758 6298 8066 9446
1049 3121 4851 6376 8132 9601
1053 3465 4855 6436 8213 9761
1141 3550 4887 6695 8224 9904
1172 3609 4897 6706 8361 9993
1177 3685 4906 6844 8368
1244 3715 5087 6900 8477

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 273283
2nd Prize Rs.7000/- 24632
3rd Prize Rs.3500/-
05264 11413 24064 28939 47370
56444 63231 73987 81400 84233
4th Prize Rs.200/-
0387 2095 3409 3421 3760
4811 5626 6420 7684 9424
5th Prize Rs.100/-
0031 0522 5105 5311 6342
7234 7762 8793 8874 9552
6th Prize Rs.50/-
0009 1329 3010 4866 6862 7929
0124 1379 3097 5018 6883 8204
0141 1461 3149 5101 6884 8732
0158 1486 3176 5145 6893 8753
0173 1507 3184 5258 7009 8904
0244 1513 3185 5313 7215 9070
0445 1541 3254 5435 7218 9141
0468 1664 3500 5601 7301 9384
0575 1839 3618 5711 7316 9521
0576 1946 3875 5720 7496 9580
0660 2404 3986 5831 7528 9600
0704 2480 4130 6022 7599 9753
0852 2498 4236 6047 7614 9846
0946 2615 4564 6270 7657 9905
1110 2684 4644 6292 7662 9948
1199 2695 4789 6696 7759
1232 2924 4835 6697 7839

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 467120
2nd Prize Rs.7000/- 95855
3rd Prize Rs.3500/-
25095 29960 31065 39532 43414
45693 51021 61870 62646 79318
4th Prize Rs.200/-
0140 0533 2226 5097 5832
6720 7407 8335 8913 9645
5th Prize Rs.100/-
0933 1212 3140 3656 4320
5944 6323 6748 7874 9390
6th Prize Rs.50/-
0137 1721 3591 5326 6842 8179
0315 1763 3802 5344 6918 8326
0613 1821 3920 5391 7018 8611
0617 1999 3958 5519 7056 8638
0666 2015 4020 5661 7065 8819
0726 2083 4023 5669 7178 9127
0859 2139 4169 5864 7195 9302
0992 2338 4221 5991 7230 9439
1015 2370 4235 6047 7314 9558
1035 2418 4317 6286 7568 9596
1068 2480 4452 6308 7680 9626
1519 2567 4463 6342 7718 9715
1530 2656 4883 6352 7843 9765
1571 2736 4912 6389 7903 9793
1622 2927 5018 6462 7927 9829
1682 2948 5078 6588 7928
1717 3242 5313 6710 7937

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 584627
2nd Prize Rs.7000/- 43845
3rd Prize Rs.3500/-
15426 55786 57870 62443 70024
81871 87071 90497 92621 95599
4th Prize Rs.200/-
0695 1160 2112 2469 2485
4077 4993 5666 7556 9424
5th Prize Rs.100/-
2463 2535 4186 4890 5144
6759 7217 7250 7508 8292
6th Prize Rs.50/-
0061 1420 3684 5217 6921 7938
0234 1493 3756 5328 6947 8104
0347 1522 3914 5435 7056 8504
0383 1628 3926 5530 7124 8506
0551 1755 3942 5759 7187 8538
0590 1802 4231 5902 7387 8760
0737 1811 4239 5920 7405 9001
0839 1820 4260 6023 7481 9039
0856 2238 4512 6033 7497 9304
0992 2383 4598 6196 7718 9406
1148 2423 4617 6318 7776 9513
1196 2972 4670 6442 7778 9545
1237 3140 4769 6545 7784 9588
1244 3183 4844 6683 7803 9937
1262 3450 4911 6755 7820 9948
1297 3531 5062 6765 7848
1365 3653 5096 6803 7857

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 293949
2nd Prize Rs.7000/- 85467
3rd Prize Rs.3500/-
01962 03063 06156 28900 29396
37078 49937 54899 71006 98115
4th Prize Rs.200/-
0674 1252 1267 2100 5186
5779 7261 7589 9001 9816
5th Prize Rs.100/-
0127 1393 1703 2973 3111
3359 6672 6818 8573 9979
6th Prize Rs.50/-
0271 2139 3582 5259 7411 8703
0312 2381 3755 5327 7507 8827
0401 2406 3814 5419 7529 8828
0606 2408 3889 5433 7544 8999
0948 2492 3991 5571 7719 9138
0953 2515 4204 5606 7723 9175
1211 2531 4232 5724 7752 9190
1218 2807 4233 5876 7793 9276
1279 2987 4407 6038 8040 9282
1301 3144 4410 6047 8105 9301
1313 3212 4529 6049 8221 9377
1403 3235 4596 6335 8364 9398
1613 3266 4609 6783 8472 9424
1782 3287 4850 7176 8511 9627
1816 3328 4966 7177 8524 9825
1971 3480 5160 7319 8540
1991 3510 5237 7382 8616

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 133871
2nd Prize Rs.7000/- 86920
3rd Prize Rs.3500/-
00903 35348 51223 60583 63009
63163 67159 78929 93451 99374
4th Prize Rs.200/-
0354 0672 2355 2948 3830
5811 7013 7490 8805 9034
5th Prize Rs.100/-
0500 1133 1637 2377 3331
3675 3737 4753 7510 9505
6th Prize Rs.50/-
0060 1060 3148 4781 6309 7761
0069 1536 3161 4884 6418 7847
0087 1578 3349 4895 6461 8435
0119 1617 3471 4970 6514 8621
0121 1661 3743 4976 6545 8650
0318 1900 3759 5054 6609 8748
0358 2115 3812 5091 6874 8802
0462 2187 3822 5326 6935 8926
0463 2319 3911 5407 7042 9050
0541 2547 3919 5664 7118 9066
0586 2586 3961 5886 7129 9094
0618 2648 4321 5958 7193 9118
0691 2748 4369 6134 7239 9170
0805 2952 4407 6155 7418 9574
0806 3070 4423 6180 7431 9798
0918 3122 4591 6298 7561
1020 3132 4736 6302 7636

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 947318
2nd Prize Rs.7000/- 02952
3rd Prize Rs.3500/-
14361 34729 41763 49937 52421
61224 67450 80754 83020 94856
4th Prize Rs.200/-
1802 1841 3098 3128 3129
5797 6927 7967 8131 9214
5th Prize Rs.100/-
0406 1690 3647 6579 7420
7599 7977 9221 9494 9736
6th Prize Rs.50/-
0191 1390 2670 5194 7208 8923
0226 1522 2762 5211 7241 9290
0228 1526 3021 5218 7343 9307
0342 1542 3060 5403 7425 9354
0350 1603 3246 5524 7671 9358
0397 1795 3249 5539 7754 9382
0446 1815 3533 5642 7907 9471
0639 2054 3645 5673 7941 9489
0645 2097 3862 5690 8127 9529
0788 2103 4006 5781 8129 9641
0835 2108 4128 5867 8450 9685
1009 2120 4407 6080 8457 9846
1213 2136 4594 6226 8480 9856
1269 2423 4867 6444 8772 9927
1291 2436 4897 6497 8824 9947
1323 2448 4904 6797 8885
1379 2528 5016 7188 8908

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 386996
2nd Prize Rs.7000/- 73824
3rd Prize Rs.3500/-
16482 26480 32323 47956 55429
62348 67732 79093 84206 99334
4th Prize Rs.200/-
0099 1453 3324 3741 3958
4743 7518 7597 7747 7901
5th Prize Rs.100/-
0860 2177 2769 2833 4840
5040 6219 8453 9492 9878
6th Prize Rs.50/-
0203 1392 2551 4768 6469 8654
0329 1412 2687 4841 6543 8692
0464 1546 2718 4936 6598 8756
0524 1649 2752 4964 6726 8969
0597 1706 2794 5003 7087 8971
0618 1712 2982 5071 7157 8977
0657 1841 2987 5126 7483 9111
0701 1886 3221 5144 7485 9170
0704 1894 3339 5232 7514 9363
0771 1921 3584 5367 7636 9553
0928 1963 3610 5456 7786 9641
0956 2038 3692 5595 8045 9642
0982 2115 3745 5695 8091 9673
1129 2195 3925 5808 8222 9869
1163 2297 3951 6230 8272 9974
1182 2380 4550 6301 8390
1370 2427 4741 6395 8585

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 863452
2nd Prize Rs.7000/- 15372
3rd Prize Rs.3500/-
19936 24757 28716 35981 44476
56890 64302 71156 86745 91362
4th Prize Rs.200/-
1181 1896 2067 2269 3674
4149 5213 6001 8358 8508
5th Prize Rs.100/-
0420 1842 5561 7608 8108
8135 8165 8444 9266 9655
6th Prize Rs.50/-
0025 1327 2755 5150 6964 9206
0081 1386 3086 5215 7044 9225
0156 1553 3252 5238 7056 9262
0159 1696 3258 5260 7209 9377
0186 1744 3535 5502 7234 9383
0305 1803 3608 5521 7484 9445
0341 1930 3831 5539 7530 9480
0478 2057 3937 5641 7617 9492
0502 2123 4195 5670 8070 9506
0568 2232 4253 5798 8078 9594
0765 2263 4331 6271 8525 9630
0896 2330 4458 6332 8572 9774
0898 2339 4487 6410 8653 9820
0913 2345 4571 6531 8768 9850
1051 2378 4796 6541 8770 9905
1070 2639 4915 6551 8844
1188 2696 4930 6951 9130

# రాష్ట్రంలో మరో 34నెలల్లో సీ- ప్లేన్ సేవలు అందుబాటులోకి

## - కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో 34నెలల్లో సీ- ప్లేన్ సేవలు అందుబాటు లోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలానికి సీప్లేన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీస్లెన్ ప్రారంభ సభావేదికపై నుంచి ఆయన మాట్లాడుతూ సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణంతీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉడన్, టూరిజంశాఖలతో సమన్వయ పరుచుకుంటున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టంచేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభి వృద్ధి సాధిస్తుందని తెలిపారు. సిఎం చంద్రబాబుకూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యా నించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్లు వాటర్‌ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్‌పోర్ట్స్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు.

# ఒంగోలు రిమ్స్ వద్ద ఉద్రిక్తత

## నాల్గో తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగిక దాడి

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒంగోలు రిమ్స్ వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. లైంగిక దాడికి గురైన మైనర్ బాలికను పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య, వరికూటి అశోక్‌బాబులు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో వారిని రిమ్స్ ఆసుపత్రిలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఆదిమూలపు సురేష్, వెంకయ్య, అశోక్‌బాబు అక్కడే నేలపై బైటాయించి కొద్ది సేపు నిరసన తెలిపారు. అనంతరం బాలిక తల్లిదండ్రులతో మాట్లాడేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. టంగు టూరు మండలం కారుమంచిలో నాల్గో తరగతి విద్యార్థినీపై స్కూల్ ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఇటీవల చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అనంతరం మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ టంగుటూరు మండలం కారుమంచి మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటన చాలా దారుణం అన్నారు. రాష్ట్రంలో పిల్లలు, మహిళలకు రక్షణ లేదన్నారు.

# తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్

>> చర్యలకు రంగం సిద్ధం చేశారు. అదే సమయంలో గత సెప్టెంబర్‌నెలలోనే రాష్ట్రప్రభుత్వం తరపున ప్రత్యేక సిట్ నియమితులై ఐపిఎస్ అధికారులు మూడురోజులు తిరుమల,తిరుపతిలో తమదైన శైలిలో విచారణ చేపట్టారు. అప్పటికే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన ఏఆర్ డైరీపై ముందస్తుగా తిరుపతిలో పోలీసులు కేసు కూడా నమోదు చేయడం విశేషం. అప్పటికే గత టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు కొందరు, వైసిపి నేతలు నెయ్యికల్తీ జరగలేదని, అక్రమాలకు అవినీతికి పాల్పడలేదని సుప్రీంకోర్డుకు వెళ్ళారు. దాఖలు చేసిన పిటిషన్‌లో విచారణను ఆపాలని కోరారు. అయితే భక్తుల విశ్వాసంతో కూడుకున్న అంశం కాబట్టి సిబిఐ అధికారులతో బృందాన్ని ఏర్పాటుచేసి ,రాష్ట్రపోలీసులను టీమ్‌లో సభ్యులుగా ఇవ్వాలని ఆదేశాలు వెలువడించింది. దీంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు సిద్దమైంది. గతంలోనే 3.50లక్షల వరకు లడ్డూలు తయారుచేసేవారు.

**సిబిఐ టీమ్ వస్తే కింకర్తవ్యం!**

కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి గత టిటిడి ధర్మకర్తలమండలిలోని పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సిబిఐ నేతృత్వంలోని సిట్ రెండురోజుల్లో తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. ఈ టీమ్‌లోని అధికారులు చేరిన తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు ,ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్లీ అలజడి రేకెత్తిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి రా.9.01
ధనిష్ఠ ఉ.10.59
వర్జ్యం : సా.5.47-7.18
దు.సా.4.06-4.52
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి.

**తుల :** చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృశ్చికం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. విద్యా, సిరి సంపదలు పొందుతారు.

**మకరం:** మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం:** పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారికి అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మీనం :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సన్నిహితుల నుండి సాయం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

10-11Pg3exHMNWJQE.qxd:10-11Pg3exHMNWJQE.qxd 01/01/01 8:34 AM Page 1



# సంక్రాంతి నాటికి రహదారులను గుంతల రహితంగా మార్చాలి

## - మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల నిలయంగా రాష్ట్రాన్ని మార్చాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అధికారులు మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మోలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని ఆర్ బీ శాఖ ఈ ఎన్ సీ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే రోడ్ల మరమ్మతులకు సంబంధించి రోజువారి ప్రగతిని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రోడ్ల మరమ్మత్తుల పనులకు సంబంధించి ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, కాబట్టి అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి చేసిన పనులు నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. అలాగే మరమ్మత్తుల పనులు చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు పూడ్చిన గుంతలు వర్షాకాలం వచ్చేవరకు పాడై పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వం హయంలో రోడ్లపై శ్రద్ధపెట్టలేదని,కనీసం గుంటలు పూడ్చటానికి పిడికెడు మట్టి వేయలేదని ఆరోపించారు.రోడ్ల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈ ఎన్ సీ నయిముల్లా, ఎస్ హెచ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్ వద్ద స్లీ ప్లేన్ కార్యక్రమంలో బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సీ ప్లేన్ సేవలు ప్రాంతీయ అనుబంధాలను మరింత పెంచుతాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. సీ ప్లేన్ కార్యకలాపాల కోసం 8ప్రాంతాలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. రహదారులు భవనాల శాఖకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి ప్రోత్సహకం లభిస్తోందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, పర్యాటకాభివృద్ధికి విమానాశ్రయాలు పెంచుతున్నామని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నామని చెప్పారు. కుప్పం, దగదర్తి, పుటపర్తిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.



### రవాణా యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన జూపర్ ఎల్ఇడి బి మీడియా ప్రతినిధులు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జూపర్ ఎల్.ఈ.డి బీ మీడియా స్పోర్ట్స్ వారు హెల్త్ స్పోర్ట్స్ పై అమరావతిలో సంయుక్తంగా 10కె రన్ నిర్వహించనున్నారు. ఈ 10కె రన్ కార్యక్రమానికి రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద రెడ్డి సముఖత తెలియజేశారు.

కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రికి 10 కె రన్ నిర్వాహకులు క్యాంపు కార్యాలయంలో వివరించారు. క్రీడలపై భవిష్యత్తులో అనేక అవగాహన కార్యక్రమాలు అమరావతిలో చేస్తామని మంత్రి తెలిపారు. క్రీడా విభాగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఎంఎస్ఎంఇలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు

## యూబిఐ చీఫ్ జిఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

**విజయవాడ, నవంబరు9, ప్రభాత వార్తప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు (ఎంఎస్ఎంఈ) దేశ ఆర్థిక వృద్ధి చోదకశక్తులని యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచాఅన్నారు. వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తున్నాయన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఎంఎస్ ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమం కింద ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ భాస్కరరావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం శనివారం నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో బంగారు ఆభరణాల క్లస్టర్ వ్యవస్థాపకుల సమావేశం నిర్వహించారు. వ్యాపారులు, తయారీదారులతో పాటు ఆభరణాల వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) కీలకోపన్యాసం చేస్తూ బ్యాంకుల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. వివిధ బ్యాంకుల పథకాలతో పాటు ఎంఎస్ఎంఈ యూనిట్ల వృద్ధి, అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.సుధాకర్, బంగారు ఆభరణాల వర్తక సంఘం ప్రతినిధిగా శ్రీ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డి.శ్రీనివాసరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ దేశంలోని దాదాపు 195 కేంద్రాలకు చెందిన ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులతో వర్చువల్‌గా సంభాషించగా.. ఈ కార్యక్రమాన్ని సమావేశంలో పాల్గొన్న అతిథులు వీక్షించారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

# ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పద్యగాన పోటీలు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 6 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయస్సు గల వారికి పద్య గాన పోటీలు నిర్వహించనున్నట్లు ఆ పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ రెడ్డప్ప ధవేజీ లు తెలిపారు.ఈ పోటీలు ప్రహ్లాద విభాగంగా 6 నుండి 10 సం.లు వయస్సు కలవారు, మార్కండేయ విభాగంగా 11 నుండి 15 సం.లు వయస్సు కలవారు, వివేకానంద విభాగంగా 16 నుండి 20 సం.ల వయస్సు కలవారు మొత్తం మూడు విభాగాలుగా జరుగుతాయని అన్నారు..ఈ పోటీలో పాల్గొనేవారు ఒక పద్యాన్ని రాగయుక్తంగా పాడిన వీడియోని, పేరు, వయసు, తరగతి,ఊరు, ఫోన్ నెంబర్ చెప్పి..92472 72066 కు వాట్సాప్ ద్వారా నవంబర్ 20 వ తేదీ లోపుగా పంపవలసిందిగా కోరారు..ప్రాథమిక పరిశీలనలో ఒక్కొక్క విభాగంలో ఎంపికకాబడిన 30 మంది, అంటే మూడు విభాగాలలో 90 మంది పేర్లను నవంబర్ 30 వ తేదీన తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో అర్హత పొందిన 90 మంది, డిసెంబర్ 9 వ తేదీ, సోమవారం గుంటూరులోఖిఖి నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందని. ఆరోజు వేదికపై ఒక్కొక్కరు మూడు పద్యాలను విధిగా గానం చేయాలని తెలిపారు. ఒక్కొక్కరి 5 నిమిషాలు సమయం కేటాయించడం జరుగుతుందని . కావలసినవారు సంస్థ ఏర్పాటుచేసిన సహ వాయిద్యాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఒక్కొక్క విభాగంలో ప్రథమ బహుమతిగా 3,116/లు, ద్వితీయ బహుమతిగా 2,116/లు,తృతీయ బహుమతిగా 1,116/ లు అందించడం జరుగుతుందని, ప్రోత్సాహక బహుమతులుగా ఒక్కొక్క విభాగంలో ముగ్గురికి 516/ అందించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు, జ్ఞాపికను కూడా అందించడం జరుగుతుందని. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందన పత్రం అందజేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమ ముఖ్య సమన్వయ కర్త గా డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, సహ సమన్వయకర్తలు గా డాక్టర్ కె.టి పద్మజ , కొత్తగూడెం రాజేష్ పుల్లా రామాంజనేయులు వ్యవహరిస్తారని తెలిపారు.ఇందుకు సంబంధించి సందేహాలుంటే శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజి కార్యదర్శి 9703115588కు పోన్ చేయవచ్చునని తెలిపారు.

# డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

## సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలు అనుసంధానం

### విమాన, పర్యాటక రంగాలకు మరింత ప్రోత్సాహం:మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం. నవంబర్ 9. ప్రభాతవార్త.** అమరావతి వేదికగా నిర్వహించిన డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదవడంతో మన రాష్ట్రం దేశంలోనే గుర్తింపు పొందిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. పలు నూతన ఆవిష్కరణలకు వేదికగా నేడు మన రాష్ట్రం నాంది పలుకుతుందన్నారు. విమాన, పర్యాటక రంగాలను మరింత ప్రోత్సహించే విధంగా పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధితో పాటు ఉపాధి పెంచడం, నూతన విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం వంటి అనేక కార్యక్రమాలను తమ శాఖ తరుపున నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెరుగైన కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమాన, పర్యాటక రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి అందిస్తున్న తోడ్పటూ, చొరవతో రాష్ట్రంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంను 5 వేల కోట్ల పెట్టబడితో ముఖ్యమైన ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారన్నారు.

పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఆర్దికాభివృద్ధి, పర్యాటక రంగాన్ని పెంచడం, విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం తమ ప్రాజక్టులో ప్రధాన భాగం అన్నారు. రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం విమానాశ్రయాలతో పాటు దేశీయంగా రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు ద్వారా ప్రయాణికులకు సేవలందిస్తున్నామన్నారు. సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలను అనుసంధానిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

# విజయవాడలో 11న జాతీయ విద్యా దినోత్సవం

**విజయవాడ,నవంబరు 9,ప్రభాత వార్తప్రతి నిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం ఈనెల 11 వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం రోజున విజయవాడ ఏ-1 కన్వెషన్ సమావేశ ప్రాంగణంలో జరుగుతుందని పాఠశాల విద్యాసెక్రటరీ శ్రీ కొన శశిధర్.డైరెక్టర్ శ్రీ విజయ రామ రాజు తెలిపారు . దీనిలో పాఠశాల విద్య , ఇంటర్మీడియట్ విద్య, పాలిటెక్నిక్ కాలేజీ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీ విద్య , ఇంజనీరింగ్ ఫార్మసీ కాలేజీ లలో ఉత్తమ ప్రతిభా కనపరచిన ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గారు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందజేయడం జరుగుతుంది.

# దేశవ్యాప్తంగా 2.5లక్షల ఫిర్యాదులను పరిష్కరించిన రైల్వే

**గుంతకల్లు రైల్వే,నవంబరు 9,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారతీయ రైల్వేలోని వివిధ విభాగాలకు సంబంధించి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న 2.5లక్షల ప్రజల ఫిర్యాదులను పరిష్కరించినట్లు రైల్వే అధికార వర్గాల ద్వారా తెలిసింది. వీటిలో ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయానికి(పిఎంఒ) సంబంధించి 69రెఫరెన్స్‌లలో 65సూచనలను, 139పార్లమెంటరీ హామీలలో 55హామీలను నెరవేర్చగా మిగిలిన వాటిని కూడా సానుకూలంగా పరిష్కరించేందుకు రైల్వే శాఖ కృషి చేస్తోంది.

అలాగే పార్లమెంటు సభ్యులకు సంబంధించిన 1065,ప్రజల/ప్రయాణికులకు సంబంధించిన 1427సలహా,సూచనలను రైల్వే శాఖ పరిష్కరించిందని వారు వివరించారు.

## సోషలిస్టు నాయకుడు, సమతా పార్టీ మాజీ అధ్యక్షుడు వాసిరెడ్డి కృష్ణారావు ఆరోగ్యం పరిస్థితి పై ఆరా తీసిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్ర అనారోగ్యంతో విజయవాడలోని ఆయుష్ ఆస్పత్రిలో కృష్ణారావుకు చికిత్స. ప్రస్తుతం కృష్ణారావు ఆరోగ్య పరిస్థితిపై అధికారుల ద్వారా తెలుసుకున్న సీఎం. అవసరమైన వైద్య సాయం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. వాసిరెడ్డి కృష్ణారావు కార్మిక, శ్రామిక ఉద్యమాల్లో పాల్గొన్న నేత. జార్జిపెర్నాండేజ్ వ్యవస్థాపించిన సమతా పార్టీకి ఆయన జాతీయ అధ్యక్షునిగా వ్యవహరించారు.

# భక్తి శ్రద్ధలతో కార్తికమాస పూజలు



అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటంఅందిస్తున్నదృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వ హించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- ఈనెల 11 నుండి 15 వరకు భవానీ మండల దీక్షలు:** ఈనెల 11 నుండి 15వ తేదీ వరకు భవానీ మండల దీక్షలు జరుగుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. డిసెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు అర్ధమండల దీక్షలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14వ తేదీ సత్యనారాయణపురం లోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం లో సాయంత్రం 65 గంటలకు కలశజ్యోతి ఉత్సవాలు ప్రారంభించి ఊరేగింపుగా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటాయన్నారు. డిసెంబర్ 21 నుండి 25వ తేదీ వరకు దీక్ష విరమణలు, 25వ తేదీన ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.

**- నిత్యాన్నదానానికి రు.5లక్షల విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపత్ శనివారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఎండోమెంట్ మంత్రి పిఎస్ వివేక్ పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో విజయవాడకు చెందిన శ్రీ కూచిపూడి నృత్య అకాడమి నాట్యాచార్యులు రత్తయ్య శర్మ శిష్యులు కొండవీటి శ్రీదేవి 15మంది బృందంతో కలిసి వినాయక కౌతం, నటరాజ, కృష్ణశబ్దం, గరుడ గమన, శ్రీ శివాష్టకం, వినరోభాగ్యము విష్ణుకథ, తరగం, దశావతారములు, బృందావన నిలయం, ఓం నమశివాయ, జటేశ్వరం, అఖిలాండేశ్వరి, అయిగిరి నందిని, కీర్తనలకు అనుగుణంగా నృత్యాన్ని ప్రదర్శించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా నవగ్రహహోమం



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం జరిగింది. ఆలయంలో నెలరోజుల హోమమహోత్స వాల్లో ఉదయం నవగ్రమహోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతిహోమం, నవగ్రమ కలశాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## శ్రీభూసమేత మలయప్పకు విశేషస్నపనం



**తిరుమల, నవంబర్9 ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవణా నక్షత్రాన శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామికి పుష్పయాగానికి ముందు విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. కల్యాణ మండపంలో జీయరు స్వాములు, వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులకు విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు నీరు,చందనం, కొబ్బరి జలం, పాలు,పెరుగు, తేనె,సుగంధద్ర వ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ

లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,ప్రధాన అర్చకుడు గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## సప్తవర్ణశోభితం శ్రీనివాసుడి పుష్పయాగం

### - పులకించిన సుగంధపుష్పాలు



**తిరుమల, నవంబర్9 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం రోజు దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సప్తవర్ణశోభిత పుష్పయాగమహోత్సవం జరిపించారు. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి వేదమంత్రాల నడుమ వేదోక్తంగా పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్ల వైబవం మరింత ఇనుమడింపజేసింది. పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడిని ఆవాహనం చేసుకుని 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. మొత్తం 9టన్నుల పుష్పాలు ,పత్రాలను దాతలు అందించారు. అంతకుముందు స్వామివారిని, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.అంతకుముందు పుష్పాలను పవిత్రమైన బుట్టల్లో చేతబట్టుకుని టిటిడి ఆలయ అధికారులు, అర్చకులు, మహిళా భక్తులు, శ్రీవారిసేవకులు శ్రీవారిసేవాసదన్ ఉద్యానవనం నుండి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

## రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా ప్రభుత్వానికి స్వామివారి ఆశీస్సులుండాలి

### - మంత్రి పార్థసారధి



**తిరుమల,నవంబర్9ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో అన్ని విధాలా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించి, దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రం బాగుండాలని, అన్ని విధాలా ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నానన్నారు. ప్రజలకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారి సేవలో సినీనటుడు నిఖిల్



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించి నట్లు సినీనటుడు నిఖిల్ తెలిపారు.

శనివారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనం దంగా ఉందన్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇక తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగులు పోలీసులకు కొత్త ఇబ్బందులకు తెచ్చిపెడుతున్నాయి. ప్రశాంతం గా వున్న సమాజంలో చిచ్చురేపుతున్నసోషల్ మీడియా పోస్టింగుల వివాదం ఈనాటిది కాకున్నా మారిన పరిస్థితుల్లో, అధునాతన టెక్నాలజి అందుబాటులో వచ్చిన తరువాత కూడా వీటిపైపోలీసులు నియంత్రణ సాధించ లేకపోవడం వెలితిగా చెప్పాలి. ఒకప్పుడు మత పరమైన అంశాల విషయంలో సాగిన సోషల్ మీడియా వార్ ప్రస్తుతం రాజకీయ పార్టీలు, గిట్టని నేతలపై ప్రత్యర్థి వర్గంవారు అసభ్యక రంగా హేయంగా పోస్టింగులు పెడుతుండడం సభ్యసమాజం సైతంసిగ్గుపడేలావుంది. 2020 లో ఆదిలాబాద్‌లోని భైంసాలో జరిగిన అల్లర్లు ఎంతటి విధ్వంసాన్ని సృష్టించాయో తెలిసిందే. ఒకవర్గాన్ని అల్లరిమూకలు టార్గెట్ చేసివారిళ్లపై దాడులు చేయగాకోట్లాది రూపా యల ఆస్తి నష్టం జరిగింది. దీనికి సోషల్ మీడియాలో వచ్చిన పోస్టింగులు కారణంగా తేలింది. 2018 ఏప్రిల్ మే నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో రెండు నెలలపాటు వదంతుల పుకార్లు షికార్లు తెలిసిందే. ఈ పుకార్ల కార ణంగా తెలంగాణ లో ముగ్గురు ఎపిలో ఇద్దరు అమాయకులు బలయ్యారు. ఇదే సమ యంలో అనేకమంది జనంచేతిలో చావుదెబ్బ లు తినిఆసుపత్రుల పాలయ్యారు. ఇలా దెబ్బలు తిన్నవారిలో పోలీసులుకూడా వుండ డం విశేషం. పోలీసులు ఎంత శ్రమించినా రెండు నెలలపాటు వదంతులు స్వైరవిహారం చేశాయి. చివరకు దీనికి కూడా సోషల్ మీడి యా కారణంకగా కారకులైన వారిని పోలీసు లు అరెస్టు చేయడంతో పుకార్లకు తెరపడిం ది. ఇకతెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల మధ్య కొనసాగుతున్న సోషల్ మీడియా వార్ పలుప్రాంతాలలో ఉద్రిక్తతలను పెంచుతోంది. సోషల్ మీడియా పై పోలీసులు నియంత్రణ వుంచగలిగితే అడ్డగోలు పోస్టింగులు పెట్టే వారి ఆగడాలను నివారించేందుకు వీలుంటుం దనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పోలీసులకు సవాల్ విసురుతున్న సైబర్ నేరగాళ్లు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

నేడు ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ నేరాలకు సంబంధించినది. ఎక్కడో విదేశాల్లో వుంటూ భారత్ సహా పలు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను టార్గెట్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు ఏటా లక్షల కోట్ల రూపాయలను లూటీ చేయసాగారు. ఒక్క భారత్‌లోనే ఏటా పది వేల కోట్ల రూపాయల వరకు సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారంటే వీరి చేతివాటం ఏ స్థాయిలో ఉందో ఊహిం చుకోవచ్చు. ప్రతీ ఏడాది భారత్‌లో సైబర్ నేరాలు విపరీతం గా పెరిగిపోతుండడం అన్నివర్గాల వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల కాలంలో ఏడు లక్షల 40 వేల 957 సైబర్ నేరాలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇదే సమయంలో లూటీ అయిన సొమ్ము 1750 కోట్ల రూపాయలుగా వుంది. గుడ్డిలో మెల్లా అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ నేరగాళ్ల భరతం పట్టడంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఆశాదీపంగా వుంటోంది. ఇదే సమయంలో బాధితులకు కోట్లాది రూపాయలను అందజేస్తోంది. గణనీ యంగా పెరగడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. పోలీ సులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఉత్తర, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన స్థానిక సైబర్ నేరగాళ్లతో పాటు దుబాయ్ తో పాటు గోల్డెన్ ట్రయంగల్‌గా పేరొందిన వియాత్నం, మయన్మార్, కాంబోడియా దేశాలలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్న బడా సైబర్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల వారిని క్షణాల వ్యవధిలో మోసం చేస్తూ లక్షలాది రూపాయల నుంచి కోట్లాది రూపాయలను లూటీ చేస్తున్న వైనం భద్రతా వ్యవస్థను సైతం సవాల్ చేసేదిగా వుంది. సామాన్యుడి మొద లుకొని మధ్య తరగతి ప్రజల నుంచి సంపన్నుల వరకుసైబర్ నేరగాళ్లు ఎవరినీ వదలడం లేదంటేవారి బరితెగింపు ఏస్థాయి లో ఉందో ఊహించుకోవచ్చు. ఈ తరహా నేరాలకు పాల్పడే వారు పట్టుబడినా వారి వద్ద నయా పైసా లభించకపోగా, జైలుకు వెళ్లినా సులభంగా బెయిలుపై విడుదలవుతూ మళ్లీ మళ్లీ నేరాలు చేస్తుండడం గమనార్హం. సైబర్ నేరగాళ్ల ఆగడా లకు చెక్ పెట్టాలంటే కఠిన శిక్షలు ఒక్కటే పరిష్కారమని, ఇందుకోసం చట్టసవరణ చేయడమే పరిష్కారమని న్యాయ నిపుణులు అంటున్నారు. అమాయకులు, అత్యాశాపరులు వాస్త వాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం సైబర్ మోసగాళ్ల ఆగడాలు కొనసాగుతూనే వుంటాయి. హిందీలో ఓ నానుడి వుంది. జబ్ తక్ బేవకూబ్ రహతా తబ్ తక్ సమజ్‌దారి ఉస్‌కో లూట్ తే రహేంగే. అమాయకు లు, అత్యాశాపరులు మోసపోతున్న ఘటనలకు ఈ నానుడి సరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఈ క్రమంలో బాధితులు



లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెనుకాముందు ఆలోచించ కుండా మోసగాళ్లు చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తు లు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండా మును గుతున్నారు. ఒక ప్పుడు దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన సైబర్ నేరాలు నేడు దేశంలోని అన్నిప్రాంతాలకు విస్తరించా యి. ఈ తరహా మోసాలపై పోలీసులు ప్రత్యేకంగా వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్యతగ్గడం లేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహిం చుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసేవారు ఒకప్పుడు నైజీరి యా దేశస్తులు కాగా ఇప్పుడు దుబాయ్‌తో పాటు గోల్డెన్ ట్రయంగల్‌గా పేరొందిన వియాత్నం, మయన్మార్, కాంబోడియా దేశాల్లో వుండే చైనీయులు రాటుదేలిపోయారు. వీరితో పాటు భారత్‌లోని రాజస్తాన్‌లోని భరత్‌పూర్, జాంతారాతో పాటు గుజరాత్, ఢిల్లీ, యుపి, బెంగాల్‌లోని కొన్ని నగరాలకు చెందిన కేటుగాళ్లు కూడా సైబర్‌నేరాలలో ఆరితేరిపోయారు. రాజస్థాన్ లోని భరత్‌పూర్, జాంతారకు చెందిన బడా కేడీలు తమ సెల్‌ఫోన్ నంబర్లు ఇతర నగరాలలో వున్నట్లుగా మాయచేస్తూ ఆయా నగరాలలోని స్థానిక నేరగాళ్లతో మిలాఖత్ అవుతూ మోసాలు చేస్తున్న తీరుపోలీసులను సైతం షాక్‌కు గురిచేయ సాగింది. ఈ మోసాలకు పాల్పడే నేరగాళ్లు ముందుగా బల్క్ ఎస్‌ఎంఎస్‌లను దేశవ్యాప్తంగా లక్షలమందికి ఒకేసారి పంపుతా రు. మీకు విదేశీలాటరీ వచ్చిందని, దీని విలువ కోటి రూపా యలని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకుఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది. ఈ లాటరీ, బహు మతిని తీసుకోవడానికి కొంత ఖర్చు అవుతుందని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్‌ఎంఎస్‌లను చాలామంది నమ్మరు. కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్లు చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుం ది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా ప లానా బ్యాంకుల్లో కొంత నగదుజమా చేయండని మోసగాళ్లు చెబుతారు. అయితే మోసగాళ్లు చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం. బ్యాంకుల్లో నగదు జమా చేయడం వల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేస్తే మోస గాళ్లు ఎలాగూ పట్టుబడతారనే ఉద్దేశంతో చాలా మంది వారు సూచించినట్లుగా రాజస్థాన్, ఢిల్లీ, ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుల్లో నగదు జమా చేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్లు వెంటనే వాటి నుంచి నగదును డ్రా చేసేస్తుంటారు. ఒకసారి నగదు డ్రా చేసుకున్న తరువాత మోసగాళ్లు బాధితులకు మళ్లీ మళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకు మించి నగదుపంపాలని కోరుతూ డబ్బులను తెప్పిం చుకుంటున్నారు. ఈ క్రమంలో లాటరీలు, బహుమతుల విలువలను పెంచుతున్నారు. ఇది నిజమని నమ్ముతున్న బాధి తులు ఐదారు నెలల పాటు మోసగాళ్లు చెబుతున్నట్లు ప్రతీ సారి 25 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయలు పంపుతున్నారు. మొత్తం మీద ఒక్కో బాధితుడి నుంచి మోస గాళ్లు కనీసపక్షంలో ఐదారు లక్షల నుంచి 50లక్షల రూపా యల వరకు వసూలు చేస్తూ ఆనక సెల్‌ఫోన్లను స్విచాఫ్ చేస్తూ తప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించి న సొమ్ముతో నేరగాళ్లు జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్లను కూడా మారుస్తున్నారు. ఇక వీరి చేతిలో మోసపోయిన బాధితులు లబో దిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తూ తమ కు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈతరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసు లు కొంత అసహనంగా వున్నా చివరకు చేసేదిలేక కేసులు నమోదుచేస్తూ రాజస్థాన్ లోని జాంతార, భరత్‌పూర్‌తో పాటు ఢిల్లీ, ముంబాయి కోల్‌కతా నగరాలల్లో వుంటున్న నేరగాళ్లను అరెస్టు చేస్తున్నారు. వారిని ఇక్క డికి తీసుకువస్తూ జైళ్లకు తరలిస్తున్నారు. అయితే వారి వద్ద నయాపైసా కూడా లేకపోవడంతో పోలీ సులు బాధితులకు ఎలాంటి మేలు చేయ లేకపోతున్నారు. ఇక పెళ్లి సంబంధాల పేరిట మోసాలు చేసే వారు మరింత రెచ్చిపోతున్నారు. ఇదిలావుండగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు పడాలంటే ఇప్పుడున్న చట్టాలకు బదులు కొత్త చట్టాలను తేవాలని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఐపిసి స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన సెక్షన్లలోనూ పదును పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇప్పుడున్న చట్టాలను అనుసరించి ఈ నేరగాళ్లు వారం పది రోజుల్లోనే బెయిలు పొందుతూ దర్జాగా వెళ్లిపోతున్నారని, ఆ తరువాత మళ్లీ ఇదే తరహా నేరాలు చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. వీరికి బెయిలు ఇప్పించేందుకు ఢిల్లీ నుంచి ఉద్దండ పిండాలైన న్యాయవాదులు విమానాల్లో వస్తున్నారని పోలీసులు సైతం అంగీకరిస్తున్నారు. చట్టాలను మార్చడం ద్వారా ఈ తరహా మోసాలకు చెక్ పెట్టవచ్చని, ఇదే సమయంలో నేరగాళ్లకు కనీస పక్షంలో ఏడేళ్లకు పైగా జైలుశిక్షలు పడేలా చేయవచ్చని, దీంతో పాటు బాధితులకు ఊరట కలిగించేందుకుగానూ నేర గాళ్ల ఆస్తులను జప్తుచేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ●

రాష్ట్రం

మహారాష్ట్ర

ఒకవంక పోలింగ్ తేదీ సమీపి స్తుండగా, మరో వంక మహా రాష్ట్ర కూటములలోని పార్టీలలో వర్గవైషమ్యాలు పెరిగిపోతున్నాయి. శివసే, ఎన్సీపిలలో ఇప్పటికే చీలి కలు వచ్చాయి. శివసేనలోని ఉద్ధవ్ వర్గం ప్రతిపక్ష కూటమిలో ఉండగా, షిండే వర్గం అధికార కూటమిలో ఉంది. అలాగే ఎన్సీపిలోని శరద్‌పవార్ వర్గం ప్రతిపక్ష కూటమి లోను, అజిత్‌పవార్ వర్గం అధికార కూటమిలో ను కొనసాగుతున్నాయి. జాతీయ పార్టీలైనబిజెపి, కాంగ్రెస్ చెరో కూటమిలోను బలమైన వర్గంగా ఉన్నాయి. వీటికితోడు మరికొన్ని చిన్న పార్టీలు కూడా కూటములలో ఉన్నా ఫలితాలను ప్రభావి తం చేయగల పార్టీలు ఆ మూడేనని చెప్పవచ్చు. అయితే వాటిలో మళ్లీ లుకలుకలు ఎక్కువ కావ డంతో ఓటర్లు తలలుపట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎవరు ఎవరికి మద్దతిస్తున్నారో, ఎవరు ఎవరిని వ్యతిరేకిస్తున్నారో అర్థంకాని పరి స్థితి. కాంగ్రెస్, బిజెపి తరఫున జాతీయ నాయ కులువచ్చి ప్రచారంచేస్తే కూటములలోని ప్రాంతీ య పార్టీల నేతలకు రుచించడంలేదు. బిజెపిలో సీనియర్ నేత అయిన ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ గతవారం బిజెపి నాయకత్వంలోని అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడానికి మహారాష్ట్రరాగా, అదే కూటమిలోని ఎన్సీపినేత, డిప్యూటీ సిఎం అయిన అజిత్ పవార్ యోగి కార్యక్రమాలకు పూర్తి దూరంగా కనిపించారు. పైగా యోగిప్రకటనలపై తీవ్రస్థాయి లో విమర్శలు చేశారు. దీనితో కూటమిలో కూడా ప్రతిపక్షం ఉన్నదా? అని చాలామంది ముక్కున వేలు వేసుకొన్నారు. షిండే శివసేవర్గం బిజెపితో కలిసి 'మహాయుతి కూటమి' పేరుతో ప్రభుత్వా న్ని ఏర్పాటు చేయగా, తరువాత ఎన్సీపిలోని అజిత్ పవార్ చీలికవర్గం ప్రభుత్వంలో చేరింది. ఉద్ధవ్ శివసేన, పవార్ ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీ కలిసి 'మహావికాస్ అఘాడీ' అనే కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమిలోని శరద్‌పవార్ మరాఠా మహానేత కావడంతో అటు కాంగ్రెస్, ఇటు ఉద్ధవ్ శివసేనపై తానే పెత్తనం చెలాయిం చాలని అనుకొంటూ కొన్ని ప్రకటనల విషయం లో పప్పులో కాలువేస్తున్నారు. దానితో అఘాడీ కూడా ఓటర్లలో చులకనకు గురవుతోంది. అధిక శాతం ఉన్న మరాఠా ఓటర్లను ఆకర్షించే

# ఏ వర్గం ఎటు?

**ఎ.వి.వి ప్రసాద్**

క్రమంలో శివసేనలోని రెండువర్గాలు, ఎన్సీపిలో ని రెండు వర్గాలు తీవ్ర కృషి చేస్తున్నా చివరికి 'అసలు ఫలితం' ఎలా ఉంటుందనే విషయంపై పలురకాల తర్జనభర్జనలు వినిపిస్తున్నాయి. గతం లో2019లో జరిగిన ఎన్నికల తర్వాత శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్ కూటమి బిజెపి ఆశలపై పూర్తి గా నీళ్లుచల్లింది. తర్వాత చీలికలు మొదలయ్యా యి. వాటి ఫలితంగా రెండేళ్ల క్రితం బిజెపి నాయ కత్వంలోని మహా యుతి ప్రభుత్వం అధికా రంలోకి రావడం, ఏక్ నాథ్‌షిండే ముఖ్యమంత్రి కావడం జరిగాయి. అయి తే షిండే సిఎం, బిజెపి సీనియర్ నేత, మాజీ సిఎం అయిన ఫడ్నవిస్ ఉపముఖ్యమంత్రి కావడం తో ఆ 'ఏర్పాటు' ఎక్కువ కాలం సాగదనే అంతా భావించారు. కానీతర్వాత



అజిత్ పవార్

వచ్చిన అజిత్ పవార్ కూడా డిప్యూటీ సిఎం కావడంతో సమీ కరణాలు మారిపోయాయి. అజిత్ 'మహాయుతి' ప్రభుత్వంలో ఉన్నా, ఆయన శరద్‌పవార్‌తో ఉన్నట్లే అంతా భావిస్తుంటారు. పవార్ కుమార్తె సుప్రియ కూడా రాజకీయాల్లో ఉన్నా ఆమె క్రియాశీలత కొంత తక్కువ కావ డంతో అజిత్‌నే ఆయన ఎక్కువగా నమ్ముకున్నా రు. కానీ శరద్‌పవార్ ప్రోద్బలంతోనే అజిత్ పార్టీ నుండి బయటకువెళ్లి బిజెపితో చేతులు కలిపారనీ, దాని ఉపయోగం ఈ ఎన్నికల్లో ఉండవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. నిజా నికి శివసేన, ఎన్సీపీలకు కార్యకర్తల సంఖ్యాబలం అధికంగానే ఉంది. గత ఎన్నికల్లో బిజెపి 25 శాతం ఓట్లతో 105సీట్లు సాధించగా, అవిభాజ్య శివసేన 16శాతం ఓట్లతో 56 సీట్లు, అవిభాజ్య ఎన్సీపి 16శాతం ఓట్లతో 54సీట్లు సాధించాయి. కాంగ్రెస్ కూడా 15శాతం ఓట్లతో 44 సీట్లు సాధించి పట్టును నిరూపించుకొంది. అయితే అప్పుడు లేని అవకాశం కాంగ్రెస్‌కు ఇప్పుడు కనిపిస్తున్నట్లుగా ఉంది. అజిత్ పవార్ వర్గాన్ని దువ్వుతూ ఆయనను తిరిగి ఎన్సీపిపై తీసుకు రాగలిగితే ఓట్లశాతం రెట్టింపు కావడమే గాక చాలా తేలికగా అధికారంలోకి రావచ్చని కాంగ్రెస్ కలలుకంటోంది. షిండే గ్రూపు ఉద్ధవ్‌ను తీవ్రం గా వ్యతిరేకించి వెళ్లిపోయింది గనుక శివసేన గ్రూపులు మళ్లీకలిసే అవకాశం కనిపించడంలేదు కానీ ఎన్సీపి గ్రూపులు మాత్రం తిరిగి విలీనమ య్యే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. శరద్‌పవార్ గతవారం చేసిన మరో ప్రకటన కూడా ఈ ఆలోచనలకు ఊతమిస్తున్నదనే చెప్పా లి. రాజ్య సభ సభ్యుడుగా ఉన్న పవార్ తన పదవీకాలం ముగిసిన తర్వాత ఇక క్రియాశీల రాజకీయాల్లో కొనసాగననీ, యువతరానికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తాననీ అనడంతో అందరి ఆలోచనలు ఎన్సీపి వర్గాల విలీనంవైపే మళ్లాయి. అజిత్‌కు ఎప్పటి నుంచో సిఎం పదవి చేపట్టాలని ఉంది. ఈఎన్నికల తర్వాత మహా యుతి విజయం సాధిస్తే ఫడ్నవిస్ సిఎం అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అంటే అజిత్ మళ్లీ డిప్యూటీ సిఎంగానే కొనసాగాలన్న మాట. అది ఆయనకు ఎంతమాత్రం రుచించడం లేదనీ, అందుకే బిజెపి అగ్రనేతలు ప్రచారానికి వచ్చినా వారితో కలిసి అజిత్ నడవడం లేదనీ అంటున్నారు. షిండే కూడా తగినంత ఉత్సా హంతో కనిపించడంలేదనే అనిపిస్తుంది. తనకు మళ్లీ సిఎం పదవి లభించదని తెలియడంతో ఆయన కూడా అంటీముట్టనట్లుగానే వ్యవహరి స్తున్నట్లు చెబుతున్నారు. రాజ్‌ఠాకరే నాయకత్వం లోని మహారాష్ట్ర నవ నిర్మాణసేన కూడా మరాఠా ఓట్లను గణనీయంగా చీల్చే అవకాశం ఉండడం తో అది ఉద్ధవ్ శివసేనపై తీవ్ర ప్రభావం చూపవచ్చని అంటున్నారు. మొత్తానికి అన్నీ పార్టీలు వర్గపోరుతో సతమతమవుతుం డడంతో దానివల్ల బిజెపి 'సింగిల్'గా లాభపడ వచ్చని కూడా అనుకుంటున్నారు. మరో 10 రోజుల్లో అంటే 20వ తేదీన జరిగే ఎన్నికలలో ఈ పార్టీల భవిష్యత్తు తెలుతుంది. ●

దేశం

ఐర్లాండ్

ప్రపంచంలోని సగానికిపైగా దేశా ల్లో ఎన్నికలు ముగిసాయి. ఇటీ వలే ప్రపంచాన్ని శాసిస్తున్న అగ్ర రాజ్యం అమెరికాలోఎన్నికలు పూర్తయి రిపబ్లికన్లు మళ్లీ పాలనాపగ్గాలు చేప ట్టారు. ఇప్పుడు యూరోపియన్ కూట మిలోని చిన్నదేశంగా భాసిల్లుతున్న ఐర్లాండ్ కూడా ఎన్నికలకు సన్నాహాలు చేసుకుంటోంది. దేశ పార్లమెంటును రద్దుచేస్తూ ఐర్లాండ్ అధ్యక్షు డు మిఛేల్ హిగ్గిన్స్ ఉత్తర్వులు జారీచేసారు. దీనితో ప్రస్తుత ప్రధాని సైమన్ హ్యారిస్ ఈనెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు తేదీలను కూడా ప్రకటించారు. వాస్తవానికి వచ్చే మార్చి వరకూ పదవీకాలం ఉన్నప్పటికీ రాజకీయ పున రేకీకరణ కోరుతున్న ప్రజలకు ఎన్నికలు ముఖ్య మని భావించిన ఐర్లాండ్ ఎన్నికలకు పిలుపుని చ్చింది. కేంద్రీకృత భావజాలం ఉన్న ఫైన్‌గేయల్ పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగింది. శక్తివంతమైన మరోపార్టీ ఫియాన్న ఫెయిల్ 2020నుంచి ఫైన్‌గేయల్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని కొనసాగించింది. వాస్తవానికి ఈ రెండుపార్టీలు ఫైన్ గేయల్, ఫియన్నాఫెయిల్ కూడా ఐర్లాండ్‌లో అంతర్యుద్ధంనుంచి వేరువేరు గా నడిచాయి. అయితే ఆ తర్వాత తమ మధ్య ఉన్న వైషమ్యాలను పక్కనపెట్టి గత దశాబ్దాల పాలనాకాలాన్ని గుర్తుకు తెస్తూ భేదాలన్నింటినీ పక్కనపెట్టి 2020లో సమిష్టిగా పనిచేయాలని ఒకే వేదికపైకి వచ్చారు. మరోపార్టీగ్రీన్‌పార్టీని కూడా తమకూటమిలో భాగస్వామిగా చేర్చుకుని అధికారంలోకి వచ్చాయి. ముందు కూటమిలో ఫియన్నా ఫెయిల్ నాయకుడు మైఖేల్ మార్టిన్ ప్రీమియర్‌గా మొదటి అర్థభాగం కొనసాగితే రెండో అర్థభాగం ఫైన్‌గేయాల్స్ లియోవరాద్కర్ కొనసాగారు. వరాద్కర్ 2022డిసెంబరు వరకూ కొనసాగిన అనంతరం సైమన్ మార్టిన్ పాలన పగ్గాలుచేపట్టారు. ఈ రెండు పార్టీలు కాకుండా వామపక్ష కూటమిగా ఉన్న నేషనలిస్టు సిన్‌ఫీన్ పార్టీ కూడా క్రియాశీలకంగా దేశంలో పనిచేస్తోం ది. వాయవ్యఐరోపాలోని 5.2 మిలియన్ల జనాభా ఉన్న ఈదేశం అత్యంత శాంతియుత జీవన దేశాల్లో ప్రపంచంలోనే రెండోదేశంగా భాసిల్లు తోంది. 83శాతం క్రైస్తవమతస్తులే అత్యధికంగా ఉన్నా ఇతరత్రా వలసలు పెరగడం తోముస్లింలు, జ్యూవిష్ జాతీయులు రాక

# సంకీర్ణం దిశగా 'ఐర్లాండ్'!

**గన్ని మోహన్**

కూడాపెరిగింది. ఇక రాజకీయాలపరంగా ఈమూడు పార్టీలమధ్యనే పాలన కొనసాగుతోం ది. పాలన చేపట్టే మెజార్టీ లేకపోవడం అటుంచి సిన్‌ఫీన్ ముందునుంచి కూడా కేంద్రీకృత వ్యవస రాజకీయాలున్న పార్టీలకు దూరంగా ఉంటూ వచ్చింది. అంతేకాకుండా ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నేషనలిస్టు మిలిటెంట్లతో లింకులుఉన్నాయన్న అభియోగాలు రావడంతో ఇప్పటివరకూ ప్రతి పక్షంలోనే కొనసాగాల్సి వచ్చింది. ఉత్తర ఐర్లాండ్ లో దశాబ్దాల కాలంపాటు కొనసాగిన హింసకు నేష నలిస్టు ఐఆర్ఎ మిలిటెం ట్లే కారణమన్న అభియో గాలు ఇప్పటికీఉన్నాయి. అలాంటి మిలిటెంట్ వ్యవస్థతో సిన్‌ఫీన్‌కు లింకులున్నాయన్న అభి యోగాల వల్లనే ఈ



సైమన్ హ్యారిస్

వామపక్ష భావజాల పార్టీ అధికారానికి దూర మైంది. ఇక నవంబరు 29న జరిగే ఎన్నికల్లో అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను దించేయోచ నలో ఉంది. అందుబాటు ధరల్లో పక్కా ఇళ్లు, పనిచేసేవారికి సరైన జీవనశైలి కొత్తతరానికి కొత్తఆశలు కల్పించేదిశగా తమ ప్రభుత్వం ఉం టుందని ఇప్పటినుంచే ఆయన ఆశలు రేకెత్తి స్తున్నారు. జనాభా పరంగా 5.2 మిలియన్లు మాత్రమే ఉన్న ఈ దేశంలో నాలుగు ప్రావిన్స్‌లే కీలకం. పదిసంఖ్యకు మించని ప్రధాననగరాలు న్న ఈఐర్లాండ్‌లో రాజధాని డబ్లిన్‌తోపాటుఇతర తొమ్మిది నగరాలే పర్యాటకానికి ప్రధాన వనరు లుగా నిలిచాయి. ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందిన చిన్నదేశాల తరహాలోనే ఐర్లాండ్ కూడా అనేక సవాళ్లు చవిచూసింది. కొవిడ్ మహమ్మారి తోపాటు ఆర్థిక అవాంతరాలు కూడా దేశాన్ని పీడించాయి. దీనికితోడు విదేశాల నుంచి శరణార్థు లుగాను, వలసలు వచ్చేవారు కూడా సంఖ్యా పరంగా పెరిగిపోయారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కూడా ఈ దేశ ఆర్థికవ్యవస్థపై ప్రభా వాలను చూపించింది. వాస్తవానికి ఐర్లాండ్‌కు బయటినుంచి వచ్చేసవాళ్లే ఎక్కువ. కరోనా మహ మ్మారి కాలంలో సంకీర్ణ ప్రభుత్వమే ప్రజలను కాపాడిందని ఉక్రెయిన్‌కు యుద్ధకాలంలోమద్దతు నిచ్చిందని, జీవన వ్యయసంక్షోభాన్ని కూడా అధిగమించామని ప్రస్తుత ప్రధాని సైమన్ హ్యారిస్ తనవాదనగా చెపుతున్నారు. ఐర్లాండ్‌లో ప్రధాన సమస్యలను కొత్తనేతలు పరిష్కరించేం దుకు మూడేమూడు కనిపిస్తున్నాయి. పక్కా గృ హాలు, వలసల పర్యవేక్షణవిధానం, శిశుసంరక్షణ వంటివి ప్రధానంగా ఉన్నాదేశాన్ని గత 2010 నాటి ఆర్థిక సంక్షోభ సమస్యలు దరిచేరకుండా పటిష్టమైనవనరుల సమీకరణ చేసే నాయకులు రావాలని ఐర్లాండ్ ప్రజలు కోరుతున్నారు. భవి ష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా అధిగమిం చేందుకు రిజర్వుఫండ్‌ను కూడా సిద్ధంచేసుకున్న ఐర్లాండ్‌లో రానున్న ఎన్నికలు ఆదేశ రాజకీయ పార్టీలకు సవాళ్లుగా పరిణమించాయనే చెప్పాలి. నిజానికి 2010లో ఐర్లాండ్ జాతీయస్థాయిలో దివాలాపరిస్థితిని ఎదుర్కొన్నది. బ్యాంకుల వైఫల్యం కారణంగానే దేశంలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఇందుకోసం చేపట్టిన బెయిల్‌ఔట్ పథకంతో అంతర్జాతీయంగా ఆర్థికవనరులు సమ కూర్చుకుని సంక్షోభాన్ని అధిగమించింది. 2013 నుంచి మళ్లీ సుసంపన్న దేశంగా నిలిచింది. రిప బ్లిక్ ఆఫ్‌ఐర్లాండ్‌గా ఉన్న ఈ చిన్న దేశం జిడిపి 423.5 బిలియన్ యూరోలు. జీవన వ్యయాన్ని సూచీగా తీసుకుంటే తలసరి 2198 డాలర్లుగా ఉంది. అలాగే ఐర్లాండ్‌లో తలసరి వేతనం 3010 డాలర్లు అని చెప్పుకోవచ్చు. అందువల్లనే ఇపుడు ఈమూడుపార్టీల్లో సంకీర్ణానికి ఓటు వేస్తారా లేక వామపక్ష కూటమి సిన్‌ఫీన్‌కే మొగ్గుచూపిస్తారా అన్నది ఈనెల 29వ తేదీన తేలిపోతుంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాల్లో అస్థిరత లేని ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టం కావడంతో సంకీర్ణమే మళ్లీ పగ్గాలు చేపడుతుందని చెప్పవచ్చు. ●

# అచ్ఛేదిన్ కాదు ఆకలి భారత్!

**నాదెండ్ల శ్రీనివాస్**

ఆకలి రక్కసి కబంధ హస్తాల్లోంచి స్వేచ్ఛను సాధించటమే ఇప్పుడు మన ప్రధాన కర్తవ్యం. భారత తొలి ఆహార, వ్యవ సాయ శాఖామాత్యులు బాబూ రాజేంద్రప్రసాద్ 1947 ఆగస్టు 15న జాతికి ఇచ్చిన పిలుపు ఇది. కానీ స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు జరుపుకొంటున్న ఈనాటికీ ఆ భూతం బారినుంచి ఇండియా విముక్తి పొందలేకపోయింది. ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకి చెందిన వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా 127దేశాల్లో చేసిన అధ్యయనం ఆధారంగా వెలువరించిన 19వ ప్రపంచ ఆకలి సూచీ-2024లో భారత్ 105వ స్థానంలోఉంది. ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు మాత్రమే ఆందోళనకర విభాగంలో ఉండగా అందులో భారతదేశం కూడా ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా పరిస్థితిలో కొంత మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ ఇంకా భారత్‌లో ఆకలి కేకలు తగ్గటం లేదని ఈ సూచీలో స్పష్టమైంది. 2030 నాటికి దుర్భర పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఈ లక్ష్యాన్ని చేరుకోవటం కష్టసాధ్యమని నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితి ఇలాగే సాగితే మరికొన్ని శతాబ్దాలు పట్టే అవకాశం ఉందని తెలిపింది. దాదాపు ఎని మిది దశాబ్దాల స్వపరిపాలన, అనేక పంచవర్షప్రణాళికలూ, వివిధ సంక్షేమ పథకాల తర్వాత మనం ఎక్కడున్నాం? ప్రపంచ దేశాలన్నింటిలో మనమే ప్రబలమైన ఆర్థికశక్తిగా ఎదగబోతున్నామని సగర్వంగా చాటుకుంటున్న మనం ఆత్మవంచన చేసుకుంటున్నామా? అనేవి నేడు ఈ సమ యంలో ప్రతి భారతీయుడు ఆలోచించి భావితరాలకు బదులివ్వాల్సి న ప్రధాన ప్రశ్నలు. ఆధునిక ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవటంలో సగటు జీవికి ఆకలి, పేదరికం అడుగడుగునా అడ్డుపడుతున్నాయి. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలలో ఇవి ప్రధానమైనవి. ఇవి మానవాళి మనుగడకే పెను సవాళ్లు విసురుతున్నాయి. ఈ సమస్య కోట్లాది మంది ప్రజలను కనీస అవసరాలకు దూరం చేస్తోంది. పేదరికాన్ని 2030 నాటికి అంతం చేయాలని ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో పేర్కొన్నప్పటికీ నేడు అది నెరవేరే ఆనవాలు కనిపించటం లేదు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటున్న బంగ్లా దేశ్, మయన్మార్‌తో పాటు నేపాల్ లాంటి మన పొరుగు దేశాలు ఈ సూచీలో భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఈ సూచీలో భారత్‌ను 29.3 స్కోర్‌తో ఆందో ళనకర విభాగంలో చేర్చారు. ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు మాత్రమే ఆందోళనకర విభాగంలో ఉండ గా ఇందులోభారత్ ఒకటి. అయితే అశాస్త్రీయ విధానా ల్లో అధ్యయనం ద్వారా క్షేత్రస్థాయి వాస్తవాలకు ఆ నివేదిక అద్దంపట్టటం లేదని కేంద్ర ప్రభుత్వం కొట్టి పారేస్తుంది. ప్రజల్లో పోషక విలువలను ఇనుమడింప జేస్తూ, వారి జీవన ప్రమాణాల వృద్ధికి బాటలు పర వటం పాలకుల విధి. ఆ మేరకు దిశానిర్దేశం చేస్తున్న 47వ రాజ్యాంగ అధికరణ స్ఫూర్తికి మన్నన దక్కి తేనే అన్నమో రామచంద్రాఅంటూ అలమటిస్తున్న అభాగ్యు లకు స్వాంతన లభించి, ప్రజారోగ్యం మెరుగు పడుతుంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఆ సేతుహిమా చలం 80 కోట్లమందికి పైగా క్రమం తప్ప కుండా ఆహారధాన్యాలు చేరుతున్నట్లు సర్కారీ లెక్కలు సాక్ష్యమిస్తున్నాయి. అన్నార్తులకు అంత చక్కగా తోడ్పాటు, మానవీయ సహాయం లభిస్తుంటే దేశంలో ఇంకా ఆకలి చావులు ఎందుకు సంభవిస్తున్నాయి? ప్రజాపంపిణీ వ్యవస్థ లోని లోపాలతో లబ్ధిదారులకు చేరాల్సి న ఆహారధాన్యాలు పక్కదారి పడుతున్నాయని పార్లమెంటరీ స్థాయీసంఘం ఇటీవల ఆక్షేపించింది. ఎఫ్‌సిఐ గోదాముల్లో గడచిన మూడేళ్లలో 10వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యపురాశులు పాడైపోవటాన్ని అది ఎత్తి చూపింది. పస్తులతో జనం అల్లాడుతున్నా, దేశంలో తిండి గింజల వృథాను అరికట్టటానికి ప్రభుత్వం శ్రద్ధ వహించటం లేదని విమర్శించింది. సామాజిక భద్రతా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాలపై 2030 వరకు



ఏడాదికి 5.5లక్షల కోట్ల రూపాయల చొప్పు న భారతదేశం వెచ్చిస్తేనే ఆకలికోరల్లోంచి బయట పడగలుగుతుందనిఐరాస గతంలో సూచించింది. ఒక దేశంలో తక్కువ ఆదాయం, నిరుద్యోగం, అధిక, జనాభా, వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఆర్థికవ్యవస్థ, ఆర్థిక అసమానతలు, వనరుల అల్పవినియో గం, అల్పవేతనాలు, పౌర భాగస్వామ్యం లోపం, సంక్షేమ పథకాల వైఫల్యం లాంటిఅంశాలు ఇప్పటి వరకు పేదరికాని కి ప్రధాన కారణమని దారిద్ర్యరేఖను నిర్వచించిన ఆర్థికవేత్త లు పేర్కొన్నారు. భారత్‌లోమెజార్టీ మధ్యతరగతి కుటుం బాల్లో ఇంటి పెద్ద సంపాదనే కుటుంబ సభ్యులందరికీ ఆహార సముపార్జనకు సాధనం. ఆయనే ఉపాధి కోల్పోవ టంతో పేదలతో పాటు మధ్యతరగతికుటుం బాలు సైతం ప్రభుత్వ రేషన్‌తో కాలంగడిపే పరిస్థితి నెలకొంది. చాలా కుటుంబాలు ఆకలి, అర్ధాకలితో పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలతో రోడ్డున పడ్డారు. ఇది వారి ఆహార, ఆరోగ్య సంరక్షణపై తీవ్రప్రభావం చూపింది. భారత్‌లో ఆకలి కేకల కు ఆకలిసూచీ చెప్పిన కారణాలను చూస్తే, భారత్‌లో ఆహార వినియోగంపై ఆధ్యాత్మిక ప్రభావం ఎక్కువగా ఉంది. కొన్ని ఆహార పదార్థాలపై నిషేధం ఉన్నది. బాలింతలు, గర్భిణుల కు సరైన ఆహారం అందటంలేదు. పౌష్టికాహారంఅందిం చటంలో అన్ని ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఆహార సముపార్జన మరింత ఖరీదైపోయింది. ప్రాణా ధార ఆహారాలపై పన్నుల ప్రభావం పడుతోంది. ఎస్సీ, ఎస్టీలు తీసుకునే ఆహారం పై నియంత్రణ, కొన్ని ప్రాం తాల్లో నిషేధం ఉంది. మన దేశంలో వలస కార్మికుల సమస్యలు వర్ణనాతీతం అని చెప్పవచ్చు. ప్రపంచాన్ని అభివృద్ధి పథంలో నడిపించటం కోసం మొదట చేయా ల్సి న పని దారిద్ర్యాన్ని నిర్మూలించటం. ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. అభివృద్ధిని పరు గులు పెట్టించటంతో పాటు అన్నివర్గాలకు సమానంగాఅందే విధంగా కృషి చేయాలి. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంతో పాటు సాధికారిక కార్యక్రమాలకు నాందిపలకా లి. ముఖ్యంగా ప్రజల జీవనప్రమాణాల పెంపుకై వ్యవసా యం, సామాజిక రంగం, ఉపాధికల్పన వంటి రంగాలపై పెద్ద ఎత్తున ఖర్చుచేయాలి. అందరికీ సమానంగా విద్య, వైద్య సౌకర్యాలు అందరికీ అందుబాటులో ఉండే వాతావ రణం సృష్టించాలి. లింగ భేదం లేకుండా మహిళలకు ఆర్థిక రక్షణ కల్పించే ప్రత్యేక విధానాలను తీసుకురావాలి. వారికి ఆర్థిక స్వావలంబన కల్పించాలి. భారత్ వంటి దేశాల్లోవ్యవ సాయానికి తగిన ప్రాధాన్యత నివ్వటం తప్పనిసరి. ఈ రంగంలో సాధించే అభివృద్ధి వల్ల రెండింతలు పేదరికం తగ్గుతుందనే ఆర్థికవేత్తల అంచనాలున్నాయి. ఇప్పటి వరకు దేశంలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాల ను పటిష్ఠంగా అమలుపరచాలి. నైపుణ్యాల కల్పన, యువత కు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించటంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. దానికై సాంకేతిక పరిజ్ఞానాన్ని కొత్తపుంత లు తొక్కించటంతో పాటు పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి పెట్టాలి. పర్యావరణానికి హాని కలిగించని సుస్థిరాభివృద్ధి చర్యలకై ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలి. ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధితో పాటు మానవాభివృద్ధి దిశగా సమగ్ర కార్యా చరణ రూపొందించాలి. పౌర సేవల వినియోగానికై ప్రతి ఒక్కరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించే వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. ఐరాసతో పాటు ప్రపంచ బ్యాంకు గ్రూపు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వంటివి పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు ఆయా దేశాలకు తోడ్పాటు అందించాలి. అప్పుడే నేటి సంక్షోభానికి చరమ గీతం పాడటంతోపాటు పేదరికం అంతంఅవుతుంది. సాగుభూములు తరిగిపోతూ, అన్నదాతలు అంతకంతకూ సమస్యల ఊబిలో మునిగిపోతూ దేశీయంగా వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రైతుల కడగండ్లు తీర్చి ప్రభుత్వం వారికి అండగా నిలిస్తేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జోరె త్తిస్తూ, అర్హతలకు తగిన ఉపాధి అవకాశాలను కల్పిస్తూ జనా వళి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొడుగుపట్టాలి. పార్లమెంటరీ స్థాయీసంఘం సూచించినట్లుగా ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ఠీకరించటమూ కీలకమే. సంక్షేమం, ఉపాధి కల్పనలను జోడుగుర్రాలుగా పరుగుతీయిస్తేనే జాతిజవజీవా లను తోడేస్తున్న ఆకలిసమస్యకు పరిష్కారం లభిస్తుంది. ●

## పోలింగ్‌బూత్ అధికారుల రిజిష్టర్‌లు డిఆర్‌ఓ ఆకస్మిక తనిఖీ

**- ముగ్గురు పోలింగ్ బూత్‌లెవల్ అధికారులకు షోకాజ్ నోటీసులు**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



భారతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జరగుతున్న స్పెషల్ సమ్మర్ రివిజన్-2025లో భాగంగా కలెక్టర్ ఆదేశాలకు మేరకు జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు శనివారం ఒంగోలు నియోజక వర్గంలోని పలు పోలింగ్ స్టేషన్‌లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సంబంధిత బూత్‌లెవల్ అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధులు గూర్చి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఒంగోలు సెయింట్ తెరెస్సా కాలేజీలోని పోలింగ్ బూత్ నెం. 108, 110, 111 బూత్ లెవల్ అధికారులు రిజిష్టర్‌ను సరిగా మెయింటెయిన్ చేయకపోవడం గమనించిన డిఆర్‌ఓ సదరు బూత్ లెవల్ అధికారులకు షోకాజ్ నోటీసులను జారీ చేయవలసిందిగా కలెక్టర్‌కు తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రతి నియోజకవర్గంలో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు నిర్ధేశించడం జరిగింది. ఈ క్యాంపెయిన్‌ను ప్రతి పౌరుడు వినియోగించుకుని డిఆర్‌ఓ తెలిపారు.

## కమ్మ సేవా సంఘం అధ్యక్షులు మండవకు ఘన సన్మానం

**- కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించాలి: రాయపాటి**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా కమ్మసేవా సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన ప్రముఖ ప్రారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణను రాష్ట్ర విద్యార్థి యువజన జేఏసి, దళిత యువజన జాగృతి, బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నిర్మల్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో విద్యార్థి జేఏసి అధ్యక్షులు జగదీష్ ఆధ్వర్యంలో సభ్యులు మండవ మురళీకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసి అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ కుల,మతాలకు



అతీతంగా సూర్యశ్రీ దివ్యంగులా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మందికి సేవచేస్తున్న వ్యక్తి మండవ మురళికృష్ణ అని కొనియాడారు. కమ్మసేవా సంఘం ద్వారా అణగారిన వర్గాల వారికి కూడా చేయుతను అందించాలని కోరారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి పూర్తిన్యాయం చేస్తానన్నారు. కమ్మ సేవా సంఘం ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రెబ్బవరపు ప్రేమ్‌కుమార్, రాజీవ్, బత్తుల సుబ్రమణ్యం, కరుణాకర్, దుడ్డు మార్క్, కార్తీక్ సూర్య, కృష్ణ, బూస్ట్ శ్రీనివాస్ లోకేష్, కమ్మ సేవా సంఘం లీగల్ అడ్వజర్ బొద్దులూరి ఆంజనేయులు, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందే: విజయరాజు

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**




దళిత ఉద్యోగుల యునైటెడ్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అంశంపై ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.విజయరాజు మాట్లాడుతూ పౌరులకు మద్దతు స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందని, క్రైస్తవం ఆచరిస్తున్న దళితులకు ఎస్సీ హోదా ఉండాల్సిందేనన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్, బాలకృష్ణన్ కమిషన్ సిఫార్సులు పరిగణలోకి తీసుకుని రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గుర్తెరగాలని, దళిత క్రైస్తవుల పక్షాన నిలవకుంటే వ్యతిరేకత చవిచూడక తప్పదన్నారు. సదస్సులో విశ్రాంత ఐఎఎస్ అధికారి సెల్వన్ రాజ్, డిఇ సుధీర్, తిమోతి, పాలపర్తి విజేష్ రాజ్, ఆల్బర్ట్ మ్యాథ్యూస్, బిషప్ శాంసన్, గూడూరి రవికుమార్, డేవిడ్‌రాజు, ఎన్ఇఎఫ్ ఏసుదాస్, రాయపాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్‌ని అరెస్టు చేయాల్సిందే - నీలం నాగేంద్ర డిమాండ్

**ఒంగోలు టౌన్, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఎస్సీ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ టీచర్‌ని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక జిజిహెచ్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆందోళనకు దిగిన తరువాతనే కేసు నమోదు చేశారని, కగ్నైజబుల్ అఫెన్స్ అయితే సెక్షన్ 173(2) ప్రకారం ఎఫ్ఐఆర్ దాఖలు విస్మరించడం శోచనీయమన్నారు. విద్యాశాఖ మంత్రి బాలికను పరామర్శించి కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ఎస్సీ బాలికలు, మహిళలపై దాడులను చూస్తూ ఊరుకోబోమని, ప్రజా మద్దతుతో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. విలేకరుల సమావేశంలో బిసి నేత పొటికలపూడి జయరాం, గిరిజన నేత గంటా సుబ్బారావు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త మహాధర్నాలు

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**



రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల జెఏసి సమావేశం స్థానిక మాదాల నారాయణస్వామి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై, వ్యవసాయం కార్పొరేటీకరణ వ్యతిరేకిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా 500కి పైగా జిల్లాల్లో మహాధర్నాలు జరుగుతాయన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జయంతిబాబు మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు, వెలుగొండ, గుండ్లకమ్మ జలాల సాధన గురించి విస్త్రతంగా ప్రచారం చేయాలన్నారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌డిఎ పాలనలో కార్మికుల హక్కులు హరించ బడుతున్నాయని, మహాధర్నాలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని నిరసన గళం వినిపించాలన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు,నాంచార్లు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి, సిఐటియు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి శ్రీను, కౌలు రైతు సంఘం ఎస్‌కె మాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఒంగోలు ఏబిఎన్‌జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థుల శనివారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల 1970-1972 సంవత్సరం మొదటి బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు 53 సంవత్సరాల తర్వాత కలిసి తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరూ ఎంతో భావోద్వేగాలతో వారివారి అనుబంధాలను పంచుకున్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నారు. వీరిలో అమెరికాలో స్థిరపడిన డి రవీంద్ర ఇక నుండి కళాశాలలో ఇంటర్‌లో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థికి పదివేల రూపాయలు నగదు బహుమతి ప్రకటించారు. ఈ సందర్భంగా డి రవీంద్రాను తోటి పూర్వ విద్యార్థులు అభినందించారు. కార్యక్రవంంలో పూర్వి విద్యార్థి రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎంఎన్ రవికుమార్, ఏవో జయశీలరావు, ప్రిన్సిపాల్ శ్రావణి, ధనరాజ్, జాన్ విల్సన్, స్రవంతి, ప్రతాప్, మాధవ, అరుణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

### డాక్యుమెంట్స్ పోయినవి

**దర్శి మండలం దర్శి గ్రామానికి చెందిన ఉప్పు లక్ష్మణరావు తండ్రి నారయ్యకు చెందిన దర్శి గ్రామ పరిధిలోని సర్వే నెం. 747/4 లోగల ఒరిజినల్ దస్తావేజు నెం: 6319/2016, ప్లాట్ నెం.20లోగల 210 చ.గ స్థలంకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. ఇవి దొరికిన యెడల సెల్: 9177387958 తమకు తెలియ జేయగలరు. ఇట్లు ఉప్పు లక్ష్మణరావు తండ్రి నారయ్య, దర్శి గ్రామం.**

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**టంగుటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



రోడ్డుపై చనిపోయి పడి ఉన్న గేదెను గుద్ది కారు బోల్తా పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన టంగుటూరు మండలంలోని సూరారెడ్డిపాలెం, ఐటీసీ మధ్యలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి 11.45గంటల సమయంలో నెల్లూరు వైపుకి సూరారెడ్డిపాలెం, ఐటీసీ మధ్యలో ఒక గేదెను గుర్తు తెలియని వాహనం గుద్దడంతో ఆ గేదె మృతి చెందింది. రోడ్డుపై మృతి చెంది పడి ఉన్న గేదెలను అదే వైపు వెళ్తున్న ఇన్నోవా కారు గుద్ది కారు బోల్తా పడింది. ఆ కారు విజయవాడ నుండి తిరుపతి వెళ్తుంది. అందులో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. నలుగురు ఆడవాళ్లు, ఇద్దరు మగవాళ్లు, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆడ వాళ్ళల్లో ఒక ఆమె ఒరుసు పార్వతి భర్త ప్రకాష్(50) అక్కడికక్కడే మృతి చెందాడు.

# ఒంగోలు రిమ్స్ వద్ద ఉద్రిక్తత

**- నాల్గో తరగతి విద్యార్థినీపై ఉపాధ్యాయుడు లైంగిక దాడి**

**- వైఎస్సార్‌సీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు**







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు రిమ్స్ వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. లైంగిక దాడికి గురైన మైనర్ బాలికను పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య,వరికూటి అశోక్‌బాబులు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో వారిని రిమ్స్ ఆసుపత్రిలోకి వెళ్ళకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఆదిమూలపు సురేష్,వెంకయ్య, అశోక్‌బాబు అక్కడే నేలపై బైటాయించి కొద్ది సేపు నిరసన తెలిపారు. అనంతరం బాలిక తల్లిదండ్రులతో మాట్లాడేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. టంగుటూరు మండలం కారుమంచిలో నాల్గో తరగతి విద్యార్థినీపై స్కూల్ ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఇటీవల చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అనంతరం మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ టంగుటూరు మండలం కారుమంచి మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటన చాలా దారుణం అన్నారు.రాష్ట్రంలో పిల్లలు, మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణించిపోతున్నాయని, దిశ యాప్‌ను ఎందుకు నీరుగార్చారని, పోలీసులు ఎందుకు నిర్లక్ష్యంగా తయారయ్యారని విమర్శించారు. కనీసం ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా ఎందుకు వదిలేశారని ఆరోపించారు. బాధితురాలు తనపై అత్యాచారం చేశారని చెప్తుంటే ఇంకా ఎన్ని రోజులు విచారణ జరుపుతారు అని ప్రశ్నించారు. ఏ మంత్రి చెప్తే కేసును తొక్కి పెట్టారని, మేము వచ్చే వరకు ఫిర్యాదు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలపై సోషల్ మీడియా ద్వారా ఎండగడతామన్నారు. సోషల్ మీడియాపై నిర్బంధాన్ని ఎదుర్కొంటామని, సోషల్ మీడియా కార్యకర్తలకు తాము అండగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు.

# కార్పొరేషన్‌పదవుల్లో జిల్లాకు ఐదు కొత్త చైర్మన్‌లు..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో 59మందికి నామినేటెడ్ పోస్టులు పంచేశారు. స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ క్యాబినెట్ ర్యాంకు హోదాతో చాగంటి కోటేశ్వరరావుకు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సలహాదారులుగా నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లో 59 మందికి నామినేటెడ్ పోస్టులు శనివారం రెండో విడతను విడుదల చేశారు. కాపు కార్పొరేషన్‌కు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బరాయుడును నియమించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు పట్టాభిని నియమించారు. టీడీపీ కోసం కష్టపడి పని చేసిన వారికి పదవులు కట్టబెట్టారు. టీడీపీకి చెందిన 49 మందిని, జనసేనకు చెందిన 9మందిని, బీజేపీకి చెందిన ఒకరికి పదవులు కట్టబెట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఐదుగురికి చైర్మన్ పదవులు దక్కాయి. అందులో ఒకరికి జనసేన తరుపున, నాలుగు టీడీపీకి దక్కాయి. ముఖ్యమైన కార్పొరేషన్లతో పాటు అప్రాదాన్యత కార్పొరేషన్లు కూడా చైర్మన్‌లను ప్రకటించారు. ఆ ప్రాధాన్యత కార్పొరేషన్‌లు అంటూ ఏమి ఉండవు కాని ఆ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఆ పోస్టులకు న్యాయం చేకూరుతుంది. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు నిధులు లేవని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ అయితే పూర్తయింది. కానీ కార్పొరేషన్లకు నిధులు, విధులు వసతులు కల్పించాలని సంబంధిత కార్పొరేషన్ వర్గాలు కోరుతున్నాయి.









**ప్రకాశం జిల్లాకు చెందిన కార్పొరేషన్ చైర్మన్లుః**

ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి(టీడీపీ, ఒంగోలు), ఏపీ కల్చరల్ మిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి(టీడీపీ, ఒంగోలు), ఏపీ హ్యాండ్‌లూమ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్‌పర్సన్ సజ్జ హేమలత(టీడీపీ, చీరాల), ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయ్‌కుమార్(జనసేన, ఒంగోలు), ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీరెడ్డి(టీడీపీ, మార్కాపురం).

# వికృత పోస్టులకు నిరసనగా వైకాపా ఎస్పీకి వినతి

**- వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ**

**ఒంగోలు, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వారి కుటుంబ సభ్యులపై టీడీపీ సోషల్ మీడియా చేస్తున్న వికృత పోస్టులకు నిరసనగా శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి ఎస్పీ ఆఫీస్‌కి వెళ్ళగా అక్కడ ఎస్పీ లేకపోవడంతో గేటు బయటే పోలీసులు అడ్డుకుని ఎస్పీ అందుబాటులో లేరు అని చెప్పి ఒంగోలు డీఎస్పీకి వెళ్లి అక్కడి పోలీసు అధికారులు చెప్పడం జరిగింది. వెంటనే మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎస్పీ లేకపోతే అక్కడ సిబ్బందికి అయినా వినతిపత్రం ఇచ్చి వెళ్తామని చెప్పడంతో గేటు బయట ఉన్న తాలూకా సీఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి గత ఐదు సంవత్సరాలు సంక్షేమ పాలన అందించారని, ఎవరి మీద ఎటువంటి రాగ ద్వేషాలు లేకుండా పరిపాలన అందించారని అన్నారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి భార్య భారతి మీద వారి కుటుంబ సభ్యుల మీద టీడీపీ సోషల్ మీడియాలో నీచమైన భాష ప్రయోగించి పోస్టులు పెడుతున్నారని ఇలాంటివారిని శిక్షించాలని కోరారు. కుటుంబ సభ్యులు మీద పోస్టులు పెడుతున్న టీడీపీ అనుకూలమైన వారిని పోలీసులు వెంటనేఅరెస్టు చేసి వారి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని నీచమైన సంస్కృతిని ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలో ఎస్పీలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అందులో భాగంగా ఈ రోజు ప్రకాశం జిల్లా ఎస్పీని కలవడానికి వచ్చామని ఎస్పీ అందుబాటులో లేని కారణంగా అదనపు ఎస్పీని కలవడానికి ప్రయత్నిస్తే వారు కూడా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ రోజు టీడీపీ అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా వాళ్ళు మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద వారి కుటుంబం మీద లేనిపోనివి సభ్య సమాజం తలదించుకునే విధంగా నీచమైన భాషలో పోస్టులు పెడుతున్నారని వారి మీద లిఖితపూర్వకంగా ఈ రోజు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రోజుకో విధంగా డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టిని మారుస్తూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే వారిని భయందోళనకు గురి చేసి అక్రమ అరెస్టులు చేసి భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఏ ఒక్క సోషల్ మీడియా కార్యకర్త కూడా ప్రభుత్వం మీద ప్రభుత్వం చేస్తున్న విధానాల మీద ప్రశ్నించకుండా ఉండటం కోసం ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటుంన్నారు. కార్యక్రమంలో మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసు వెంకయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్ళు లేని కబోదుల్లా వ్యవహారించకండి



**- కళ్ళు తెరిచి ఆక్రమణలు తొలగించండి**

**- అధికారులకు, అధికార పార్టీ నాయకులకు వైకాపా నేత అన్నా రాంబాబు హితవు**

**మార్కాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఆక్రమనల తొలగింపు విషయంలో అధికారులు అధికార పార్టీ నేతలు కళ్ళు లేని కబోదుల్లా వ్యవహారిస్తున్నారని ఒకసారి కనులు తెరిచి ఆక్రమనల తొలగింపు ఏ పాటిదో చూడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నారాంబాబు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కాపురం పట్టణంలో జరిగిన ఆక్రమణల తొలగింపు వివక్షతో జరిగిందని బాధ్యత కలిగిన అధికారులు, అధికార పార్టీ నాయకులతో కలిసి ఇష్టారాజ్యాంగ ఆక్రమణల తొలగింపు చేపట్టారని ఆరోపించారు. అభివృద్ధి కోసం ఆక్రమణలు తొలగించి ఉంటే నిష్పక్షపాతంగా జరిగి ఉండేదని అన్నారు. ఆక్రమణల తొలగింపు లక్ష్యం ఏమిటో ప్రజలకు తెలియాల్సి ఉందని అన్నారు. కేవలం సైడు కాలువలు రోడ్డుకు మధ్య మాత్రమే విస్తరణ చేశారా.. లేక అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల వరకు మార్కింగ్ చేసి విస్తరణ చేసే లక్ష్యమా.. అసలు అధికారుల సంకల్పం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి మార్కింగ్‌లు చేయకుండా ఇచ్చిన నోటీసులలో ఎక్కడి వరకు తొలగింపు ఎంత వరకు తొలగింపు సూచించకుండా ఎడాపెడా వేటు వేసుకుంటూ కక్ష సాధింపుగా ఆక్రమణల తొలగింపు చేశారని అన్నారు. ఈ తొలగింపు చర్యలు కారణంగా సామాన్యులు నష్టపోయారని చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోయారని అన్నారు. ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ చోటు చూపించాలని బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభివృద్ధి కోసమే ఆక్రమణలు తొలగించామని సమర్థించుకున్నారని, ఒక్క సారి జరిగిన విస్తరణ కార్యక్రమాన్ని పరిశీలించి ఆత్మ విమర్శతో ప్రకటన చేస్తే బాగుంటుందని అన్నారు. లక్కీ షాపింగ్ మాల్ సైడు కాలువల లోపలికి ఉందని, మరో నిర్మాణంలో ఉన్న భవనం కూడా నిబంధన లోబడి లోపలికే ఉందని, వాటిని కక్షపూర్వకంగా చిత్రం చేశారని అన్నారు. ఎమ్మెల్యే బంధువులు అయిన వాళ్లు, శ్రేయోభిలాషులు, ఆస్తులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఇతరుల ఆస్తులను నష్టపరిచారని ఆరోపించారు. సబ్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లు మరో సారి ఆక్రమణలు తొలగించిన ప్రాంతాలను సందర్శించి పరిశీలించి ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి స్థాయిలో తొలగింపు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో వైకాపా ఆధ్వర్యంలో నిరంతర నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యవహార శైలి కక్ష సాధింపుగా ఉందని, తీరు మార్చుకోవాలని సూచించారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ అంశంలో అనేక రకాల విమర్శలు ఆరోపణలు చేశారని, ఏ పార్టీ అభివృద్ధి చేసిందో లెక్క పత్రాలతో వస్తే బహిరంగ చర్చకు తాను సిద్ధమని అన్నారు. మెడికల్ కాలేజీ తరలింపు విషయంలో కూడా దుష్ప్రచారమని పేర్కొన్నారని, నిజాలను దాచలేరని అన్నా రాంబాబు అన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించడం అనేది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ కళాశాలకు ప్రైవేటు కళాశాలకు తారతమ్యాన్ని వివరిస్తూ కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ఎప్పుడు సహకారం అందిస్తుందని, కూటమి ప్రభుత్వం మంచి చేస్తే తోడునీడగా ఉంటుందని అన్నారు. సోదరుడు కందుల నారాయణరెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగితే సహించేది లేదని తాను గ్రీన్ చీట్ పొందిన వాడినని ఎలాంటి అవినీతి ఆరోపణలు తనపై లేవని అన్నారు. గత ప్రభుత్వంలో భూములు ఆక్రమించారని చేసే ఆరోపణలు నిజనిజాలు తేల్చేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని చెన్నకేశవస్వామి ఆస్తులు ప్రభుత్వ భూములు కాజేసింది. ఎవరో ఎక్కడెక్కడ ఎవరు ఎంత కాజేశారో వివరిస్తే బాగుంటుందని అన్నారు. నేను రాజకీయ ప్రత్యర్థిని తప్ప పగవాడిని కాదని స్థానికునిగా స్థానిక ప్రాంత అభివృద్ధికి సహకారం ఎప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మైనార్టీ నాయకులు మీర్జా షంషీర్, అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బీఎన్ విజయ్‌కుమార్



**మద్దిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో కొత్త ప్రభాకర్ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో టీడీపీ నాయకుడు ప్రభాకర్‌ను పరామర్శించిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ వీరి వెంట రాష్ట్ర టీడీపీ సెక్రటరీ అడకా స్వాములు, పార్లమెంటు ఎస్సీ సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, వడ్డెంపూడి శ్రీనివాసరావు, గ్రామపార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, మోరబోయిన సురేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామాంజనేయులు

**మద్దిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఇనమనమెల్లూరు గ్రామంలో శనివారం మద్దిపాడు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో శనివారం ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 2.30గంటల వరకు నిర్వహించిన మెడికల్ క్యాంపులో పలువురు వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారికి కిమ్స్ హాస్పిటల్ జనరల్ డాక్టర్ రామాంజనేయులు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఈసీజీలు తీయించారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ మెడికల్ క్యాంపులో 112 మంది రోగులు పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నట్లు మద్దిపాడు పీహెచ్‌సీ సూపర్‌వైజర్ బాల కోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వరప్రసాద్, ఏఎన్ఎం శైలజ, ఎంఎల్‌హెచ్‌పీ సుభాషిణి, దరియా, సురేష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సానుభూతిపరులందరికి సభ్యత్వ నమోదు చేయాలి - దొడ్డ



**వెలిగండ్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**

పార్టీ సానుభూతిపరులు అందరికి సభ్యత్వ నమోదు చేయడం ద్వారా పార్టీ అందిస్తున్న ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోన ప్రతాప్, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ పర్యటించి సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గతంలో రెండు లక్షలుగా ఉన్న ఇన్సూరెన్స్‌ను ఒక్క సారిగా రూ.5లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు చొరవ తీసుకుని సభ్యత్వ నమోదు చేయించాలని అన్నారు. సభ్యత్వ నమోదులో మండలంలో మొదటి స్థానంలో ఉన్న రామగోపాలపురం టీడీపీ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు దేవిరెడ్డి రామిరెడ్డిని అభినందించారు. వీరి వెంట మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు నమోదు కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్ సురేష్



**కొనకనమిట్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఓటు హక్కు నమోదుకు, సవరణలు తొలగింపులకు ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం కేంద్రాలను తహశీల్దార్ ఆవుల సురేష్ పరిశీలించారు. పెద్దారికట్ల, చిన్నారికట్ల, గరిమెనపెంట, గొట్లగట్టు గ్రామాల పరిధిలోని బీఎల్‌ఓలను తనిఖీ చేశారు. ఈ నెలలో స్పెషల్ క్యాంపెయిన్‌డే కూడా ఉంటుందన్నారు. అలాగే 22,24వ తేదీల్లో ఈ పక్రియ జరుగుతుందని, ఆయా రోజుల్లో బీఎల్‌ఓలు వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంటారని, అర్హులైన వారు ఫామ్ 6 కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటరు జాబితా నందు పేరు తప్పులు ఫొటో తప్పులు, పుట్టిన తేదీ తప్పులు ఉన్న సవరణలు చేసుకోవడానికి ఫామ్ 8 అప్లికేషన్ తీసుకోబడునని, ఓటు తొలగింపుకు ఫారం-7 తీసుకుంటారని తెలిపారు. బీఎల్‌ఓలు స్పెషల్ క్యాంప్ రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తూచా తప్పకుండా పోలింగ్ స్టేషన్ నందు ఉండాలని బీఎల్‌ఓలకు తహశీల్దార్ సూచించారు. వీరితో పాటు ఎలక్షన్ ఆపరేటర్ వినోద్ కూడా ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గొట్లగట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కొనకనమిట్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, వ్యాయామ అధ్యాపకులు వై.బాల గురవయ్యలు తెలిపారు. పెండెం నరహరి, చిరుత, దీప్తిలు జిల్లా జట్టులో గెలుపొంది, మంచి ప్రావీణ్యం గడించారు. డిసెంబర్ 4,5వ తేదీల్లో ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. క్రీడాకారులకు మంచి తర్ఫీధుఇచ్చినపీడీ బాలురవయ్యను ప్రధానోపాధ్యాయులువిజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల కార్యక్రమం

**మర్రిపూడి, నవంబర్ 9, ప్రభాతవార్త**



భూగర్భజలాలు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలలో భాగంగా ఇళ్ల దగ్గర ఇంకుడు గుంతలు(సోక్ పిట్) అనే కార్యక్రమాన్ని మర్రిపూడి మండలంలో కూడా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మర్రిపూడి మండలానికి 100 ఇంకుడు గుంతలు టార్గెట్ ఇవ్వగా దాదాపు 1000 మంది లబ్ధిదారులను గుర్తించి వారి ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు తీయించడం జరుగుతుందన్నారు. దీనిలో బాగంగా శనివారం నాడు మర్రిపూడి గ్రామంలో లబ్ధిదారులకు అవగాహన కోసం మోడల్‌గా కొమర నరసింహారావు ఇంటి వద్ద ఇంకుడు గుంత తీయించడం జరిగింది. ఒక్కొక్క గుంతకు రూ.6వేలు ప్రభుత్వం కేటాయించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సోక్ పిట్‌ను నాలుగు అడుగులు వెడల్పుతో రౌండ్ షేప్‌లో నాలుగు అడుగులు లోతులో నిర్మించుకుని చుట్టూ చిన్న చిన్న రాళ్లు కూడా వేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఇళ్లల్లో వాడుకునే వృధా నీరు వంటకు ఉపయోగించుకునే నీళ్లు స్నానం చేసిన నీళ్లు, బట్టలు ఉతుక్కున్న నీళ్లు, అంట్లు కడుక్కున నీళ్లు ఈ ఇంకుడు గుంతలో పడే విధంగా ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని తద్వారా పరిశుభ్రమైన పరిసరాలను కలిగి ఉండవచ్చని, దోమలు, ఈగలు రాకుండా చూసుకోవచ్చని రోగాలు భారిన పడకుండా ఈ ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయని ప్రజలకు తెలియజేశారు.

# ఘనంగా ఉర్దూ భాష దినోత్సవం



**మార్కాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**

అంతర్జాతీయ ఉర్దూ భాషా దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ అన్వర్ భాషా అధ్యక్షత వహించారు. ఉర్దూ భాషా ప్రాముఖ్యత ఉర్దూ భాషాభివృద్ధిపై పలువురు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు. ప్రముఖ కవి ఉర్దూ రచయిత అయినటువంటి డాక్టర్ మహమ్మద్ అల్లమా ఇక్బాల్ జయంతిని అంతర్జాతీయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషం అని అన్నారు. రూటా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ సమీవుల్లా భాషా మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ఈ ఉర్దూ భాష అందరికి అవసరమనే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ రెండో అధికారిక భాషగా ఉండి పాలకుల ప్రోత్సాహం లేక ఉర్దూ భాష అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. యుటీఎఫ్ అధ్యక్షులు ఓ వీరారెడ్డి మాట్లాడుతూ ఉర్దూ పోస్టుల భర్తీలో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. జాతిని ఏకం చేసే భాష ఉర్దూ భాష అని పలువురు ఉర్దూ ఉపాధ్యాయులు ఉర్దూ విద్య విలువలు గురించి వివరించారు. ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. సారే జహాసేఅచ్చా హిందు స్థాన్ హమారా గేయాన్ని రచంచి జాతికి అంకితం చేసిన మహమ్మద్ ఇక్బాల్‌ను స్మరించుకుంటూ గీతాన్ని ఆలపించి సభను ముగించారు. ఈ సమావేశంలో ఉర్దూ టీచర్స్ హతాన్ యధాయతుల్లా ఖాన్ షేక్ బురాని వీర షేక్ ఇబ్రహీం, ఉర్దూ డవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు పఠాన్ అబ్దుల్ వాహిద్ ఖాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ లింక్ తప్పనిసరి

**మద్దిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ అను సంధానం తెలుసుకోవాలని తహశీల్దార్ సృజన్ కుమార్ తెలిపారు. శనివారం నాడ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ చేయించుకుంటే దీపం 2.0 అనర్హులవుతారని ప్రచారం చేయటం అపోహ మాత్రమేనన్నారు. దీపం 1 ఉజ్వల సీఎస్ఆర్ కేటగిరి వారు అర్హులని తెలిపారు. వారి అర్హత మేరకు ఉచిత సిలిండర్ పొందవచ్చని, గ్యాస్ ఏజన్సీ డెలివరీ బాయ్ దగ్గర కూడా ఈ కేవైసీ చేయించుకోవచ్చని ఆయన తెలిపారు.

## మోటారు సైకిల్ అదుపు తప్పి యువకునికి గాయాలు

**మద్దిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

మోటారు సైకిల్ అదుపు తప్పి యువకునికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం గుండ్లాపల్లి ప్లైఓవర్ డౌన్లో జరిగింది. స్థానికులు సమాచారం మేరకు.. ఒంగోలు నుండి ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట వెళ్తుండగా ఒక్క సారిగా కుక్క అడ్డం రావడంతో మోటారు సైకిల్ అదుపు తప్పి గాయాలయ్యాయి. ఈ సంఘటనలో ఒంగోలు ఇస్లాం పేటకు చెందిన షేక్ ఖాదర్ భాషకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రున్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

# జనసేన పార్టీ నిర్వహణ సమావేశం

**మద్దిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ మండల ఉపాధ్యఓఉలు ఆరేం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఉదయం 10గంటలకు నాయకుల సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం రాబోయే రోజుల్లో పార్టీ యొక్క బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా పార్టీ నిర్ణయాలను చర్చించేందుకు జనసేన పార్టీ నాయకుల సమావేశం నిర్వహిస్తూ రాబోయే కాలంలో పార్టీ యొక్క విధి విధానాలపై చర్చించనున్నట్లు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆరేం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదానం



**పెద్దదోర్నాల, నవంబర్ 9, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల పట్టణం శ్రీశైలం రోడ్డులో నీలంపాటి అమ్మవారి గుడికి ఎదురుగా తిమ్మాపురం గ్రామానికి చెందిన మాండ్ల రంగయ్య స్వామి ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద శనివారం శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాండ్ల రంగయ్య స్వామి మాట్లాడుతూ మహా పుణ్యక్షేత్రం శ్రీశైలానికి దిగువుగా ఉన్న పెద్దదోర్నాలలో వెలసిన వాయుపుత్రుడు శ్రీ అభయాంజనేయస్వామిని భక్తులు దర్శించి పునీతులు కావడం శుభపరిణామం అని, కార్తీక మాసంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇక నుండి ప్రతి శనివారం శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తామని తెలిపారు. భక్తులు అభయాంజనేయస్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు అందుకుని స్వామి ఆశీస్సులు పొందాలని మాండ్ల రంగయ్య స్వామి కోరారు. మాండ్ల రాములు, పుల్లారావు, కాలువ వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

## వైద్యశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేసిన ముప్వా రంగ సాయి బ్రదర్స్


**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**



ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి పేదలకు సాయపడాలన్న ధ్యేయంతో కృషి చేస్తున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనీయుడని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్ అన్నారు. హనుమంతునిపాడు మండలం, ఉమ్మనపల్లి గ్రామ పంచాయతీ, కొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్, ముప్వా రంగ, నందనవనం మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్యలు కలిసి ఆర్‌అండ్‌డి ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేటు లిమిటెడ్ తరుపున ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు రూ.50వేలు నగదును శనివారం కనిగిరిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి కోసం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వచ్చి సహాయం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వైద్యశాల అభివృద్ధికి సహకారాలు అందించి మౌలిక వసతుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లలో తనిఖీలు జరిపిన తహశీల్దార్ ఆంజనేయరెడ్డి

**గిద్దలూరు రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త**



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ న 2025లో భాగంగా నిర్వహించనున్న స్పెషల్ క్యాంపెయిన్ గూర్చి కలెక్టర్‌గారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు తహశిల్దార్ ఆంజనేయరెడ్డి మండలంలోని పోలింగ్ స్టేషన్లను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కృష్ణంశెట్టిపల్లి లోని ఎంపియుపి స్కూల్ నందు పోలింగ్ స్టేషన్ 171,172,173, 174,175 మరియు 176 గిద్దలూరు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ముండ్లపాడు ఎంపియుపి స్కూల్‌లోని పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో పలువురు రెవెన్యూ సిబ్బంది, ఆయా పోలింగ్ స్టేషన్ల బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాతాళ నాగేశ్వర స్వామిని దర్శించుకున్న ఏకెవికె కళాశాల విద్యార్థులు

**గిద్దలూరు రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని చారిత్రక పాతాళ నాగేశ్వర స్వామివారిని ఒంగోలు పట్టణానికి చెందిన ఎకెవికె కళాశాల విద్యార్థులు శనివారం దర్శించుకున్నారు. విహారయాత్రలో భాగంగా శనివారం ఉదయం గిద్దలూరు చేరుకొని దేవాలయంలో పాతాళ నాగేశ్వర స్వామి, పార్వతీ దేవీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ దుర్భాక అనీల్ శాస్త్రి విద్యార్థులకు దేవాలయం పౌరాణిక, చారిత్రక విశేషాలను, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక గొప్పదనం గురించి వివరించారు.

## మహాసత్సంగానికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని ఆహ్వానించిన ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సభ్యులు

**గిద్దలూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**




విజయవాడలోని బబ్బూరి గ్రౌండ్స్ పున్నమిఘాట్ భవానిపురం నందు ఈనెల 13వతేదీ జరిగే మహాసత్సంగానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరు కావాలని కోరుతూ ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా టీచర్లు బిఎస్ నారాయణ రెడ్డి, పాలుగుళ్ళ పురుషోత్తం రెడ్డిలు శనివారం ఆయన నివాస గృహంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మహాసత్సంగంకు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ మహాసత్సంగం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ రవిశంకర్ గురూజీ హాజరు కానున్నారని వారు తెలిపారు. గిద్దలూరు పట్టణ, చుట్టూ పరిసర ప్రాంత ప్రజలు మహాసత్సంగంలో పాల్గొని సత్సంగముగానము, జ్ఞానము, ధ్యానములో పాల్గొని తరించి రవిశంకర గురూజీ ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో అర్ధవీడు తిరుపతి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధంగా ఆక్రమణలు తొలగించాలి

## - నగర పంచాయితీ కమీషనర్ వెంకటదాసు

**గిద్దలూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సెంటరు నుండి జిల్లాపరిషతన బాలుర ఉన్నత పాఠశాల వరకు డ్రైనేజీ కాలువలు ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న బంకులను స్వచ్ఛంధంగా తొలగించాలని గిద్దలూరు నగర పంచాయితీ కమీషనర్ వెంకటదాసు హెచ్చరించారు. గిద్దలూరులో ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ పూడిక తీసేందుకు సమస్యగా కారణంగా అధికారులు హద్దులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం, వారి సంక్షేమం కొరకు మాత్రమే ఆక్రమణలు తొలగించాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీలోపుగా ఆక్రమణలు తొలగించాలని సూచిస్తూ ఇప్పటికే నోటీసులు జారీ చేశామని ఆక్రమణలు తొలగించని యెడల 13వ తేదీ బుధవారం పంచాయితీ సిబ్బందిచే తొలగించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డా॥ మొర్రి పిచ్చయ్య

**గిద్దలూరు రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పొదలకుంటపల్లెలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది. వీరు యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి తద్వారా తన వార్షిక వేతనంలో 20శాతం డబ్బులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు పాఠశాల భౌతిక మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలపట్ల అవగాహన కల్పించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలను వ్రాపిస్తూ 40మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపిక కావడంలో ప్రధానపాత్ర పోషించారు. హిందీ సబ్జెక్టులో ఎస్ఆర్‌పి డిఆర్‌పి కాంప్లెక్స్ సెక్రటరీగా హిందీ పాఠ్యపుస్తకాల రచయితగా, క్వచ్చన్ పేపర్ సెట్టింగ్ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు, సెమినార్ మరియు వర్క్ షాపులకు హాజరవుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి 10వ తరగతి హిందీ విషయంలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఆయన కృషిచేస్తున్నారు. విద్యార్థులకు అత్యాధునిక బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు స్వంత నిధులతో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అమలు చేయు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మార్కాపురం డివిజనల్ బయోమెట్రిక్ నోడల్ ఆఫీసర్, ఈ - హాజర్ నోడల్ పర్సన్‌గా డిసీఆర్ నోడల్ పర్సన్‌గా, విసిఆర్ నోడల్ పర్సన్‌గా, ఎన్ఎంఎంఎస్ నోడల్ టీచర్‌గా, మోటివేషనల్ స్పీకర్‌గా, మండల మానిటరింగ్ టీమ్ లీడర్‌గా విధులు నిర్వహిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉంటున్నారు. తన వృత్తిధర్మాన్ని పాటిస్తూ సమాజ సేవ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రత్యేంగా బాలికల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారు. పేరెంట్స్ కమిటీ ఎక్స్ అఫిసియో మెంబర్‌గా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొనే విధంగా చూస్తున్నారు. రెడ్‌క్రాస్ మెంబర్‌గా క్రియాశీలక పనులు చేస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ స్థాపించి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవా, సాంస్కృతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. వీరి దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులుగా రాష్ట్ర ప్రభుత్వ ఉదోగస్తులుగా పనిచేస్తున్నారు.

వీరి సేవలు గుర్తించి జాతీయ మరియు రాష్ట్ర స్థాయి స్వచ్ఛంధ సంస్థలు చాలా అవార్డులను ప్రదానం చేసింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, ఆచార్య, విశ్వగురు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డు, మహాత్మాగాంధీ పీస్ అవార్డు, భారత్ రాజశ్రీ, మహాత్మా జ్యోతిరావుపూలే అవార్డ్, గురుబ్రహ్మ అవార్డు, మదర్ థెరిస్సా సేవా పురస్కార్, ఆదర్శ ఉపాధ్యాయ, గౌరవ డాక్టరేట్, సర్వేపల్లి పురస్కార్, ఆంధ్ర సేవారత్న పురస్కార్, మొదలైన అవార్డులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డా॥ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ తాను రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామంలో పాఠశాల విద్యనభ్యసించే సమయంలో ఆనాటి ఉపాధ్యాయుల నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే తాను టీచరుగా, సామాజిక సేవకుడిగా తీర్చిదిద్దినదని, తన గురువులందరినీ గుర్తు చేసుకున్నారు. ఈ అవార్డుకు అప్లై చేయించి మార్గదర్శకత్వం ఇచ్చిన తన సహోపాధ్యాయులకు, మిత్రులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఆనందాన్ని కలిగించిందని తనపై బాధ్యతను మరింతె పెంచిందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మొర్రి పిచ్చయ్యను పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజలు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

## బిజేపి కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గిద్దలూరు రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త**

బిజేపి పట్టణాధ్యక్షులు ఉదయ శంకర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బిజేపి కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజేపి సభ్యత్వాలు పెంచడానికి పనిచేయాలని అన్నారు. ప్రతిఒక్క బిజేపి కార్యకర్త 50సభ్యత్వాలకు తగ్గకుండా చేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డా॥ జేవి నారాయణ, నంద్యాల పట్టణ జనరల్ సెక్రటరీ చల్లా మధు, పలువురు బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు గమనిక

**గిద్దలూరు రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త**

విద్యుత్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని పలు వీధులలో ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. పట్టణంలోని గడ్డంవారి వీధి, కొటక్ మహీంద్రా బాంకు బజారు, పొట్టి శ్రీరాములు విగ్రహ కూడలి ప్రదేశం, బద్వేల్ రోడ్డు, సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రదేశం, నాయక్ వీధి, పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావునా ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాల్సిందిగా విద్యుత్ శాఖాధికారులు కోరారు.

## మణికేశ్వరంలో కోటి సోమవార పూజలు



**అద్దంకి , నవంబరు 9 ,ప్రభాతవార్త**

మండలంలోని మణికేశ్వరం మాండుకేశ్వరి గంగా బ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో కోటి సోమవారంను పురస్కరించుకొని శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకుఅవసరమైన ఏర్పాట్లను కరిముల్లా,అంజియ్య, తదితరులుఏర్పాటుచేసినట్లు వారు పెర్కొన్నారు.

## వేయిస్తంభాల ఆలయంలో అన్నదాన కార్యక్రమం






**అద్దంకి , నవంబరు 9 , ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం భవానీ సెంటర్‌లోని వెయ్యిస్తంభాల ఆలయంలో వివిధ దీక్షా మాలలు ధరించిన వెయిమంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సద్ది నిర్వహించారు. స్థానిక నాయకులు కాకాని ఆశోక్, పూర్ణ, దుర్గా ప్రసాద్‌తోపాటు పలువురుపాల్గొన్నారు.

## ట్రైబుల్ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు




**అద్దంకి , నవంబరు 9 ,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ట్రైబుల్ వెల్ఫర్ రెసిడిన్సియల్ స్కూల్‌లో శనివారం న్యాయమూర్తి డి.వెంకటలక్ష్మి అధ్యక్షతన న్యాయ విజా ్ఞన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాల పట్ల అవగాహన కలిగించారు. అర్హులైన ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చు అని న్యాయమూర్తి పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని హస్టల్‌లో తనిఖీ చేసి వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎజిపి యర్రమోతు రమేష్‌బాబు, న్యాయవాదులు పిఎల్ఎన్ ప్రసాద్, టి. శ్రీనివాస్, ప్రకాష్, మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస వనసమారాధన ఆహ్వాన పత్రిక అవిష్కరణ



**అద్దంకి , నవంబరు 9 ,ప్రభాతవార్త**

అద్దంకి బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేది ఆదివారం కార్తీక వనసమారాధన కార్యక్రమం జరగనున్న నేపద్యంలో ఆహ్వాన పత్రికను ఆసంఘ నేతలు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జమ్మలమడక హనుమంతరావు, శివ ప్రసాద్, వెంకట సుబ్బారావు, వామరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురిజేపల్లి, కొమ్మాలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్‌కోత సరఫరా నిలిపివేత

**అద్దంకి రూరల్ , నవంబర్ 8 ,ప్రభాతవార్త**

విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ (మెయింటినెన్స్) పనుల కారణంగా శనివారం సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లి, కొమ్మాలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉదయం 9.0 గంటల నుండి సాయంత్రం 3.0 గంటల వరకు నిలిపవేయనున్నట్లు ఏఈఈ దీపక్ రెడ్డి తెలిపారు. గురిజేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గురిజేపల్లి, చవటిపాలెం, తంగేడుమల్లి గ్రామస్తులు , కొమ్మాలపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం, మామిళ్లపల్లి, కుందుర్రు, పరిటాలవారిపాలెం గ్రామ ప్రజలు సహకరించవలసనదిగా ఏఈఈ దీపక్ రెడ్డి విజ్ఞప్తి చేవారు.

## నేడు బల్లికురవ మండలం జమ్మలమడకలో పర్యటించనున్న పానం చిన్నహనిమిరెడ్డి, మేరుగ నాగార్జున



**అద్దంకి రూరల్ ,నవంబర్ 8, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి శనివారం ఉదయం 9.0 గంటలకు అద్దంకి పార్టీ కార్యాలయాని వచ్చి కార్యకర్తలతో సమీక్షనిర్వహిస్తారని అనంతరం బల్లికురవ మండలం జమ్మలమడక లో ఆత్మహత్యకు పాల్పడిన చింతల శ్రీనివాసరావు కుటుంభ సభ్యులను బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు మేరుగ నాగార్జునతో కలసి పరామర్శిస్తారని ఆయన కార్యాలయం తెలిపింది.

### నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించిన కుందుర్రు టీడీపీ అయ్యప్ప దీక్షా పరుల పాదయాత్ర

**అద్దంకి రూరల్ ,నవంబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్రంలో టీడీపీకి చరిత్రలో నిలచిపయే విధంగా మెజార్టీతో అదికారం దక్కడం, అద్దంకి నియజకవర్గంలో వరుసగా గొట్టిపాటి రవికుమార్ ఘన విజయం సాదించడం, రవికుమార్‌కు మంత్రి వర్గంలో స్థానం దక్కినందుకు గాను సంతమాగులూరు మండలం కుందుర్రు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షతో శభరిమలకు చేపట్టిన మహ పాదయాత్ర బాపట్ల , ప్రకాశం జిల్లాలు దాటి శుక్రవారం సాయంత్రానికి నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లాలోకి ప్రవేశించినట్లు యాత్రికులు తెలిపారు.

## మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు

**అద్దంకి రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకను శనివారం పుట్టవారిపాలెం లో అద్దంకి-నార్కెట్‌పలిల రహదారిలో టోల్‌ప్లాజా వద్ద గల గొట్టిపాటి అతిధి గృహంలో ఘనంగా జరునున్నట్లు టీడీపీ మండలహిళా అధ్యక్షులు రాలు కొణికి గోవిందమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు హజరై విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తిచేశారు.



## భద్రతా ప్రమాణాలతో ముందుకు సాగాలి




**బల్లికురవ, నవంబర్ 9, ప్రభాతవార్త**

గ్రానైట్ గనులలో పని చేసే కార్మికుల భద్రతకు ప్రధమ ప్రాధాన్యత ఇస్తూ అత్యున్నత ప్రమాణాలతో క్వారీల యాజమాన్యాలు ముందుకు సాగాలని అవసరాన్ని గుర్తించాలని వారోత్సవాలు కన్వీనర్ రామకృష్ణ అన్నారు. 22వ భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం వింటర్ గ్రానైట్స్, అమూల్య గ్రానైట్స్‌లలో తనిఖీ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా గ్రానైట్ గనుల యాజమాన్యాలు కార్మికుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యతనివ్వడం ద్వారా అత్యుత్తమ స్థాయి గుర్తింపు పొందేందుకు వీలుంటుందన్నారు. అత్యున్నత ప్రమాణాలు పాటించిన వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా గనులలో యంత్రాల సామర్థ్యం కార్మికుల కోసం చేపడుతున్న భద్రత కార్యక్రమాలు, తదితర వివరాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. క్వారీ నిర్వహణలో యాజమాన్య పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. తనిఖీలకు వచ్చిన బృందాలకు యాజమాన్య ప్రతినిధులు ఘనంగా స్వాగతించారు. పండుగ వాతావరనంలో ఏర్పాటు చేసిన భద్రతా దినోత్సవాల జెండాను ఆవిష్కరించిన అనంతరం క్వారీలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గనులలో పని చేసే కార్మికులకు నూతన పాదరక్షలు, హెల్మెట్లు అందజేశారు. తొలుత ఈ బృందానికి వింటర్ గ్రానైట్ ప్రతినిధి గోరంట్ల శ్రీనివాసరావు ఘనంగా స్వాగతం పలికి పథకావిష్కరణ గావించారు. ఈ ప్రత్యేక తనిఖీ బృందంలో బ్రహ్మయ్య, శివన్నారాయణ, నాగేశ్వరరావులు ఉన్నారు.

# పల్లెనిద్రలో ఎస్సై చౌదరి

### – మైత్రిభావంతో ముందుకు సాగండి



**బల్లికురవ, నవంబర్ 9, ప్రభాతవార్త**

ప్రశాంతతకు మారుపేరైన పల్లెసీమలో ప్రజలంతా మైత్రి భావంతో ముందుకు సాగాలని ఎస్సై జీవీ చౌదరి అన్నారు. మండలంలోని వేమవరం గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పల్లెనిద్ర చేశారు. ప్రజలంతా మైత్రి భావంతో ముందుకు సాగిన రోజున ప్రశాంత పల్లె సీమలు పండుగ వాతావరణంతో ఉంటాయన్నారు. స్థానిక తండావాసులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐక్యమత్యంతో ముందుకు కదిలితే సమస్యలు గ్రామం ధరిచేచకుండా పారద్రోల వచ్చున్నారు. ఐక్యమత్యంతో ఎంతో అభివృద్దిని సాధించగలుగుతామని వారికి గుర్తు చేశారు.

## అవార్డు అందుకున్న నలమోతు తిరుపతిరావు




**మార్టూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

చీరాల పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు శనివారం మాలమహానాడు మాల మహాసభ ప్రతినిధులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాల మహాసభ, జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు చేతుల మీదుగా నలమోతు తిరుపతిరావు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు సప్పిడి వెంగళరావు, అంబటి కొండలరావు, వీసీకే పల్నాడు జిల్లా నాయకులు వంజ ముత్తయ్య, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఛైర్మన్‌లకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు





**మార్టూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఛైర్మన్‌గా నియమితులైన తెలుగుదేశం, జనసేన నేతలకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌లు ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదువులకు వన్నె తీసుకురావాలన్నారు. బాపట్ల అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి ఛైర్మన్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయ్‌కుమార్, ఏపీ హ్యాండ్లూమ్ కోఆపరేటీవ్ సొసైటీ ఛైర్మన్ సజ్జా హేమలత, ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమితులైన అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ

### నిర్లక్ష్యానికి గురవుతున్న ఎన్టీఆర్ విగ్రహం

- అప్పుడు అలా..! ఇప్పుడు ఇలా..!
- మళ్లీ గుడ్డ చుట్టారు
- మరి ఆవిష్కరణ ఎప్పుడు చేస్తారో..?



**పెద్దదోర్నాల, నవంబర్ 9, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల పట్టణం నడిబొడ్డున ప్రభుత్వ ఉన్నత పాటశాల ఎదురు శ్రీశైలం రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం నిర్లక్ష్యానికి గురైంది. మూడేళ్ల పైగా ఆవిష్కరణకు నోచుకోక వెలవెలబోతుంది. దేశం నలుమూలల నుండి శ్రీశైల మహాపుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు, రాజకీయ నాయకులు, సందర్శకులు ఎన్టీఆర్ విగ్రహం ఉన్న మార్గంనే శ్రీశైలం వెళ్లేది. దారిలో గుడ్డ చుట్టిన విగ్రహంను చూచి ఏమిటి ఈ పరిస్థితి అని కాసేపు నిలబడి చూసి వెళ్తున్నారు. ఇక్కడ ఒరాజకీయ నాయకులు ఎవరు పట్టించుకోరా అంటూ పెదవివిరిచి వెళ్తున్నారు. నవ్వి పోదురు గాక మాకేటి అంటూ ఇక్కడి కొందరు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి అయితే నువ్వా నేనా అంటూ పోటీ పడుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, రేషన్ డీలర్ల పోస్టులు, బ్రాందీ షాపులు తెచ్చుకోవడంలోనూ, మరియు ఇతర ప్రభుత్వ ఫలాలు పొందడంలోనూ విపరీతంగా పోటీపడి లబ్ధిపొందుకుంటున్నారు కాని, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించుటకు మాత్రం పోటీ పడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గతంలో విగ్రహానికి చుట్టిన గుడ్డ చిరిగిపోయి అయ్యో పాపం అనిపించిన తరుణంలో ఖవెలవెలబోతున్న ఎన్టీఆర్ విగ్రహం.. అభిమానుల ఎదురుచూపులు' అనే శీర్షికతో వార్తలో వార్త ప్రచురితమైంది. వార్తకు స్పందనగా టీడీపీ నాయకులు విగ్రహానికి కొత్తగా పచ్చ గుడ్డను చుట్టి పదిలంగా భద్రపరిచారు. ఏదీ ఏమైనప్పటికి అభిమానుల ఆరాధ్యుడు నవరస నటసార్వభౌముడు, సంఘసంస్కర్త, రాజకీయ దురందరుడు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారా అని దోర్నాల ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## డ్రైనేజీ కాల్వలపై ఉన్న పాత ఇనుమును తొలగించాలి



**రాచర్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్ల బస్టాండు సెంటర్‌లోని ప్రధాన రహదారి డ్రైనేజీ కాలువపై అడ్డుగా ఉన్న పాత ఇనుము సామాగ్రిని అక్కడి నుండి వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే డ్రైనేజీ కాల్వ పూడిపోయిందని దానికి తోడూ వ్యర్థపదార్థాలతో నిండి వర్షపు నీరు మురుగునీరు బయటకు పోయే పరిస్థితి కూడా లేదని ఈ పరిస్థితితోనే ఇబ్బందులు పడుతూ ఉంటే మరలా కొందరు వ్యక్తులు పాత ఇనుము సామాను డ్రైనేజీపై, డ్రైనేజీకి ఇరువైపులా ఉంచి ఇబ్బందికర పరిస్థితి కల్పిస్తున్నారని వారు అన్నారు. డ్రైనేజీ కాలువలు ప్రధాన వీధులు, వ్యర్థ పదార్థాలతో అపరిశుభ్రంగా తయారై మురికి కూపంగా ఉందని దానికి తోడుగా ఇప్పుడు తమ వ్యాపార అభివృద్ధి కొరకు కొందరు వ్యక్తులు డ్రైనేజీ మరియు రోడ్డుకిరువైపులా అనేక వ్యర్థాలను నిల్వ ఉంచుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజ్‌పై నిల్వ ఉంచిన ఎలాంటి సామాగ్రి అయినా వ్యర్థాలైనా తక్షణమే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## రంగస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

### – వైభవంగా స్వామివారి కళ్యాణం



**రాచర్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల సందర్భంగా స్వామివారి దర్శణం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసుకునేందుకు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బద్దెపురి రమేష్ తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఆలయానికి విచ్చేసిన భక్తులకు అందుబాటులో ఉండి అవసరమైన సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈ రమేష్ మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసిన భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే తమకు తెలియజేయాలని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ప్రశాంత దర్శణానికి అవసరమైన ఏర్పాట్లు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక పూజలు మరియు స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో సిబ్బంది సంద్రా రాజేశ్వరరావు, దండు రాంబబు, సంకుల లక్ష్మయ్య భక్తులకు తోడ్పాటు అందించారు. ఆలయంలోని శ్రీకృష్ణ దేవరాయ కాపుబలిజ సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సత్రం నిర్వాహకులు కన్నసాని గోపాల్ రావు, తోట చంద్రయ్యలు తెలిపారు.



## ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను ప్రశ్నిస్తూ ఉంటే నాపై కేసు నమెదు

### – యర్రగొండపాలెం ఎమ్యెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం,నవంబర్ 9,ప్రభాతవార్త**

వైసీపీసానుభూతిపరులపై కూటమి ప్రభుత్వం అక్రమకేసులు బనాయించి సమర్ధించుకుంటుంది.ఎవరైనా హద్దు మీరి మాట్లాడితే ఉపేక్షించాల్సిన అవసరం లేదు ఒక దుర్బుద్ధితో కావలనే కేసులు బనాయించారుఅనే ఉదాహరణ నా పైకేసు నమోదు అవ్వడం అని య ర్రగొండపాలెం ఎమ్యెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను ప్రశ్నిస్తూ ప్రభుత్వం నుండి ప్రజలకు చేరాల్సిన ప్రతి విషయాన్ని ప్రతి పథకాన్ని దళారులకు చేరకుండా ప్రజలకు చేర్చడమే మా ఉద్దేశం అని ఆయన అన్నారు.టిడీపీ అధికారంలోకి వచ్చాక య ర్రగొండపాలెం నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్ లలో నమోదు చేసిన కేసులు ఎన్ని వైసీపీ నాయకులు కార్యకర్తలపై రౌడీ షీట్‌లు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు ఇవిబయటపెట్టమని ఆయన అన్నారు.గతంలో జగన్‌మోహన్‌రెడ్డి పై చంద్రబాబు,లోకేష్ పవన్ అనుచిత వ్యాఖ్యలు చేశారు అప్పుడు ఏమైనా కేసులు నమోదు చేశారా అన్నారు.ఇప్పుడు ఎందుకునా మీద కక్ష్యసాదింపు చర్యలకు పాల్పడుతున్నారు, య ర్రగొండపాలెంలో జరుగుతున్న అక్రమ అవినీతి పై పోరాడుతున్నందుకే నా పై కక్షతో కేసు నమోదు చేయించారు,దీనిపై న్యాయపోరాటం చేస్తాం అన్నారు.కేసులకు భయపడే ప్రసక్తే లేదు ఒక కేసుకి పది తప్పులను లెవనెత్తుతాం,ప్రతి కార్యాలయలల్లో మీరు చేస్తున్న అక్రమాలను అధికారులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగం కు పాల్పడి అధికారులతో చేయిస్తున్న తప్పులను ఎండగడతాం అన్నారు.ఎస్పీ గారిని ఒక్కటే అడుగున్న ఒక్క లోకేష్,చంద్రబాబు,పవన్ కు మాత్రమే విలువ ఉందా ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే పై దుర్మార్గపు ప్రచారం పై మీకు బాధ్యత లేదా ఎవరి మీద కేసులు కట్టారో పత్రికలకు విడుదల చేయండి అని ఆయన అన్నారు.ఎన్ని కేసులు పెట్టిన బెదిరేది లేదని న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,ఒంగోలు మూర్తిరెడ్డి పాల్గొన్నారు.

## బోధిధర్మ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

కార్తీక మాసంలో వన మహోత్సవంలో భాగంగా బోధి ధర్మ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థ వారు పిల్లలందరి చేత హనుమంతునిపాడు మండలం హాజీపురం కొత్త పార్కు దగ్గర మొక్కలను నాటించారు. దీనిలో భాగంగా పిల్లలకు వనాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక నాటికను ప్రదర్శిస్తూ పిల్లలకు అవగాహన కలుగజేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా మొక్కలను నాటారు. వాటికి నీరు పోసి ఆనందంగా గడిపారు. బోధిధర్మ పబ్లిక్ స్కూల్ అధ్యాపక బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించు కోవాల్సిన బాధ్యత సమాజంలో అందరి వ్యక్తులపైన ఉందని తెలియజేశారు.

## ఉమ్మనపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు

**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయ బాలకోటయ్య, కుమ్మరి తిరుపతయ్య, కొదమల తిమోతి, యలనాటి బలరాం, రాయ కోటేశ్వర్, సుమిత్ర, తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వం తీసుకుని టీడీపీ కుటుంబ సభ్యులుగా చేరండి

### – యారవ శ్రీనివాసులు



**పామూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజానీకం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి పార్టీలో కుటుంబ సభ్యులుగా చేరాలని యువపారిశ్రామిక వేత్త, టీడీపీ నాయకుడు యారవ శ్రీనివాసులు కోరారు. మండలంలోని పడమరకట్టకిందపల్లి, కందులవారిపల్లి, దొడ్డవెంకటపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురితో ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాల వల్ల కలుగు ప్రయోజనాల గురించి వివరించారు. రూ.100లు సభ్యత్వం తీసుకుంటేసహజమరణానికి రూ.2లక్షలు, ప్రమాద మరణానికి రూ.5లక్షలు కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. మట్టి ఖర్చుల కింద కుటుంబానికి రూ.10వేలు తక్షణమే అందజేస్తారని తెలిపారు. పార్టీలో సభ్యులుగా చేరడం అదొక హోదాగా పరిగణించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోనే కనిగిరి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం మూడో స్థానంలో నిలిచిందంటే అందుకు ఉగ్ర నరసింహారెడ్డి చొరువ కారణమన్నారు. రాబోవు కాలంలో వైసీపీ భూస్థాపితం కావడం తథ్యమన్నారు. చల్లా శివయ్య, వడిచర్ల శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సయ్యద్ అమీర్‌బాబు



**పామూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

పామూరు పంచాయతీ పరిధిలో బూత్‌ల వారీగా చేపడుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ క్లస్టర్ పరిధి నాయకుల ఆధ్వర్యంలో వేగవంతంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాడు జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ అమీర్ బాబు నేతృత్వంలో కరెంటు ఆఫీసు కాలనీ, మేదర బజార్, వడ్డెపాలెం తదితర ప్రాంతాల్లో ఉధృతంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ప్రజలు ఊవిళ్లూరుతున్నారని అమీర్ బాబు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కొకటిగా నెరవేరుస్తూ ప్రజల అభీష్టం మేరకు పరిపాలన కొనసాగిస్తున్న ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్‌ఛార్జ్ సిద్దాంటం తిరుపతయ్య, సబ్ ఇన్‌ఛార్జ్ కూనం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### – సీపీఎం డిమాండ్



**టంగుటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరు కరపత్రాలను టంగుటూరు లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం టంగుటూరు ఏరియా కమిటీ కన్వీనర్ టి.రాము మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం దుర్మార్గ మన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం లో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని ఆరోపించారు. మన జిల్లాలో వెలుగొండ, సంగమేశ్వరం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వి.మోజేష్, కే.శ్రీనివాసరావు, ఎం.యానాది, టి.పాపారావు, జి.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అనుమతి కల్పించాలి



**నాగులుప్పలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళా క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో దళిత ఉద్యోగుల యునైటెడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అనుమతిని సాధించడంలో ఉన్న ప్రాధాన్యతపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయరాజు గద్దపాటి దళిత క్రైస్తవుల కోసం ఎస్సీ హోదా ఒక అత్యవసరమైన పరిష్కారమని హితవు పలికారు. ఆయన ప్రసంగంలో పలు కీలక అంశాలు వివరించబడ్డాయి. విజయరాజు గద్దపాటి తన ప్రసంగంలో భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన మత స్వేచ్ఛ హక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలోని ప్రతి వ్యక్తికి తమ నమ్మకాల ప్రకారం తమ ఇష్టమొచ్చిన మతాన్ని స్వీకరించుకోవడమనే హక్కు ఉంది. అయితే క్రైస్తవ మతంలోకి మార్చుకున్న దళితులు తమ ఎస్సీ హోదా కోల్పోవడం దారుణమైన వివక్ష అని ఆయన అభిప్రాయపడ్డారు. మత మార్పిడి చేసుకున్నందుకు మౌలిక హక్కులు కోల్పోవడం అసమానతలకు దారితీస్తుందన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారా మేలు పొందాలని ఎంతో మంది ఉద్యోగస్తులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఆర్ఎస్ కే.సెల్వారాజ్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు ఎలక్ట్రిసిటి డీఈ సుధీర్, పాలపర్తి విజేష్ రాజ్, రిటైర్డ్ ఆర్‌ఎస్సై తిమోతి, పాలపర్తి ఆల్బర్ట్, మాథ్యూస్, బీఎస్ సంసన్, గూడూరి రవికుమార్, పాస్టర్ కే.డేవిడ్ రాజు, కే.పెద్దన్న, యేసుదాసు, విజయేంద్ర బహుజన, రాయపాటి జగదీష్, పాలపర్తి మోహన్, పాస్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన విజయ్‌కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు



**నాగులుప్పలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరి అంబేద్కర్‌వాది, రోహిత్ వేముల ఉద్యమ రథసారధి, డాక్టర్ పెద్దపూడి విజయ్‌కుమార్‌కి మాల కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈసీ ఐ స్పెషల్ సమ్మరీ రివిజన్.. ఓటరుకు సదావకాశం



**వేటపాలెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ ఈనెల 9, 10వ తేదీల్లో జరుగుతుంది. మండలంలోని అందరూ బూత్ లెవల్ ఆఫీసర్ వారి వారి పోలింగ్ స్టేషన్ నందు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ క్యాంపెయినింగ్‌లో బీఎల్‌ఓల వద్ద వారి ఓటర్ లిస్టు అందుబాటులో ఉంటుంది. 18 సంవత్సరాలు నిండిన వారికి నూతన ఓటరుగా చేర్చడం, చనిపోయిన, డూప్లికేట్, గ్రామంలో లేని ఓటర్లను గుర్తించి ఓట్లు తొలగించడం, ఓటరు జాబితా నందు ఏమైనా తప్పులు దొర్లిన యెడల సరి చేయించడం లాంటి పనులు బీఎల్‌ఓకి అప్లికేషన్ ఇవ్వడం ద్వారా చేయించవచ్చు. ఈ క్యాంపెయిన్ సందర్భంగా వేటపాలెం తహశీల్దార్ పందిళ్ళపల్లి రామన్నపేట పంచాయతీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. వారి వద్దనున్న ఓటరు జాబితాను, వచ్చిన అప్లికేషన్లను పరిశీలించారు. మండలంలోని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తహశీల్దార్ తెలియజేశారు.

## చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దేవకి

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఒంగోలు వైసీపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాసవి సత్ర సమూదాయ జాతీయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, పీసీపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సీఎస్‌పురం మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, పెద్దిరెడ్డి ఒకేరెడ్డి, కౌన్సిలర్లు దాసరి మురళి, దేవరాజు, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, దద్దాల రాములు, వెంకట స్వామిరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, కొండారెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, మూలే రాజశేఖర్‌రెడ్డి, తమ్మినేని ఉమా శంకర్‌రెడ్డి, మహిళా నాయకులు నాగమణి, భారతి, షకీలా బేగం, సుష్మత తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన



**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు ఐదో సచివాలయంలోని గ్రంధాలయం పోలింగ్ బూత్‌లో బీఎల్ఓ లోకేష్ ముసాయిదా ఓటర్ల జాబితాను శనివారం ప్రదర్శించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లతో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండి దరఖాస్తు స్వీకరిస్తారు, ఓటర్లు వారి పేరు ఓటర్ల జాబితాలో నమోదైనది లేనిది పరిశీలించారు. స్థానికులైన రీటా ఫయాజ్, కారంశెట్టి సుబ్రహ్మణ్యం, ఇతర స్థానికులు ప్రజలు పోలింగ్ బూత్‌కు వచ్చి ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలించుకొని వెళ్లారు. ఓటు నమోదు కోసం దరఖాస్తులను స్వీకరించారు.

## నామినేటెడ్ పదవుల్లో ముస్లింలకు సముచిత స్థానం కల్పించడం హర్షణీయం

### – టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సంధాని రోషన్

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రెండో విడత నామినేటెడ్ పదవుల్లో ముస్లిం మైనార్టీలకు ఉన్నత పదవులు ఇచ్చి సముచిత స్థానం కలిపంచడం హర్షించే విషయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సంధాని రోషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనమండలి మాజీ చైర్మన్, అజాత శత్రువు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షరీఫ్‌కు కేబినెట్‌లో హోదా ఇస్తూ ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ వ్యవహారాల సలహాదారులుగా నియమించారని తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తక్ అహ్మద్ నియమించడం ముస్లిం మైనార్టీలకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా వెనుకబడిన మైనార్టీల ఉన్నతికి కృషి చేసిన షరీఫ్, ముస్తక్ అహ్మద్‌లకు పదవులు ఇవ్వడంకూటమి ప్రభుత్వానికే సాధ్యపడిందన్నారు. దీంతో ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో సాధ్యపడుతుందని తెలిపారు. ముస్లిం మైనార్టీ నేతలకు ఉన్నత పదవులు ఇచ్చిన కూటమి ప్రభుత్వ పాలకులకు ముస్లిం నాయకులు టీడీపీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు గుడిపాటి ఖాదర్, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మైనార్టీ నాయకులు షేక్ అహ్మద్, షేక్ రెహమాన్, షేక్ మస్తాన్ బాబు, షేక్ జిలాని(పులి), షేక్ అహ్మద్, వాజిదా, బాబు, ఖాజా, యాసిన్, మున్నా, రబ్బాని, ముత్తు, ఫిరోజ్(డీలర్), సుభాని, హబీబుల్లా, మన్సూర్, షేక్ ఖాజా(డీలర్), కరాటే యాసిన్, ఇతర ముస్లిం మైనార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## శీలంవారిపల్లెలో ఉచిత వైద్య శిబిరం



**సీఎస్‌పురం, నవంబర్9, ప్రభాతవార్త**

మండలంలోని శీలంవారిపల్లిలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ, వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ రఘుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీవిద్య,విద్యార్థులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలి



**సీఎస్‌పురం, నవంబర్ 9, ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాల్లో నమోదు కావాలని కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైనసీఎస్‌పురంతో పాటు మండలంలోని పెద్దగోగులపల్లెలో పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి స్థానిక తహశీల్దార్ డి.మంజునాథరెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు పక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. అదే విధంగా ఓటర్ల జాబితాలో తప్పులు, బూత్‌ల మార్పు కోసం కూడా ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పోలింగ్ బూత్‌లలో నిర్దేశిత తేదీల్లో బీఎల్‌ఓలు విధిగా ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5గంటల దాకా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. వారి వెంట పీఎస్‌లు వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సత్కారం



**సంతనూతలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

2025 సంవత్సరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఇరుకుల రామకృష్ణ, ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్‌గా పారిశ్రామిక వేత్త శిద్దా సూర్య ప్రకాష్‌రావును హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులో ఒక కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన శిద్దా సూర్యప్రకాష్‌రావును వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, క్లబ్ నాయకులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు వాసవి క్లబ్ సెక్రటరీ చలువాది రాము, జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ చక్కా సుబ్బరాయుడు, వాసవి క్లబ్ సంతనూతలపాడు మాజీ అధ్యక్షులు గ్రంధి బదిరి నారాయణ తదితరులు పాల్గొని నూతన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్‌రావును సత్కరించిన వారిలో ఉన్నారు.


## ఆర్థిక సహాయం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**పుల్లలచెరువు, నవంబర్ 9, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలం, కొమరోలు గ్రామంలో నిన్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయినటువంటి బాధితులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల కోటయ్య, బి.సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, కొమరోలు సర్పంచ్ కొల్లిపాటి శ్రీనివాస్.

## ఘనంగా శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయ వార్షికోత్సవం




**తాళ్లూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవాని సన్నిధిలో ఉన్న శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని శనివారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం అర్చకులు ప్రకాష్‌రావు శర్మ శివునికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## భక్తిశ్రద్ధలతో కోటి సోమవార వేడుకలు




**సీఎస్‌పురం, నవంబర్ 9, ప్రభాతవార్త**

కోటిసోమవారం వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రం రోజు(కోటి సోమవారం) కాగా శివ కేశవుల ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని అయ్యలూరివారిపల్లె ప్రముఖ పురాతన ఆలయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ తిరుమలనాథస్వామి ఆలయంలో అర్చకులు రామ్మూర్తి, శ్రీనివాసులు ఆలయంలోని తిరుమలనాథస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అభిషేకం అనంతరం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అదే విధంగా బైరవకోన నగరేశ్వర, కాలబైరవ ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

కారంచేడు గ్రామంలో ప్రముఖ నిర్మాత నటులు రామానాయుడు ఫంక్షన్ హాల్ నందు రావూరి సురేష్ కుమార్తె ఓణీల వేడుకల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

చీముర్తిలోని నాయిబ్రాహ్మణ బజార్ నందు ఏల్చూరి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. శ్రీనివాసరావు కుటుంబీకులు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సత్కరించారు. తదుపరి ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, టీడీపీ నాయకులు ఎం.చలమయ్య, కే.గంగాధర్‌రావు, రావిపాటి రాంబాబు, యడ్లపల్లి రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము, గ్రామ నాయకులు నరసయ్య, మోమిన్, జాజీ, రఫీ, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ గ్రానైట్ గనిలో భద్రతా తనిఖీలు



**సంతనూతలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**

చీమకుర్తి మండలం ఆర్ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని శనివారం గోల్డెన్ గ్రానైట్ గనిలో భద్రతా తనిఖీలను టీమ్ సభ్యులు నిర్వహించారు. 22వ గనుల భద్రత ముగింపు వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు భద్రతా తనిఖీలు టీమ్‌లు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. గోల్డెన్ గ్రానైట్ గనిలో టీమ్ లీడర్ ఎస్.మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీమ్ సభ్యులు వివిధ విభాగాలను తనిఖీ చేశారు. గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ.గిరిబాబు ఏర్పాట్లును పర్యవేక్షించారు. టీమ్ సభ్యులకు గ్రానైట్ ప్రతినిధులు స్వాగతం పలికారు. సేఫ్టి వీక్ పథకాన్ని ఆవిష్కరించారు. రికార్డులను, సేఫ్టి పరికరాలు, ప్రథమ చికిత్స ఏర్పాట్లును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ.గిరిబాబు, ఫస్ట్ క్లాస్ మేనేజర్ యు.ఫణి కుమార్, సేఫ్టి వీక్ కమిటీ జాయింట్ సెక్రటర్ ఏ.రవికుమార్, టీమ్ సభ్యులు కుమార్ స్వామి, లోకేష్, శ్రీనివాసరావు, నాయబ్ రసూల్, మెకానికల్ ఇన్‌ఛార్జ్ నారాయణరెడ్డి, సెల్వం తదితరులు పాల్గొన్నారు. యాపిల్ గ్రానైట్ గనిలో జరిగిన భద్రత తనిఖీలు కార్యక్రమంలో యాపిల్ గ్రానైట్ ఏజెంట్ శిద్దా పవన్ కుమార్, టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా మారెడ్డి శ్రీనివాసరెడ్డి




**ముండ్లమూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా మారెడ్డి శ్రీనివాసరెడ్డిని ఎంపిక చేశారు. ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థి దశ నుండే నాయకుడిగా ఉండి ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ రైతు సంఘం అధ్యక్షులుగా పని చేసి సీపీఎం పార్టీలో పని చేసి 2004సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆయన సతీమణి రమాదేవి ముండ్లమూరు మండలం జడ్పీటీసీగా గెలుపొందారు. 2014లో టీడీపీలో చేరి రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడిగా పని చేస్తూ శనివారం ప్రకటించిన నామినేటెడ్ పోస్టులలో మారెడ్డికి చోటు దక్కింది. శ్రీనివాసరెడ్డికి పదవి దక్కడంతో పూరిమెట్ల గ్రామంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని రైతులకు పక్షపాతిగా పని చేసి పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## సీపీఎం దర్శి 7వ మహాసభలు జయప్రదం చేయండి

### – ప్రచార సామాగ్రి ఆవిష్కరించిన సీపీఎం నాయకులు



**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**

సీపీఎం దర్శి 7వ మహాసభ ఈనెల 19న దర్శిలో జరుగుతుందని సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. శనివారం సుందరయ్య భవనంలో ప్రచార మెటీరియల్ అయిన కరపత్రాలు, పోస్టర్స్, జెండాలను సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో కేంద్రం, రాష్ట్రంలో వచ్చిన వాగ్దానాలు అమలు చేయడం, ప్రజల పరిస్థితులు, నిత్యవసర ధరల పెరుగుదల దర్శి నియోజకవర్గ అభివృద్ధి వ్యవసాయ ఆర్థిక పరిస్థితులు అంశాలను చర్చించి, నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారని వివరించారు. 2021లో జరిగిన గత సీపీఎం 6వ మహాసభ నుంచి చేసిన పోరాటాలు, ఆదోలనలను సమీక్షించుకుని, రాబోవు కాలంలో జరిపే పోరాటాలకు ప్రజలను సమీకరణ చేయడం, కార్యకర్తల అభివృద్ధి చేయడం, ప్రజా సంఘాల సభ్యత్వం, పెరుగుదల తదితర అంశాలపై తీర్మాణాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉప్పు నారాయణ, కేవీ పిచ్చయ్య, చిట్ల ఆదినారాయణ, సందు వెంకటేశ్వరరావు పాల్గొని ఆవిష్కరించారు.

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కడియాల రమేష్‌బాబు జన్మదిన వేడుకలు



**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**

దర్శిలోని టీడీపీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ నాయకులు, నరసరావుపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు, మాజీ మార్కెటింగ్ యార్డు చైర్మన్ కడియాల రమేష్‌బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, దొనకొండ, కురిచేడు, దర్శి, ముండ్లమూరు,తాళ్లూరు మండలాల టీడీపీ మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10-11Pg5f.qxd:10-11Pg5f.qxd 01/01/01 8:08 AM Page 1



# ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర!



**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాకు కాబోయే కొత్త అధ్యక్షుడిపై మూడోసారి హత్యాయత్నం జరిగిందా అంటే ఔననే సమాధానాలు వస్తున్నాయి. ఇరాన్‌దేశీయులకు సంబంధించి స్థిరాస్తి ప్రాంతంనుంచి ట్రంప్‌పై దాడికి కుట్రజరిగిందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఈ కుట్రలో భాగస్వాములని అధికారులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జులైలోనే ఒకసారి ట్రంప్ చెవిమీదుగా బుల్లెట్ దూసుకువెళ్లింది. ఆ తర్వాత ట్రంప్ గోల్ఫ్‌కోర్టువద్ద మరో హత్యాయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇపుడు ఇరాన్‌ప్రమేయంతో హత్యాయత్నం జరుగుతున్నట్లు అమెరికా పోలీసులు అనుమానిస్తున్నారు. జనవరిలో శ్వేతసౌధంలోనికి వస్తున్న ట్రంప్‌పై తాజాగా మూడోసారి జరిగిందని అంచనా.

గత అక్టోబరు ఏడో తేదీ ట్రంప్ హత్యకు ఈ ఇరాన్ దేశస్తులున్న ప్రాంతంనుంచే హత్య చేయాలని భావించినట్లు తేలింది. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ ఫర్హాద్‌షాకేరి ఈ హత్యలో భాగస్వామి అని తేల్చింది. 51 ఏళ్ల షకేరీ అమెరికా అధికారుల విచారణలో తనకు ట్రంప్‌ను హత్య చేయాలన్న ఉద్దేశ్యం లేదని, ఐఆర్‌జిసి నిర్ణయించిన గడువులోపు చేయాలని అనుకోలేదని వాంగ్మూలం ఇచ్చాడు. అయితే ఇరాన్ ఈ ఆరోపణలు కొట్టివేసింది. జస్టిస్ డిపార్టుమెంట్ మాత్రం ఒక క్రిమినల్ నెట్‌వర్క్ సాయంతో ఇరాన్ ఈ హత్యకు కుట్రపన్నిందని, తన లక్ష్యఛేదనకోసం ఇప్పటికే క్రిమినల్ గ్యాంగులను ఏర్పాటుచేసిందని వారిలో ప్రెసిడెంట్ ఎలక్ట్ ట్రంప్ కూడా ఉన్నారని అటార్నిజనరల్ మెర్రిక్ బి గార్లాండ్ చెప్పారు. ఐఆర్‌జిసిని అమెరికా నిషేధిత జాబితాలో ఉంచింది. ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఎఫ్‌బిఐ డైరెక్టర్‌క్రిష్టఫర్ రే మాట్లాడుతూ ఈ ఆరోపణలను బట్టిచూస్తే ఇరాన్ ఇప్పటికీ అమెరికాపౌరులనే టార్గెట్‌చేసినట్లు తెలుస్తోందని, ఇరాన్‌ను విమర్శించేవారిని లక్ష్యంగా చేసుకుందని అన్నారు. ఇందుకోసం క్రిమినల్స్ నెట్‌వర్క్‌తో ఇరాన్‌చేతులు కలిపిందని అటార్ని జనరల్ ఆరోపించారు. అమెరికా గడ్డపైనే దేశ ప్రముఖులను మట్టుపెట్టే కుట్రలుచేస్తోందని, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌కూడాప్రకటించారు. చిన్నతనంలోనే షకేరి అమెరికాకు వచ్చేసారని, 2008లో మళ్లీ రప్పించారని, దొంగతనంకేసులో అరెస్టు అయ్యాడని తేలింది. ప్రస్తుతం షకేరి ఇరాన్‌లోనే ఉన్నట్లు ప్రాసిక్యూటర్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లోనే ఇద్దరిని కిరాయికి తీసుకున్నాడని, వారిని గతంలో జైలులోనే కలిసినట్లుఅధికారులు చెప్పారు. ఇరాన్ సంతతికి చెందిన అమెరికానివాసిని హత్యచేయాలని నిర్ణయించినట్లు తేలింది. ఇరాన్‌ప్రభుత్వాన్ని ఈ టార్గెట్ వ్యక్తి బహిరంగంగానే విమర్శించినందుకు హత్యచేయాలనే నిర్ణయించినట్లు అమెరికా అధికారులు తేల్చారు.

## కోల్‌కతా వద్ద పట్టాలు తప్పిన సికింద్రాబాద్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**కోల్‌కతా, నవంబరు 9:** సికింద్రాబాద్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. ఈ వీక్లీ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌత్ ఈస్టర్న్‌రైల్వే సిపిఆర్‌ఒ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న నల్పూర్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు మధ్య ట్రాక్ నుంచి వెలుపలి ట్రాక్‌కు మారుతుండగా ప్రమాదవశాత్తు మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వీటిలో రెండు ప్రయాణికుల బోగీలు కాగా ఒక పార్సిల్ వ్యాన్ అని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులను బస్సుల్లో కోల్‌కతాకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు.

## గురుపత్వంత్ సింగ్ పన్ను బెదరించాడు

### వెల్లడించిన మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే

**న్యూఢిల్లీ, నవంబరు 9:** వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ తమను బెదిరించాడని మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే వెల్లడించింది. అతడితో పాటు ఇతర వేర్పాటువాదుల నుంచి తాము బెదిరింపులను ఎదుర్కొన్నట్లు ఆ సంస్థ ఎడిటర్ జితార్థ్ జై భరద్వాజ్ పేర్కొన్నారు. యుఎస్, కెనడాలో కవరేజీ చేసినందుకు తమ ఫొటోలను పన్నూ ఆన్‌లైన్లో ఉంచాడని ఆరోపించారు. తమకు హానీతలపెట్టమని అతడి మద్దతుదారులను ఉసిగొల్పాడంటూ ఆందోళన వ్యక్తం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రెస్‌మీట్‌ను కవర్ చేసిన అనంతరం ఆస్ట్రేలియా టుడే మీడియాసంస్థ కెనడాలో నిషేధం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆ సంస్థ సామాజిక మాధ్యమ హ్యాండిళ్లను, కొన్ని పేజీలను కెనడా స్తంభింపచేసింది. అవరోధాలకు అధైర్యపడకుండా ముఖ్యమైన కథనాలు, గొంతుకలను ప్రజలకు అందించాలనే మాలక్ష్యంపై మేం స్థిరంగాఉన్నాం. మాకు లభించిన మద్దతు స్వేచ్ఛాయుత మీడియా ప్రాముఖ్యతను చెపుతోంది. పారదర్శకత, కచ్చితత్వంతో కూడిన కథనాలను అందించే హక్కుకోసం మేం ప్రయత్నిస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కెనడా చర్యను భారత్ తప్పుపట్టింది.

# క్వెట్టా రైల్వేస్టేషన్‌లో పేలుడు

## 25 మంది మృతి, 46 మందికి గాయాలు



**ఇస్లామాబాద్, నవంబరు 9:** పాకిస్థాన్ రైల్వే స్టేషన్‌లో సంభవించిన భారీపేలుడులో మృతుల సంఖ్య మరింతగాపెరుగుతోంది. క్వెట్టా రైల్వే స్టేషన్ మొత్తం ఇపుడురక్తంతో తడిసి పోయింది. మృతుల సంఖ్య 25కి చేరింది. క్షతగాత్రుల్లో మరికొందరిపరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని అక్కడి అధికారులు తెలిపారు. క్వెట్టా రైల్వేస్టేషన్ సమీపంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి స్టేషన్ పైకప్పు ఎగిరిపడింది. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ప్రయాణీకులు చెల్లాచెదురయిపోయారు. రైల్వేస్టేషన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాంనుంచి పెషావర్‌కు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ పేలుడు జరిగిందని పోలీసులు తెలిపారు. బెలూచ్ లిబరేషన్ ఆర్మీ ఈ పేలుడు జరిపింది తామేనని సమర్థించుకుంది. ఎస్‌ఎస్‌పి ఆపరేషన్స్ ముహ్మద్ బలోచ్ మాట్లాడుతూ ఈపేలుడులో ఇప్పటివరకూ 25 మంది మృతిచెందారని, మరింతగా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది సైనికులే ఉన్నారు. ఆర్మీ లక్ష్యంగాచేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన విధానం బట్టి ఆత్మాహుతి దాడిగా నిర్ధారణకు వచ్చారు. మృతులతోపాటు మరో 46 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో 14 మంది సైనికులున్నారని పోలీసులు తెలిపారు. రైల్వేస్టేషన్ బుకింగ్ ఆఫీస్‌వద్ద ఈ పేలుడు సంభవించింది. పోలీస్ అధికారులు తక్షణమే ఆ ప్రాంతానికిచేరుకుని గాయపడిన వారిని క్వెట్టాకు తరలించారు. వెంటనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి ఆసుపత్రులకు అదనపు సిబ్బందిని పంపించారు. ఇన్‌ఫ్యాంట్రీ స్కూలునుంచివస్తున్న ఆర్మీ సిబ్బంది టార్గెట్‌గా ఈ పేలుడు జరిగిందని ఐజి మౌజ్జమ్ జా అన్సారిచెప్పారు. బెలూచిస్తాన్ సీఎం సర్ఫ్‌రాజ్ బుగ్తి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించి ఈ దాడి అత్యంత హేయకరమని, అమాయక పౌరులను బలిచేస్తున్నారని చెప్పారు. ఇదే తరహాలో మూడునెలల క్రితం దాడుల పరంపర కొనసాగింది. పోలీస్ స్టేషన్లు, హైవేలపై బెలూచిస్తాన్‌లలో జరిగిన దాడుల్లో 73 మంది చనిపోయారు.

## రైలు బోగీలమధ్య నలిగి చనిపోయిన కార్మికుడు

**పాట్నా, నవంబరు 9:** రైలు కోచ్‌లమధ్య నలిగి ఒక రైల్వే కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. బీహార్‌లోని బెగుసరాయ్ లోని బరౌని జంక్షన్‌లో శనివారం ఈఘటన జరిగింది. సోన్‌పూర్ రైల్వే డివిజన్‌పరిధిలోని స్టేషన్‌లోపనిచేస్తున్న అమర్ కుమార్ రావు శనివారం ప్లాట్‌ఫామ్ ఐదుపై విధులు నిర్వర్తిస్తున్నాడు.



ఆ సమయంలో లక్నో బరౌనీ ఎక్స్‌ప్రెస్‌రాగా రైలు కప్లింగ్‌లను తెరిచేం దుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో రైలు అనూహ్యంగా రివర్స్ రావడంతో రెండు కోచ్‌ల మధ్య ఆతడు ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తును ప్రారంభించారు.

## నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి

**కాన్పూర్, నవంబరు 9:** నీట్‌పరీక్షలకు శిక్షణకోసం వచ్చిన మైనర్ యువతిపై టీచర్లే లైంగిక వేధింపులకు పాల్పడిన వైనం వెలుగులోకి వచ్చింది. ఈఘటనకు సంబంధించి కొద్దికాలం క్రితమే ఒక టీచర్‌ను అరెస్టుచేయగా రెండో టీచర్‌ను కూడా అరెస్టుచేసిన పోలీసులు మొత్తం వివరాలు వెల్లడించారు. మరో విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్న దృశ్యాలు సిసిటివి ఫుటేజిలో రావడంతో పోలీసులు వెంటనే వలపన్ని పట్టుకున్నారు. బాధితురాలు ధైర్యంచేసి ఫిర్యాదుచేయడంతో ఇద్దరు టీచర్లు ఇపుడు కటకటాలు లెక్కిస్తున్నారు. నిందితులు ఇద్దరూ కోచింగ్ సెంటర్‌లో శిక్షకులేనని తేలింది. బయాలజీ టీచర్ సాహిల్ సిద్దికీ (32) ఆ విద్యార్థినిని ఇంటికి పార్టీ ఉంది రావాలని ఆహ్వానించాడు. సిద్దికీ ఆమెకు జ్యూస్ ఇచ్చి



తాగించి ఆతర్వాత అత్యాచారంచేసి విడియో చిత్రీకరించాడు. అలాగే మరో కెమిస్ట్రీ టీచర్ 39 ఏళ్ల వ్యక్తి వికాస్ పోర్వాల్‌కూడా అలాగే పార్టీ అని చెప్పి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆసమయానికి విద్యార్థిని మైనర్‌కావడం గమనార్హం. హోలీపండుగరోజున ఆ బాలిక వారి తల్లితండ్రుల వద్దకు వెళితే సిద్దికీ ఫోన్‌చేసి వెనక్కిరావాలని లేదంటే తల్లితండ్రులను లేపేస్తానని బెదిరించాడని బాలిక తెలిపింది. మరో స్టూడెంట్‌పై లైంగిక హింసకు పాల్పడుతున్న దృశ్యాలు వైరల్ కావడంతో సిద్దికి ఘోరాలు బయటపడ్డాయి.

అయితే అరెస్టు అయిన ఆతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. దీనితో ఆ విద్యార్థినికి ధైర్యం వచ్చి పోలీస్ ఫిర్యాదుచేసింది. సిద్దికీ, పోర్వాల్‌లపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేసామని తెలిపారు. ఎసిపి అభిషేక్ పాండే మాట్లాడుతూ నిందితులు విద్యార్థినిని వేరువేరు సందర్భాల్లో అత్యాచారం చేసారని, కాగా ఆమె మైనర్ అయినందున ఆమె వివరాలు చెప్పలేమని, పోక్సో కేసుకూడా నమోదుచేసినట్లు తెలిపారు.

# కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం

## పిస్తోళ్లతో అమాయకులను చంపుతున్న ఉగ్రవాదులు

## 1990 తరహాలో ఉగ్రదాడులకు పాక్ కుయుక్తులు



**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కొత్త తరహా దాడులకు పాల్పడుతూ భద్రతా బలగాలకు సవాల్ విసురుతున్నారు. రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరాక పరిస్థితులు కుదుటపడుతాయని భావించిన భద్రతా బలగాలకు ఉగ్రవాదులు వరుసగా చేస్తున్న దారుణాలు కొత్త సవాళ్లు విసురుతున్నారు. కాశ్మీర్ టైగర్స్ పేరిట కొత్తగా జమ్మూ కాశ్మీర్‌లో పుట్టుకొచ్చిన ఉగ్రవాద సంస్థ ఈ ఘోరాలకు తామే కారణమని చెబుతుండడం గమనార్హం. 1990 దశకంలో ఇదే తరహాలో పాక్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోయలో మారణకాండను సృష్టించి కాశ్మీర్ పండిట్లతో పాటు మైనారిటీ హిందువులను ఊచకోత కోయగా ఆ తరువాత భద్రతా బలగాలు ఉగ్రవాదులపై వరుసదాడులకు పాల్పడి పరిస్థితులను అదుపులోకి తేవడం విదితమే. కొన్నేళ్లుగా కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులను వరుసగా ఏరివేస్తుండడంతో పాటు అనేక మందిని అరెస్టు చేసిన భద్రతా బలగాలు టెర్రరిజంపై పైచేయి సాధించగా కొత్తగా పుట్టుకొచ్చిన హైబ్రీడ్ ఉగ్రవాదం పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. జమ్మూ కాశ్మీర్‌ను తమ దేశంలో విలీనం చేసుకోవాలని 77 ఏళ్లకు పైగా పాక్ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు నేటికీ కొనసాగుతుండడం ఒక ఎత్తయితే ఇందు కోసం ఏటా 20 వేల వేల కోట్ల రూపాయల నిధులను ఉగ్రవాదులకు అందిస్తూ కాశ్మీర్‌లో అమాయకులను, భద్రతా బలగాలను అన్యాయంగా పొట్టనపెట్టుకుంటుండడం మరో దారుణంగా చెప్పాలి. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు దాటిన తరువాత కూడా పాక్ తన వక్రబుద్ధి మార్చుకోలేదు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 ఉండాల్సిందేనంటూ భారత్‌లో వ్యాపార సంబంధాలు రద్దు చేసుకున్న కారణంగా పాక్‌లో చక్కెర, పెట్రోల్ సహా అనేక నిత్యావసర సరుకుల ధరలు మండిపోతుండడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. తమ దేశంలో ఇన్ని సమస్యలు వున్నా కూడా పాక్ కాశ్మీర్‌లో మారణహోమం సృష్టిస్తూనే వుండడం, ఈ విషయంలో చైనా మద్దతు తెలుపుతుండడం మరో విశేషం. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులపై భద్రతా బలగాలు పైచేయి సాధించిన తరువాత కొన్ని నెలలుగా హైబ్రీడ్ పేరిట కొత్త తరహా ఉగ్రవాదం అక్కడ పురుడు పోసు కుంది. ఇదివరకటిలా ఎకె 47, ఎకె 57, ఇన్సాస్ వంటి మారణాయుధాలు కాకుండా పిస్తోళ్ల వంటి చిన్న ఆయుధాలను పార్ట్ టైం ఉగ్రవాదులను ఎంపిక చేసుకుని వారికి అప్పగించి అమాయకులను, వలస జీవులను, స్థానిక పౌర అధికారులను చంపడం లక్ష్యంగా పెటుకున్న పాక్ ఉగ్రవాదులు ఈ క్రమంలో గడచిన మూడు నెలల వ్యవధిలో 50 మందికి పైగా భద్రతా బలగాలు, వలస కార్మికులు, పౌర అధికారులను పొట్టన పెట్టుకుంది. హైబ్రీడ్ టెర్రరిస్టులు అంటే వీరు పోలీసు నిఘాలో కానీ వాంటెడ్ జాబితాలో కానీ వుండరు. సాధారణ పౌరుల్లానే సామాన్య జీవితం గడుపుతారు.

అయితే ఉగ్రవాదులకు సానుభూతిపరులుగా వుంటారు. ఇప్పటి వరకు ఎక్కడా వీరిపేర్లు ఉగ్రవాదుల జాబితాల్లో వుండవు. ఇలాంటి వారిని కాంట్రాక్ట్‌పై నియమించుకుంటున్న ఉగ్రవాద సంస్థలు ఒక్కో హత్యకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇస్తున్నాయి. పార్ట్‌టైం ఉగ్రవాదులు ఒకటి లేదా రెండుసార్లు దాడులకు పాల్పడి తమ టార్గెట్ పూర్తి చేసిన తరువాత మళ్లీ సామాన్యుల్లా ప్రజల్లో కలిసిపోతున్నారని భద్రతా బలగాలకు సమాచారం అందింది. 1990లో కాశ్మీర్‌లోయలో మారణకాండ సృష్టించిన తరహాలోనే మరోసారి అక్కడ అమాయకులను చంపాలని పాక్ ఉగ్రవాద సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయని భద్రతా బలగాలకు సమాచారం అందింది. అటువంటి దారుణ పరిస్థితులను మరోసారి పునరావృత్తం చేసి కాశ్మీర్ లోయలో కేవలం పాక్ సానుభూతిపరులు తప్ప ఇతరులు లేకుండా చేయాలన్నది పాక్ లక్ష్యంగా కనిపిస్తోందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. తాజా ఘటనల నేథ్యంలో ఉగ్రవాద సానుభూతిపరులపై భద్రతా బలగాలు దృష్టి సారించాయి. ఇప్పటికే వెయ్యి మందికి పైగా సానుభూతిపరులను అదుపులోకి తీసుకుని విచారించసాగాయి

**ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా పిస్తోళ్లు, చిన్న ఆయుధాలు**

కాగా కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిస్టులకు కావాల్సిన పిస్తోళ్లు, చిన్నపాటి ఆయుధాలను పాక్ ఉగ్రవాద సంస్థలు ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా జారవిడుస్తున్నట్లు భద్రతా బలగాలు పసిగట్టాయి. ఈ వ్యవహారం రాత్రి వేళల్లో సాగుతుందని కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. భూమార్గంలో ఉగ్రవాదులకు ఆయుధాలను అందించడం కష్టంగా మారడంతోనే డ్రోన్ల ద్వారా ఉగ్రవాద సంస్థలు ఆయుధాలను జార విడుస్తున్నాయని తేలింది. గడచిన కొద్ది రోజులుగా కాశ్మీర్ లోయలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఉగ్రవాదుల వద్ద భారీ సంఖ్యలో పిస్తోళ్లతో పాటు చిన్నపాటి గ్రేనేడ్లు లభించాయి.



## ట్రంప్‌కు ఉక్రెయిన్ అధ్యక్షుని ఫోన్‌కాల్

### అక్కడే మస్క్‌తో కూడా మాట్లాడిన జెలెన్‌స్కీన

**న్యూయార్క్, నవంబరు 9:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ నేత మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజయం వెనక అపర కుబేరుడు ఎలాన్‌మస్క్ పాత్ర ఎంతో ఉంది. ట్రంప్‌ప్రచారానికి భారీ విరాళాలివ్వడమేకాక ర్యాలీల్లోకూడా పాల్గొని ఓటర్లను చైతన్య పరిచాడు. ఈ క్రమంలోనే ట్రంప్ కార్యవర్గంలో మస్క్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు బలంగా మరో వార్త బయటికి వచ్చింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా ఆకాల్‌లో మస్క్ కూడా చేరినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో ఎలాన్ మస్క్ ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలో ఆయనతో కలిసే ఉన్నారు. ఆ సమయంలో ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఫోన్‌చేసి అభినందించారు. ఇద్దరూ మాట్లాడుతుండగా ట్రంప్ మధ్యలో ఫోన్‌ను ఎలాన్ మస్క్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. జెలెన్‌స్కీతో మాట్లాడమని స్పేస్ ఎక్స్ అధినేతను కోరినట్లు సమాచారం. దీనితో మస్క్ కూడా జెలెన్‌స్కీతో కొంతసేపు మాట్లాడినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. ఉక్రెయిన్‌లో స్టార్‌లింక్ సేవలు కొనసాగిస్తానని మస్క్ జెలెన్‌స్కీకి చెప్పినట్లు తెలుస్తోంది. సుమారు అరంగటపాటు ఈ ముగ్గురు మాట్లాడుకున్నారని వార్తలు వచ్చాయి.

ఉక్రెయిన్‌కు అండగా ఉంటానని ట్రంప్ ఈసందర్భంగా హామీ ఇచ్చినట్లుకూడా వార్తలువచ్చాయి. ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ యుద్ధాలను ప్రస్తావిస్తూ తాను యుద్ధాలను ప్రారంభించనని కానీ వాటిని ముగించేందుకు సాయంచేస్తా అని అన్నారు. అంతకుముందు రష్యా ఉక్రెయిన్ సంఘర్షణలనుంచి ఆయన పలుపర్యాయాలు స్పందించారు. తాను అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే ఉద్రిక్తతలు ముగిస్తానన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో జెలెన్‌స్కీ న్యూయార్క్ పర్యటన సందర్భంగా ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే.

## ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదరింపులు



**న్యూఢిల్లీ, నవంబరు 9:** బీహార్‌లోని పూర్ణియా స్వతంత్ర ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ మరోసారి బెదిరింపులు వచ్చాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఎంపీని చంపేందుకు ఇప్పటికే ఆరుగురు వ్యక్తులను పురమాయించామని, ఇదిగో ఈ తుపాకీతోనే అంతంచేస్తామంటూ బెదిరించినట్లు యాదవ్ చెప్పాడు. ఈమేరకు పప్పుయాదవ్ పర్సనల్ సెక్రటరీ మహ్మద్ సిద్ధిఖ్ ఆలమ్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తి వాట్సాప్ సందేశం పంపించాడు. టర్కీలో తయారైన ఒక పిస్తోల్ ఫోటోను కూడా షేర్‌చేసాడు. ఎంపీని ఈ రైఫిల్‌తోనే చంపుతారని అందులో పేర్కొన్నాడు. దీనితో ఆయన ఢిల్లీలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. ఈనెల ఏడో తేదీ ఉదయం 2.25 నుంచి 9.49 గంటలమధ్య ఈ సందేశాలు వచ్చినట్లు తెలిపారు. గతంలోకూడా పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. గతనెల 28న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఎంపిచెప్పారు. చాలాసార్లు ఇలాగే కాల్స్ వచ్చాయన్నారు. అయితే ఆ కాల్స్‌చేసిన వ్యక్తిని ఢిల్లీకి చెందిన మహేశ్‌పాండేగా గుర్తించి ఆతడిని ఈనెల రెండోతేదీనే అరెస్టుచేసారు. అయినా కూడా మళ్లీ పప్పుయాదవ్‌కు బెదిరింపు కాల్స్‌రావడం గమనార్హం.

## జార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసింది

### సిఎం హేమంత్ సోరెన్



**రాంచీ, నవంబరు 9:** ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపిలను వేటాడటంలో బిజెపి దిట్ట అని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అన్నారు. అలా చేసి ఆ పార్టీ అనేక ప్రభుత్వాలను పడగొట్టిందని ఆరోపించారు. బీహార్ సిఎం నితీష్‌కుమార్‌ను ఎన్డీఎలో చేర్చుకోవడం దానికి ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రాలపై జిఎస్టీ విధించి వారికి ఆదాయ వనరులు లేకుండా చేసి పేద రాష్ట్రాల నడ్డి విరిచిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి బిజెపి పలు ప్రయత్నాలు చేసిందని, అవి బెడిసికొట్టడంతో తనపై కుట్రపని జైలుకు పంపించిందని సోరెన్ ఆరోపించారు. బిజెపి చేసే విభజన రాజకీయాలు రాష్ట్ర ప్రగతిని ఆపలేవని అన్నారు. హిందూ, ముస్లిం పోలరైజేషన్, మత విద్వేషాలు, విభజన రాజకీయాలు మినహా బిజెపికి మరో అజెండా లేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి పదేపదే లేఖలు రాసినా కేంద్రం నుంచి రావాల్సిన రూ.1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలు చెల్లించలేదని, వాటినిఎలా పొందాలో తమకు తెలుసని ఆయన పేర్కొన్నారు. మణిపూర్‌లో కంటే ఝార్ఖండ్‌లో గిరిజనుల పరిస్థితి దారుణంగా ఉందని ప్రధాని చెప్పే మాటలే వారి కుట్రపూరిత ఆలోచనలను తెలియజేస్తున్నాయన్నారు. తమ డబుల్ ఇంజిన్ రాష్ట్రంలో ఏం జరుగుతోందో కూడా ప్రధాని గమనించడంలేదని విమర్శించారు. ఒక గిరిజన సిఎం ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఉండటాన్ని బిజెపి జీర్ణించుకోలేకపోతోందని సోరెన్‌మండిపడ్డారు. రాష్ట్రంలో నెలలతరబడి ఎన్నికల ప్రచారాలు చేస్తున్న సిఎంలు వారి రాష్ట్రాల పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఝార్ఖండ్‌లో చొరబాటుదారుల గురించి మాట్లాడే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ సొంత పార్టీ నేతలు చేసే అవినీతిని, అక్రమాలను ఎందుకు విస్మరిస్తున్నారని సోరెన్ ప్రశ్నించారు. వ్యాపారుల పార్టీగా పేరుపొందిన బిజెపి సిబిఐ, ఇడి వంటి కేంద్ర ఏజెన్సీలను నియంత్రిస్తోందని మండిపడ్డారు.

## జార్ఖండ్ సిఎం సహాయకుడి ఇంట్లో ఆదాయపన్ను శాఖ సోదాలు!




**రాంచీ, నవంబర్ 9:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి, జెఎంఎంనేత హేమంత్ సోరెన్ సహాయకుడు సునీల్ శ్రీవాత్సవ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించింది. రాంచీ, జంషెడ్‌పూర్‌లలో జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెల 13, 20వ తేదీల్లో రెండు దశల్లో ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడి కూటమికి బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేకు మధ్య రాజకీయంగా వాడి వేడి వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో సిఎం సన్నిహితుడి ఇంట్లో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కొద్దినెలల క్రితం సోరెన్ జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. జైలుకు వెళ్లడానికి ముందు ఆయన సిఎం పదవికి రాజీనామా చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ ఆ బాధ్యతలు స్వీకరించారు. మరోసారి అధికారాన్ని దక్కించుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# విసిఐ అనుమతి రాకపోతే 70 మంది పశు వైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం



**గరివిడి, (విజయనగరం), నవంబర్ 9 ప్రభాతవార్త :** గరివిడి పశువైద్యకళాశాల 2020 బ్యాచ్‌కి చెందిన 70 మంది పశువైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కళాశాలకు చెందిన 2021,2022 రెండేళ్ళకే వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) అనుమతులు మంజూరు చేసింది. మిగతా మూడేళ్ళకే అనుమతులు విసిఐ నుంచి రాకపోయినా కళాశాలలో మిగతా మూడేళ్ళ పశువైద్య విద్య ఇక్కడ మొదటి బ్యాచ్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందుకు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (తిరుపతి) అధికారులు అనుమతులు రాక పోతాయా అన్న మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మిన్న కుండి పోయారు. గరివిడి పశువైద్య కళాశాలలో తరగు తులు నిర్వాహణకు పూర్తి స్థాయిలో భవన నిర్మాణాలు జరగలేదు. 34 మంది ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కేవలం 18 మంది అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో గత నాలుగేళ్ళుగా బోధన సాగు తోంది. ఆ 18 మంది అసోసి యేట్, అసిస్టెంట్ పొప్రెషర్లుతో గత నాలుగేళ్ళుగా బోన సాగుతోంది. ఆ 18 మందిలో ఏడుగురు కాంట్రాక్టు బేసిక్ బోదకులు, మరో నలుగురు పశు పరిశోధనా అధికారులతో బోదన సాగుతోంది. అలాగే పశువైద్య విద్యార్థులకు సరైన ల్యాబ్ కూడా లేదు. భవనాలు లేవు, ప్రొఫెసర్లు లేరు. ఈ స్థితిలో నడుస్తున్న కళాశాలకు ఈ నెల 12,13,14 తేదీల్లో న్యూ ఢిల్లీ నుంచి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి పశు వైద్య కళాశాల సందర్శించనుంది. విసిఐ సందర్శన నేపథ్యంలో అసౌకర్యాలు, బోదకులు లేమి, అసంపూర్తి భవన నిర్మాణాలు కారణం చూపుతో అనుమతులు మంజూరు చేయకపోతే 2025 ఏప్రిల్‌లో ఐదేళ్ళు పూర్తి చదువు పూర్తి చేసుకున్న 70 మంది మొదటి బ్యాచ్ విద్యార్థులు పరిస్థితి అగమ్యగోచరంగా మారే అవకాశం ఉంటుంది. వారు సర్టిఫికేట్‌లు చెల్లుబాటుపై సందిగ్ధత ఏర్పడుతుంది. అప్రూవల్ ఆగిపోతుందేమోనని అఘమేఘాల మీద శ్రీ వెకంటేశ్వర పశువైద్య కళాశాల రిజిస్ట్రార్ తిరుపతి విశ్వవిద్యాలయం నుంచి 26 మంది ప్రొఫెసర్‌లను గరివిడి పశువైద్య కళాశాలకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థితిలో ఈ నెల 12న గరివిడి కళాశాలకు రానున్న వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి కళాశాలకు అనుమతులు మంజూరు చేస్తారా, లేదా అనేది అనుమానంగా మారింది. ఇప్పటికి పశువైద్య విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు గరివిడి పశువైద్య కళాశాల తరగతుల భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తూ రెండు రోజుల్లో భవనాలు అందుబాటులోకి తేవాలని కోరుతున్నట్లు సమాచారం.

# విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

## - న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించిన సిఎం
## - కూచిపూడి థీమ్ తో టెర్మినల్ డిజైన్లు ఉండాలని సూచన

**విజయవాడ,నవంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్ తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న డిజైన్లు అంత ఆకర్షణీయంగా లేవని...నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలని సిఎం సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బిసి జనార్థన్ రెడ్డి, పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరును, ప్రోగ్రెస్ ను వివరించారు. రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించారు.

ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ.85 కోట్లతో నిర్మిస్తున్న ఎటిసి టవర్ పనులు 52 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్చాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించాలని సిఎం అన్నారు. మన సంస్కృతి ప్రతిభింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండాలని సిఎం సూచించారు. మన హస్తకళల ప్రతి రూపాలు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5 చోట్ల ఎయిర్ స్ట్రిప్ లు అందబాటులోకి తేవాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం పౌర విమాన యాన శాఖ అధికారులకు తెలిపారు.

మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతో పాటు అనంతపురం తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామని సిఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సిఎం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.

# అనంత నుంచి రెండు నామినేటెడ్ పోస్టులు

## - ఆర్టీసి రీజనల్ చైర్మన్‌గా పూల నాగరాజు - అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్



**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు పదవులు దక్కాయి. అందులో ఒకటి జనసేనకు కాగా.. మరొకటి తెలుగుదేశం పార్టీకి దక్కింది. రాష్ట్రంలో రెండవ జాబితాలో బిజెపి వారికి ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కలేదు. అందులో అనంతపురం జిల్లాకు కూడా దక్కలేదని చెప్పవచ్చు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు దక్కినా శ్రీ సత్యసాయి జిల్లాకు ఒక్క పోస్టు కూడా దక్కలేదు అని చెప్పవచ్చు. అయితే ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుమెంబర్‌గా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు అవకాశం దక్కింది. శ్రీ సత్యసాయి జిల్లాకు ఈ విధంగా ప్రాధాన్యత ఇచ్చినట్లు అయ్యింది. అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షునిగా పని చేసిన టీసి వరుణ్‌కు అహుడా చైర్మన్‌గా అవకాశం కల్పించారు. టిసి వరుణ్ కుటుంబం జనసేన తరుపున, ప్రజా రాజ్యం తరపున ఎన్నికల బరిలో నుంచి పవన్‌కళ్యాణ్ కుటుంబానికి అండగా ఉంటూ వచ్చింది. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి టిసి వరుణ్ కుటుంబం నష్టపోయింది. వైసీపీ హయాంలో బలిజ సామాజిక వర్గానికిచెందిన మహాలక్ష్మి శ్రీనివాస్‌కు అహుడా చైర్మన్ పోస్టు రాగ అదే సామాజిక వర్గానికి చెందిన టిసి వరుణ్‌కు ఇప్పుడు అహుడా చైర్మన్ పోస్ట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ నుంచి పలువురు టిడిపి, జనసేన, బిజెపి నేతలు నామినేటెడ్ పోస్టులు ఆశించి తీవ్ర నిరాశకు గురవుతున్న వారు కూడా ఉన్నారు. తమకు గుర్తించలేదని ఆందోళనకు గురవుతున్నారు. అనంతపురం మాజీ జడ్పి చైర్మన్ పూల నా గరాజుకు అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. గుమ్మఘట్ట జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పని చేసిన పూల నాగరాజుకు ప్రస్తుతం కార్పోరేషన్ పదవి దక్కడం విశేషం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పోస్టులో రాయదుర్గం చెందిన మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డికి కార్పోరేషన్ పదవి లభించింది. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గంలో ఇద్దరికీ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు లభించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో గత ఎన్నికల్లో అంతర్గతంగా విబేదిస్తూ వచ్చిన దీపక్‌రెడ్డి, పూలనాగరాజుకు నామినేటెడ్ పోస్టులు లభించడం గమనించ దగ్గ విషయం. టిడిపి యువనేత, మంత్రి నారాలోకేస్, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు.

# లా అండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసిన ప్రభుత్వం

## - హామీలను ప్రశ్నిస్తే గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారు
## - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న అనంత

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి నేతలు లాండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసి హామీలను ప్రశ్నించే వారి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అనంతపురంజిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులును శనివారం అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంలతోపాటు నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి నేతలు అత్యంత జిగుస్సాకరంగా వైసీపీ నేతలు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పైన, వారి కుటుంబాలపైన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిఎస్పీలను కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేస్తుండటమే కాకుండా వారి కుటుంబీకులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. లాండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ దానిని వదిలేసి కేవలం వైసీపీని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి పనితీరును ప్రశ్నిస్తూ పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారన్నారు. పాలనా వైఫల్యాలను పవన్ కళ్యాణ్ ఆరోపణలను డైవర్ట్ చేసేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలను ప్రశ్నిస్తే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి సారించాలని, మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నివారించాలని ఆయన సూచించారు. పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని కూటమి నేతలు కక్షసాధింపులకు పాల్పడితే ఎందాకైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, సీనియర్ నేతలు నార్పల సత్యనారాయణరెడ్డి, ఫయాజ్, కార్పోరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు రాధకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

>> రమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి. జాబితాను అనుసరించి రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహమ్మద్ షరీఫ్ (క్యాబినెట్ ర్యాంక్) , శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - కుడిపూడి సత్తిబాబు. రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ - క్యాబినెట్ ర్యాంక్)గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - మాల సురేంద్రకొప్ప వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - పీవీజీ కుమార్,కళింగ సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - రోణంకి కృష్ణంనాయుడు ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్‌గా జీవీ రెడ్డి. బోయ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ - కప్పట్రాళ్ల సుశీలమ్మ,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - పట్టాభి ఫారెస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ - సుజయ కృష్ణ రంగారావు రజక అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి ( అడ్వోకేట్ - బీజేపీ )నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.సదాశివ.తూర్పు కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్: పాలవలస యశస్వి (శ్రీకాకుళం-జనసేన )కురుబ కురుమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌దేవేంద్రప్ప. మహిళా కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ - కావలి గ్రీష్మఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ - ఆనం వెంకట రమణారెడ్డిఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - సి ఆర్ రాజన్ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన) ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - వీరంకి వెంకట గురుమూర్తి ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - గండి బాబ్జిఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ - నీలాయపాలెం విజయకుమార్ ఏపీ కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్ - తేజస్వి పొడపాటి,ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఛైర్మన్ - మన్నవ మోహన్ కృష్ణ, ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి,ఏపీ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - దేగల ప్రభాకర్,ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ - కేకే చౌదరి,ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ) ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - ప్రగడ నాగేశ్వర రావు ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డిఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ - రఘురామ రాజు గొట్టిముక్క ల ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ - రావి వెంకటేశ్వర రావు ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ) ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృ ష్ణ ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలా దఅనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టిసి . వరుణ్ (జనసేన ) అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు,బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు,చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి (జనసేన), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( బీజేపీ ),నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బొడ్డు వెంకటరమణ చౌదరి శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ (జనసేన ),విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్,ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్,ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి.

రాకేష్,ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ),ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లిసుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన) ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి,ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన )ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్‌లు నియమితులయ్యారు.

# గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ :ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్

# ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలి : జోనల్ అధ్యక్షుడు వసీం బేగ్

## ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలన్న వైనం

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 9,ప్రభాతవార్త** ఎన్‌ఫోర్స్ మెంట్‌కు ప్రత్యేక టీంలు ఏర్పడాలని, ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలని రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం గవర్నర్‌పేట లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో కొన్ని సార్లు ప్రైవేటు కేసులను కూడ ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిటీ డెవలప్‌మెంట్‌తో ప్రధాన పాత్ర వహించేది ప్రణాళికా విభాగమేనని, ఇచ్ఛాపురం నుండి చిత్తూరు వరకు రోడ్లు వెడల్పు చేసేది ప్రణాళికా విభాగమేనన్నారు. భవన యజమానులకు నష్టపరిహారం కింద టిడిఆర్ బాండ్లను అందిస్తామని,నగరాభివృద్ధి అనేది ప్రణాళికా విభాగం పనేనన్నారు.

సంఘం ఉద్యోగులందరికీ భరోసాని ఇస్తుందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కేసులు,డీపీఎంఎస్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రాష్ట్రంలో ప్రణాళికా విభాగం మరింత సమర్ధవంతంగా పనిచేయాలని, సమస్య లెదురైనా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోహన్‌బాబు, ట్రెజరర్ కృష్ణ,రాజ్యలక్ష్మి,ఏపీఓ పి.నాయుడు, సిఆర్డీఏ టీపీఓ శైలజ,సంజీవ్ రత్నకుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీ అభివృద్ధికి ఆరుమాసాలు

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుకు సిఎం చర్యలు
## రూ.4500 కోట్లకు లెక్క చూపని జగన్
## మంత్రి కొలుసు పార్థసారథి

**చంద్రగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త:** తొండవాడ హౌసింగ్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఆరుమాసాలలో మరోసారి వస్తానని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చంద్రగిరి, మండలం, తొండవాడ పంచాయతీలో చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, పూతలపట్టు ఎంఎల్ఏ మురళితో కలసి హౌసింగ్ కాలనీని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో కేంద్రం హౌసింగ్ కాలనీ కోసం ఇచ్చిన రూ.19 వేల కోట్లలో రూ.4500 కోట్లు ఏమయ్యాయో దేనికి ఖర్చు చేశారో లెక్కచూపలేదని దుయ్యబట్టారు. రూ.10.5 లక్షల కోట్లు అప్పుల భారాన్ని ప్రజల నెత్తిన పెట్టారని ధ్వజమెత్తారు. జగన్ బాధ్యతారాహిత్య పాలనతో రాష్ట్రం అస్తవ్యస్థమయ్యిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు గతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళు సైతం 70 పూర్తయినప్పటికీ జగన్ వాటిని 100 శాతం పూర్తిచేసి లబ్దిదారులకు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. తిరుపతిలోని ఆటో డ్రైవర్లు, నిరుపేద కూలీలు, తోపుడు బండ్లు వాల్లకు 30 కిలోమీటర్లు దూరంలో ఇళ్ళ స్థలాలు కేటాయించడం పట్ల భూసేకరణలో అవకతవకలపై అనుమానాలు వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో సిఎం చంద్రబాబు,



డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక పరిపుష్టి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు మెగా కంపెనీలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి ఆర్అండ్‌బి గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దేందుకు సిఎం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులను సైతం దారిమళ్ళించినట్లు ఆరోపించారు. ఈ నేపధ్యంలో డిప్యూటీ సిఎం రూ.3 వేల కోట్లతో ప్రతి పంచాయతీలో రూ.30 నుండి 40 లక్షలతో సిసి రోడ్లు నిర్మించతలపెట్టినట్లు తెలిపారు. చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నానిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసినప్పటికీ చంద్రబాబును వదలిపెట్టలేదన్నారు.

# ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## నేటికి స్పష్టత లేని జాబ్ చార్ట్, సర్వీస్ నిబంధనలు

## :గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య

**సచివాలయం.నవంబర్ 9. ప్రభాతవార్త.** గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులందరు ఐక్యంగా కలిసి నడవాలని, ప్రతి సచివాలయ ఉద్యోగి ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థలో భాగస్వామ్యం కావాలని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య కోరారు. శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ రెవిన్యూ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని, ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో 2019 మరియు 2020లలో సుమారు 1,34,000 మందిని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులుగా రెండు దఫాలుగా ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు. కానీ వారి ప్రొబేషన్ డిక్లేర్ కూడా సరైన సమయంలో జరగలేదన్నారు. దీంతో ఉద్యోగులు సర్వీస్ పరంగా మరియు ఆర్థికంగా నష్టపోయారన్నారు. కనీసం జాబ్‌చార్ట్ గానీ, సర్వీస్ నిబంధనలు గానీ. పదోన్నతుల ప్రక్రియ ఎలా చేయాలో స్పష్టంగా తెలపకపోవటంతో ఉద్యోగులందరు అయోమయంలో ఉన్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ పెద్దలను, ఉన్నాతాధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి పరిష్కారం చేయలేదన్నారు. కావున గత ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తూ, నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు.

సచివాలయ ఉద్యోగులను వారి వారి మాతృ శాఖలలో విలీనం చేసి వారి సేవలన వినియోగించుకోవాలని కోరారు.

10-11P□g7exHMNWJQE.qxd:10-11P□g7exHMNWJQE.qxd 01/01/01 8:57 AM Page 1



# రాష్ట్రంలో హిట్లర్, గడాఫీల సంయుక్త పాలన : రోజా



**నగరి, నవంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో హిట్లర్, గడాఫీల సంయుక్త పాలన జరుగుతోందని, మూడు సింహాలను గౌరవించి పని చేయాల్సిన పోలీసులు మూడు పార్టీలకు పని చేస్తున్నారని మాజీ మంత్రి రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టి వేధించడంపై శనివారం తన నివాసంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాకు చెందిన పెద్దరెడ్డి సుధారాణి అనే మహిళలను భర్త పిల్లలతో ఉండగా ఐదురోజుల క్రితం హైదరాబాద్‌లో కిడ్నాప్ చేసి శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదన్నారు. ఆమెను చిలకలూరి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి రెండు రోజులు హింసించి, ఒంగోలు డీఎస్పీ ఆఫీసులో రెండు రోజులుగా హింసించి ఆ తరువాత గుంటూరు తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచారంటే ఆ అధికారం వారికి ఎవరిచ్చారన్నారు. నానా బూతులు మాట్లాడారని, వాతలు తేలేలా ఎలా కొట్టారో ఆమె జడ్జికి చూపించడం పోలీసుల అరాచకానికి సాక్ష్యమన్నారు. నేడు సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి ఫెయిల్ అయ్యారన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వారిని హింసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడడం పక్కన పెట్టి తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ఎక్కడో నిజామాబాద్‌లో పోస్టు చేస్తే నగరి నియోజకవర్గంలోని వారిని బెదిరించి విజయవాడకు రమ్మనడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీలో ఉన్న మహిళలను నీచంగా మాట్లాడితేనే కేసులా, వైసీపీలోని మహిళలపై పోస్టింగ్‌లు పెడితే కేసులు లేవా..? వారు మాత్రమే మహిళలా వారు మహిళలు కాదా అని ప్రశ్నించారు. నా తల్లి 5 కోట్లు ఇచ్చి లోకేష్ సోషల్ మీడియాలో అవమానించారు కబర్దార్ లోకేష్ అన్న ఆయన మాటలు నేడు ఏమైందన్నారు. ఏబీఎన్, టీవీ5 ఛానెళ్లు నా తల్లిని ఘోరంగా అవమానించారు. దాని బ్యాన్ చేయండని ట్విట్టర్‌లోపోస్టుటు పెట్టిన పవన్‌కల్యాణ్ నేడు ఎందుకు ఆ పని చేయడం లేదన్నారు. అలాగే హోంమంత్రి ఇంటికి సమీపంలో కేజీహెచ్ కొండ మీద గంజాయి సాగు జరుగుతుంటే రెడ్‌హేండడ్‌గాపోలీసులు పట్టుకున్నారని, దీనికి ఆమె రాజీనామా చేయాలన్నారు. 4నెలలుగా సాగు చేస్తుంటే ఏం చేస్తున్నారన్నారు. మొన్నటికి మొన్న డీఎస్పీ కుప్పంలో ప్రెస్‌మీట్‌లో 84 ఎకరాలు గంజాయి సాగు చేస్తున్నారని, ఎండబెట్టిన గంజాయి ఎంత ఉందని చెబుతుంటే పాలకులు ఎవరూ సిగ్గుపడడం లేదన్నారు. వంద రోజుల్లో గంజాయి లేకుండా చేస్తామన్న హామీ ఏమైందని, మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమకేసులు పక్కన పెట్టి ఆడ పిల్లలకు రక్షణ ఇవ్వాలని, హామీలు నెరవేర్చాలని హితవు పలికారు.

# ముక్కంటీశుని ఆలయం శివనామస్మరణతో పునీతం

## అభయ వెంకటేశ్వరునికి అలంకారాలు: శనీశ్వరునికి అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఉదయం నుంచి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆలయంలో పర్యవేక్షిస్తూ రూ.200ల టిక్కెట్లు (ప్రత్యేక దర్శన టిక్కెట్లు) కొనుగోలు చేసిన భక్తుల్ని కూడా జనరల్ క్యూలైన్లో పంపటంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.అయితే దళారులకు చెక్‌పెట్టటానికి ఆయన సమీక్షిస్తున్నారు.ఆయనే ఓ సామాన్యభక్తునిలా పరిశీలిస్తున్నారు అంతేకాక శనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద , అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులుమిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేసారు.శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 20వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# టెట్-2కి రెండో రోజు 6113 దరఖాస్తులు

### ఇప్పటి వరకు 6,888 దరఖాస్తులు

### కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)–2024 రెండో విడతకి దరఖాస్తులన ప్రక్రియ కొనసాగుతోంది. రెండో రోజు ఏకంగా 6113 మంది దరఖాస్తు చేశారు. శుక్రవారం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా రెండో రోజు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొదటి రోజు 775 దరఖాస్తులు రాగా రెండోరోజు 6113 దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఇప్పటి వరకు 6888 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇకపై ప్రతి ఏడాది రెండుసార్లు టెట్‌ను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే ఈ ఏడాది టెట్–2024–1ను విజయవంతంగా పూర్తి చేసి.. ఆ తరువాత డీఎస్సీ నియామకాలను సైతం పూర్తి చేశారు. ఇప్పుడు టీజీ టెట్–2024–2 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. టెట్–2కి మొదటి రోజు 1227 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 775 మంది తమదరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. పేపర్–1కి 305 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 214 మంది దరకాస్తు చేశారు. ఇక పేపర్–2కి సంబంధించి 678 మంది ఫీజు చెల్లిస్తే 431 మంది దరఖాస్తు చేశారు. రెండింటికి మొదటి రోజు 244 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 130 మంది దరఖాస్తు చేశారు.

# మూలవిరాట్టుకు అభిషేకాలు కరువు! నిన్న కుంభాభిషేకం: నేడు అంధకారం: మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల బాధ్యతారాహిత్యంతో ధార్మిక కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. శుక్రవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మల ఆలయానికి కుంబాభిషేకం నిర్వహించిన అధికారులు శనివారం అమ్మవారి మూల విరాట్టుకు కనీసం అభిషేకం చేయలేదని ధ్వజమెత్తారు. ఇదేమి తీరు అని ప్రశ్నించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలు, గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధికి తాను చైర్మెన్‌గా ఉన్నపుడు 16 ఆలయాలనుజీర్ణోద్ధారణ గావించి కుంబాభిషేకాలు నిర్వహించామన్నారు. ఈనేపథ్యంలోనే ఏడుగంగమ్మల ఆలయానికి సంబంధించి కొత్త ఆలయ నిర్మాణానికి రూ.4లక్షలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారన్నారు. ఈఆలయానికి రాబోవు ఏడుగంగమ్మల జాతరను దృష్టిలోపెట్టుకొని శుక్రవారం కుంబాభిషేకం జరిపారన్నారు. ఏడుగంగమ్మల ఆలయంలో శుక్రవారం కుంబాభిషేకంజరిపిన ఆలయానికి సంబంధించి శనివారం అమ్మవారి దర్శనానికి ఉదయం 11గంటలకు వెళ్ళగా అక్కడ అమ్మవారికి కనీసం అభిషేకం చేయలేదు కదా పట్టించుకునే దిక్కులేదన్నారు.ధార్మిక కార్యక్రమాల పట్ల ఆలయాధికారుల నిర్లక్ష్యం దారుణమన్నారు.సాధారణంగా కుంబాభిషేకం జరిపిన ఆలయాల్లో 41రోజుల పాటు నిత్యం అభిషేకాలు, పూజలు నిర్వహించాల్సి ఉందన్నారు.అంతేకాక మండలాభిషేకం జరపాల్సి ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో లెక్కకు మించి సిబ్బంది ఉన్నారు. చిన్న ఆలయాలను పర్యవేక్షించుటకు ప్రత్యేక సిబ్బంది ఉన్నారు. ఆలయంలో ఎక్కడచూసినా అర్చకులు కనబడుతుంటారు. అనుబంధ ఆలయాల్లో ఏం జరుగుతుందో పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఈ నిర్లక్ష్య ఉదాసీన వైఖరిపై స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పట్టించుకొని పరిష్కరించాలని కోరారు. తాను రాజకీయ లబ్ది కోసం విమర్శలు చేయటం లేదని వ్యవస్థను బాగుచేయాలనే లక్ష్యంతో మాట్లాడుతున్నానన్నారు. ఈ అంశానికి సంబంధించి తాను ఇఓ దృష్టికి తీసుకురావటానికి ప్రయత్నించగా సిసి టీసీ సార్ మీటింగ్‌లో ఉన్నారని సమాధానం చెప్పటం గమనిస్తే ఆలయంలో అధికారులు తీరు ఏమిటో అర్థమౌతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మల అలయంలో శనివారం అభిషేకాలు కూడా జరపలేదన్న మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ విమర్శలపై ఇఓ టి.బాపిరెడ్డి రాతమూలక వివరణ ఇస్తూ శుక్రవారం అమ్మవారి ఆలయంలో కుంబాభిషేకం జరిపిన తరువాత అదే అలంకారంతో భక్తులు దర్శనం చేసుకొనుటకు వీలుగా శనివారం మధ్యాహ్నం వరకు అవకాశం కల్పించామన్నారు. మధ్యాహ్నం 3గంటలకు అభిషేకం జరిపించామని వివరణ ఇచ్చారు.

# మూసీ కాలుష్యకారకులు కాంగ్రెస్, టిడిపిలే

### మూసీకంటే రేవంత్ రెడ్డి నోటిమురికి కంపు ఎక్కువ

### కాళేశ్వరం నీళ్లను రూ.1100 కోట్లతో మూసీకి తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసింది కేసీఆర్: హరీష్ రావు



శనివారం జరిగిన రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

**కొల్చారం, నవంబరు 9 ప్రభాతవార్త:** మూసి కాలుష్యానికి కారణం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలే అని, ఉద్యమకారుల మీద తుపాకి పెట్టి, ఆంధ్ర బాబుల సంచులు మోసినవాడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మూసీ మురికి కంటే రేవంత్ రెడ్డి నోటి మురికి కంపు ఎక్కువని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం నీళ్లను 1100 కోట్ల రూపాయలతో మూసీకి తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసింది కేసీఆర్ అన్నారు. శనివారం మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టీడీపీ పుణ్యమై మూసి ఫ్లోరైడ్ అని, నల్గొండ జిల్లా రూపు రేఖలు మార్చింది కేసీఆర్ అని, తెలంగాణను ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దింది కేసీఆర్ అన్నారు. మూసీ ఎక్కడ ప్రారంభమైందో అక్కడి నుంచి పాదయాత్ర చేయాలని హరీష్ రావు సవాల్ విసిరారు. మూసీ శుద్ధి చేసే కార్యక్రమం ప్రారంభించింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని, రుణమాఫీ ,రైతుబంధు ,కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల గురించి ప్రజలు నిలదీస్తున్నారని చెప్పి డైవర్షన్ చేసి చిల్లర మాటలను రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. తండ్రి లాంటి వయసున్న కేసీఆర్‌ను ఈ రకంగా అనొచ్చా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అని చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామన్నారని, గ్యారంటీ అనే పదానికి అర్థాన్ని మార్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రుణమాఫీ, రైతుబంధు, ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం రైతు మద్దతు కోసం ఈ దీక్ష అని అన్నారు. యావత్ తెలంగాణలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపడం కోసం పెట్టింది ఈ దీక్ష అన్నారు.

తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయని మహారాష్ట్రలో చెప్తున్నాడని, అయ్యాయా అని ప్రశ్నించారు. ఈ దీక్షలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్, మనిక్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, నరోత్తం, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి: ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల బీసీ విద్యార్థులకు సంబంధించి రూ.4వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశం అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు సంవత్సరానికి రూ.5500 చెల్లిస్తే ఎక్కడ సరిపోతాయని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో రూ.20వేలు, కర్ణాటకలో రూ.15వేలు స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తూ విద్యార్థులకు పెద్దపీట వేస్తే మన రాష్ట్రంలో మాత్రం 12 సంవత్సరాల కింద ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన స్కాలర్‌షిప్‌లనే చెల్లిస్తు న్నారని, రూ.5500 నుంచి రూ.20వేలు పెంచి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గుజ్జ సత్యం, నీల వెంకటేశ్, సతీష్, రాందేవ్, నందగోపాల్, రఘుపతి, మణి కంఠ, ఉదయ్, ప్రభాకర్‌రెడ్డి, బీసీఫ్రంట్ చైర్మన్ గొరికె మల్లేష్, రాజేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలచే హత్యకు గురైన మాజీ కానిస్టేబుల్

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డి నగర్), నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రజల రక్షణ కోసం పాటు పడాల్సిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాడు. కానీ వృత్తిధర్మం మరిచి దొంగలతోనే చేతులు కలిపిన మాజీ కానిస్టేబుల్ జీవితం చివరకు విషాదంగా ముగిసింది. చేతులు కలిపిన దొంగల చేతిలోనే చివరకు దారుణ హత్యకు గురి అయ్యాడు. ఈ ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం హైదరాబాద్ ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్, టాస్క్‌ఫోర్స్ టీమ్‌లో ఈశ్వర్ కానిస్టేబుల్‌గా పనిచేశాడు. కానిస్టేబుల్‌గా ఉంటూ చైన్ స్నాచింగ్, పిక్ పాకెటింగ్ పాల్పడటంతో పాటు దొంగలతో దోస్తాన్ చేయడంతో పోలీసులు ఉద్యోగం నుండి తొలగించారు. దీంతో హైదరాబాద్ నుంచి చెన్నైకి పారిపోయి అక్కడ కూడా మట్కా, పిక్ పాకెటింగ్‌లు చేయిస్తున్నాడు. ఈ క్రమంలోనే సెటిల్మెంట్ కోసం ఈశ్వర్‌ను అతడి ప్రత్యర్థులు హైదరాబాద్ పిలిపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో సామ బార్ వద్ద 6 రోజుల క్రితం ఈశ్వర్‌పై దాడికి పాల్పడ్డారు ప్రత్యర్థులు. తీవ్రంగా గాయపడ్డ ఈశ్వర్ ఐదు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దొంగల ముఠా నాయకుల మధ్య విభేదాలే ఈశ్వర్‌పై దాడికి కారణమని పోలీసులు వెల్లడించారు. ఏళ్లుగా పిక్‌పాకెటింగ్ గ్యాంగ్స్ నిర్వహిస్తూన్న ఈశ్వర్ నగర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సెల్‌ఫోన్ల చోరీలు, చైన్ స్నాచింగ్‌లు చేయించాడు. ఈ క్రమంలో గ్యాంగ్ లీడర్స్ మధ్య విభేదాలు చెలరేగాయి.

# సర్వేలపై నిరంతర పర్యవేక్షణ

### కలెక్టర్లు, ఎన్యూమరేటర్లకు సూచించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

### ప్రజల సందేహాలను జాగ్రత్తగా నివృత్తి చేయండి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో కలిసి సర్వేపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియ పై క్యాంపు కార్యాలయం నుంచి సీఎస్ శాంతి





శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ, శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని, భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ు పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సిపిఓ, డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే కొరకు ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహాశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వేకు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లింగ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, డిపిఓ జయసుధ, సీపీఓ అశోక్ మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి లేఖ రాసిన బిసి కమిషన్ చైర్మన్

# గ్రామస్తులు సమగ్ర కుటుంబ సర్వేకి సహకరించేలా చూడాలని ఆదేశం

### ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా సర్వేను బహిష్కరించిన గ్రామస్తులు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న తరుణంలో నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ లేఖ రాశారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలంలోని గుండంపల్లి మరియు దిలావర్ పూర్ గ్రామస్తులు ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించారని కొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కి లేఖ రాశారు. కలెక్టర్‌ను ఫోన్లో సంప్రదించిన ఛైర్మన్ వాస్తవ విషయాలను తెలుసుకున్నారు. రెండు గ్రామాల ప్రజలను సంప్రదించి రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర సర్వే గురించి వారికి వివరించి సర్వేను అడ్డుకోకుండా సవ్యంగా జరిగేలా వారిని ఒప్పించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన నిర్మల్ కలెక్టర్ రెండు గ్రామాల ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నామని రెండు గ్రామా ల్లోనూ సమగ్ర సర్వేను నిర్వహిస్తామని ఛైర్మన్‌కు చెప్పారు. రాష్ట్రంలో జరుగు తున్న సమగ్ర కుటుంబ సర్వేకి అందరూ సహకరించాలని రాజకీయ పార్టీలు సైతం రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ బీసీ కమిషన్ ప్రజలకు, రాజకీయ పార్టీలకి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దిలావర్ పూర్‌మండలంలోని గుండంపల్లి, దిలావర్ పూర్ గ్రామాల ప్రజలు కూడా సర్వేలో పాల్గొని వారి వివరాలను అందించేలా చూడాలని కలెక్టర్‌ను బీసీ కమిషన్ ఆదేశించింది.

# రేపు ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు

### అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు: ఓపెన్ స్కూల్ సొసైటీ డైరక్టర్ పీవీ శ్రీహరి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించిన టెన్త్, ఇంటర్ ఫలితాలను ఈ నెల 11న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో అక్టోబర్ నెలలో టెన్త్, ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకి సంబంధించిన ఫలితాలను ఈ నెల 11న విడుదల చేయనున్నట్టు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) డైరక్టర్ పీవీ శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ఈ నెల 11న ఉదయం 11 గంటలకి విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఫలితాలను విడుదల చేసిన అనంతరం టాస్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్టు స్పష్టం చేశారు. ఈ నెల 11న ఉదయం 11 గంటల తరువాత ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షలకి హాజరైన వారు తమ ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.





మహిళల చెస్ టోర్నీలో

# 5వ స్థానానికి హంపి, దివ్య

**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళల గ్రాండ్‌ప్రి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి సంయుక్తంగా 5వ స్థానానికి చేరారు. 10 మంది మేటి క్రీడాకారిణుల మధ్య 9 రౌండ్ల పాటు కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఈ టోర్నీ హంపి, దివ్య గెలుపుతో ముగిసింది. దివ్య, హంపి, 4.5 పాయింట్ల చొప్పున సంపాదించారు. జర్మనీకి చెందిన ఎలిజబెత్ పాట్జ్‌తో జరిగిన గేమ్‌ను దివ్య 48 ఎత్తుల్లోను, రష్యాకు చెందిన కాటరీనా లాగ్నోతో జరిగిన గేమ్‌ను ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 36 ఎత్తుల్లో డ్రాగా ముగించారు. 7 పాయింట్లతో రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా లు ఈ మహిళల గ్రాండ్‌ప్రి టోర్మమెంట్‌లో విజేతా నిలిచింది. చైనాకు చెందిన టాన్‌జోంగికి6.5 పాయింట్లుతో రెండో స్థానంలోను, కజకిస్థాన్‌కు చెందిన బీబీ సారా 5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు.



మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో..

# శివానీ, రోహన్ ద్వయం గెలుపు

**హైదరాబాద్:** ఎన్ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్‌టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత్ జట్టు మాజీ సభ్యురాలు, తెలంగాణ అమ్మాయి గద్దెరుత్విక శివాని సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. హైదరా బాద్ గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరుగుతున్న ఈటోర్నీలో భాగంగా జరిగినమిక్స్‌డ్ డబు ల్స్ క్వార్టర్ ఫైనల్లో శివాని-రోహన్ కపూర్ ద్వయం 21- 14, 14-21, 21-17తో ధ్రువ్ రావత్-రాధిక శర్మ జోడీ పై గెలుపు సాధించింది. ఇక మహిళలసింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి తామిరి సూర్యచరిష్మా పోరాటం ఫైనల్లో ముగిసింది. సూర్య చరిష్మా21-18, 16-21, 21-23తో రక్షితచేతిలో పోరాడి ఓడిపోయింది. భారత్ నంబర్ వన్‌అన్‌మోల్ ఖరబ్, అనుపమా, ఇషారాణి కూడా సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో అన్‌మోల్ 16-21, 21-14, 21-19తో దేవికపైన, అనుపమ 21- 18, 27-25తో శ్రేయపైన, ఇషారాణి 21-18, 17-21, 21-18తో మాన్సిలపై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో తెలంగాణకు చెందిన కాటం తరుణ్‌రెడ్డి, రుషీంద్ర తిరుపతి సెమీ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టారు. క్వార్టర్ ఫైన్స్‌లో రుషీంద్ర 21-9, 21-10తో సంస్కార్ సరస్వత్‌పైన, తరుణ్‌రెడ్డి 22-20, 22-24, 21-15తో రవిపై గెలిచారు. అలాగే పురుషుల డబుల్స్‌లో పంజాల విష్ణువర్ధన్‌గౌడ్ తన భాగస్వామి ఎంఆర్ అర్జున్‌తో కలిసి సెమీ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. క్వార్టర్ ఫైనల్లో విష్ణువర్ధన్‌గౌడ్-అర్జున్ ద్వయం 21-11, 21-8తో గణేశ్‌కుమార్-అర్జున్ జోడీపై గెలిచింది.

ఆట



## వరల్డ్ బిలియర్డ్స్ టోర్నీ ఫైనల్‌కు పంకజ్

**ఢిలీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ఫెడరేషన్ (ఐబీఎస్ఎఫ్) నిర్వహిస్తున్న ప్రపంచ బిలియర్డ్స్ టోర్నీలో భారత్ స్టార్ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. తద్వారా 28వ ప్రపంచ టైటిల్‌కు పంకజ్ మరింత చేరువయ్యాడు. సెమీఫైనల్స్‌లో పంకజ్ 4-2 తేడాతో భారత్‌కే చెందిన సౌరవ్ కొఠారిపై విజయం సాధించాడు. ఆది నుండి తనదైన దూకుడు కనపరచిన ఈ స్టార్ క్యూయిస్టు తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్‌ను సౌరవ్ సొంతం చేసుకోగా, వరుసగా రెండు గేములు గెలిచిన పంకజ్ 3-1 ఆధిక్యం కనపరిచాడు. మళ్లీ పుంజుకున్న సౌరవ్ మరో గేమ్ గెలిచి పోటీలోకి రాగా, తన అనుభవాన్ని ఉపయోగించుకుంటూ అద్వానా విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక ఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్డ్ హాల్‌తో అద్వానీ తలపడనున్నాడు.





## భారత్, పాక్ మధ్య 30న

# హై ఓల్టేజ్ మ్యాచ్

### ఏసిసి అండర్-19 షెడ్యూల్ విడుదల

### ఈ వన్డే ఫార్మాట్‌లో పాల్గొంటున్న 8 జట్లు

**ఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్ టీ20 తర్వాత మరోసారి టోర్నీకి సిద్ధమైంది. ఇందులో భాగంగా తాజాగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసిసి) పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను ప్రకటించింది. వర్ధమాన ఆటగాళ్ల తర్వాత ఇప్పుడు ఆసియాలోని జూనియర్ ఆటగాళ్లు ఈ టోర్నీలో తలపడనున్నారు. ఈ మేరకు క్రికెట్ కౌన్సిల్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ టోర్నమెంట్ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో ఈ నెల 29 నుండి డిసెంబరు 8 వరకూ నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో ఆధిత్య యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, జపాన్, నేపాల్‌తో సహా మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. అండర్ 19 ఆసియా కప్‌లో ఇది 11వ ఎడిషన్. ఈ టోర్నీని మొదటి సారిగా 1989లో బంగ్లాదేశ్‌లో నిర్వహించారు. అయితే చివరి 3 ఎడిషన్‌లు అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించారు. ఈ సారి టోర్నమెంట్ 11వ ఎడిషన్ జరగబోతోంది. వరుసగా నాలుగోసారి పురుషుల ఆసియా కప్ టోర్నమెంట్ ఆతిథ్యం ఎమిరేట్స్ చేతిలో ఉంది. ఈ నెల 29 నుండి ఈ టోర్నీ వన్డే ఫార్మట్‌లో జరగనుంది. ఇందులో పాల్గొనే 8 జట్లను 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్థాన్, జపాన్, అరబిక్ ఎమిరేట్స్ జట్లను గ్రూప్ ఎలో ఉంచారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ బిలో ఉన్నాయి. గ్రూప్‌లోని ప్రతీ జట్టు ఒకరితో ఒకరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత రెండు గ్రూపుల్లోని టాప్-2 జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్ దశలో మ్యాచ్‌లు ఈనెల 29 నుండి ప్రారంభమై, డిసెంబరు 4తో ముగుస్తాయి. ప్రతీ రోజూ 2 మ్యాచ్‌లు ఉంటాయి. వాటిలో ఒకటి దుబాయ్ స్టేడియంలోను, మరొకటి షార్జాలో జరుగుతాయి. డిసెంబరు 6న తొలి తొమీ ఫైనల్ దుబాయ్‌లో, రెండో సెమీఫైనల్ షార్జాలో నిర్వహించనున్నారు. టోర్నీ చివరి మ్యాచ్ డిసెంబరు8న దుబాయ్‌లో జరగనుంది. మొదటి రోజు అంటే ఈనెల 29న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య పోరు జరగనుంది.

ఇక నేపాల్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. టోర్నమెంట్‌లో అత్యంత ప్రీమియర్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. ఈ రోజున గ్రూప్ ఎ నుండి భారత్-పాకిస్తాన్ జట్లుతలపడతాయి. ఈమ్యాచ్‌తోనే ఇరుజట్లు తమ ప్రయాణాన్ని ప్రారంభిస్తాయి. మరోవైపు జపాన్-అరబిక్ ఎమిరేట్స్ మధ్య తొలి ఘర్షణ జరగనుంది. డిసెంబరు 1న మళ్లీ గ్రూప్-బిలో ఒక వైపు బంగ్లాదేశ్-నేపాల్, మరోవైపు శ్రీలంక-ఆఫ్ఘనిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. డిసెంబరు 2న గ్రూప్ ఎలో పాకిస్థాన్-ఎమిరేట్స్, భారత్-జపాన్ మధ్య, మరుసటి రోజు 3న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-శ్రీంక, ఆఫ్ఘనిస్థాన్-నేపాల్ జట్లు తలపడనున్నాయి. 4వ తేదీన గ్రూప్ ఎలోని పాకిస్థాన్-జపాన్, భారత్-ఎమిరేట్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లు ముగుస్తాయి.



# ఆస్ట్రేలియా చేతిలో ఓటమి

## 2-0తో సిరీస్ కోల్పోయిన టీమిండియా



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై భారత్-ఎ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా-ఎతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో 6 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవి చూసింది. దీంత రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో భారత్ క్లీన్ స్వీప్ అయింది. 168 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. తొలుత ఒక్క పరుగుకే 2 విరుట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఆస్ట్రేలియాను శామ్ కాన్‌స్టాన్, నాథన్ మెక్‌స్వీనీ 25 పరుగులతో ఆదుకున్నారు.

ఆ తర్వాత మెక్‌స్వీనీ ఔటయినప్పటికీ శామ్ కాన్‌స్టాన్ 73 పరుగులతో అర్ధ సెంచ చేసి, వెబ్‌స్టార్ 46 పరుగులు చేసి అజేయంగా నిచిలి మ్యాచ్‌ను ముగించారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, కొటియన్ ఒక్క వికెట్ సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 229 పరుగులకు ఆలౌట్ అయింది. 5 వికెట్ల నష్టానికి 75 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్-ఎ జట్టు అదనంగా 154 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. మరోసారి వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 122 బంతులు ఎదుర్కొన్న జురెల్ 5 ఫోర్లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, తనీష్ కొటియన్ 44 పరుగులు, నితీష్ కుమార్‌రెడ్డి 38 పరుగులతో రాణించారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ల కూడా ధృవ్ 80 పరుగులతో అర్థ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేశాడు. టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. ఓవరాల్‌గా బ్యాటింగ్ వైఫల్యం కారణంగానే ఈ సిరీస్‌ను టీమిండియా కోల్పోయింది. ధ్రువ్ జురెల్‌తో పాటు, భారత్-ఎ జట్టుతో చేరిన మరో సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సైతం తీవ్ర నిరాశపరిచాడు.

# బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, నవంబరు 9:** బ్యాంక్ లాకర్‌కు సంబంధించిన సౌకర్యాల అద్దె, భద్రత, నామినేషన్‌కు సంబంధించిన కొన్ని నియమాలు మారాయి. దేశంలోని పెద్ద బ్యాంకులైన ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీల్లో ఈ నిబంధనను అమలు చేయను న్నారు. ఈ అన్ని బ్యాంకుల మధ్య ఛార్జీల వివరాలను, ఇప్పుడు ఎంత ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం. వ్యక్తిగత కస్టమర్‌లు, భాగస్వామ్య సంస్థలు, పరిమిత కంపెనీలు, క్లబ్‌లు మొదలైన వివిధ వర్గాల కస్టమర్‌లకు బ్యాంక్ లాకర్ సౌకర్యాలను బ్యాంకులు అందిస్తాయి. అయితే మైనర్‌ల పేరుతో బ్యాంకులు లాకర్లను కేటాయించడంలేదు. వార్షిక అద్దె ప్రాతిపదికన లాకర్‌సేవలను అందిస్తూ, బ్యాంకులు తమ వినియోగదారులకు ఒక రకమైన అద్దెదారుగా వ్యవహరిస్తాయి. భద్రతపరంగా, బ్యాంకులు ఖాతాదారుల విలువైన వస్తువులనువారిరుసుము కంటే చాలా సురక్షితమైనవని హామీ ఇస్తున్నాయి. బ్యాంకులో నగదును ఉంచినప్పుడు, దాని భద్రతకు బ్యాంకులు బాధ్యత వహిస్తాయి. అదే విధంగా లాకర్లకు కూడా భద్రత ఉంటుంది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పిఎన్‌బి లాకర్‌అద్దె బ్యాంకుశాఖ, స్థానం, లాకర్ పరిమాణంపై ఆధారపడి మారవచ్చు. బ్యాంకులు కొత్త



రేట్లను విడుదలచేశాయి. ఎస్‌బీఐ లాకర్ అద్దె: చిన్నలాకర్: రూ. 2,000 (మెట్రో/అర్బన్), 1,500 (సెమీఅర్బన్/రూరల్) మీడియం లాకర్: రూ. 4,000 (మెట్రో/అర్బన్), రూ.3,000 (సెమీఅర్బన్/రూరల్) పెద్ద లాకర్: రూ.8,000 (మెట్రో/అర్బన్), రూ.6,000 (సెమీఅర్బన్/రూరల్) అదనపు పెద్ద లాకర్: రూ.12,000 (మెట్రో/ అర్బన్), రూ.9,000 (సెమీ అర్బన్/రూరల్). ఐసిఐసిఐ బ్యాంక్ లాకర్ అద్దె: గ్రామీణ ప్రాంతాలు: రూ.1,200 నుండి రూ.10,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.2,000 నుండి రూ. 15,000, పట్టణ ప్రాంతాలు: రూ. 3,000 నుండి రూ. 16,000 మెట్రో: రూ.3,500 నుంచి రూ.20,000 మెట్రో+ స్థానం: రూ. 4,000 నుండి రూ. 22,000 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాకర్ ఛార్జీలు, మెట్రో శాఖలు: రూ.1,350 నుంచి రూ.20,000, పట్టణ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ. 15,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ.11,000, గ్రామీణ ప్రాంతాలు: రూ.550 నుండి రూ.9,000 పిఎన్‌బి లాకర్ ఛార్జీలు, గ్రామీణ ప్రాంతాలు: రూ. 1,250 నుండి రూ. 10,000, పట్టణ ప్రాంతాలు: రూ.2,000- రూ.10 వేలు.

# మూతపడుతున్న ఏటీఎంలు!

**ముంబై, నవంబరు 9:** డబ్బు విత్‌డ్రా చేసేందుకు ఉపయోగించే ఏటీఎం మిషన్ల సంఖ్య తగ్గుతోంది. దీనికి ప్రధాన కారణం ఆన్‌లైన్ లావాదేవీలే. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో లావాదేవీలు జరుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏటీఎం ఉండడం బ్యాంకులకు నష్టదాయకంగా మారుతోంది. సెప్టెంబర్ 2024ని సెప్టెంబర్ 2023తో పోల్చినట్లయితే సంఖ్య తగ్గింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం, గత యేడాదిలో ఏటీఎంల సంఖ్య 2,19,281 కాగా ఈ యేడాది 2,15,767కితగ్గాయి. అంటే 1.6% ఏటీఎంలు తగ్గాయి. డిజిటల్ టెక్నాలజీతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ లావాదేవీలకు అలవాటు పడిపోయారు. ఏటీఎంలకు వెళ్లి డబ్బులు విత్‌డ్రా చేసే వారి సంఖ్య భారీగా తగ్గింది. బ్యాంకులకు ఏటీఎంల నిర్వహణ ఖర్చు పెరగడంతో ఏటీఎంలను తగ్గిస్తున్నాయి బ్యాంకులు. గత నాలుగేళ్లుగా ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య తగ్గుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 2021 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 97,383. అదే ఆఫ్‌సైట్ ఏటీఎంలు సెప్టెంబర్ 2022లో 97,072కి పెరిగాయి. సెప్టెంబర్ 2020 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 93,751. సెప్టెంబర్ 2024 నాటికి కేవలం 87,838 ఆఫ్‌సైట్ ఏటీఎంలు మాత్రమే ఉన్నాయి. అంటే 2021లో కంటే 2024లో ఆఫ్‌సైట్ తిగిలీల సంఖ్య 10 వరకు తగ్గాయి. ఏటీఎంని ఇన్‌స్టాల్ చేయడానికి స్థలాన్ని తీసుకోవడానికి, భద్రతను నిర్వహించడానికి, దానిని నిరంతరం నోట్లను చేయడానికి బ్యాంక్ చాలా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి నుంచి ఏటీఎం కథ ముందుకు సాగుతుందా లేక తగ్గుముఖం పడుతుందా అనేది చూడాలి. మరోవైపు ఆన్‌లైన్ చెల్లింపుల ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. 2019-20లో 3,40,026 లక్షల కోట్ల ఆన్‌లైన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇది 2020-21లో 4,37,445 లక్షల కోట్ల లావాదేవీలకు పెరిగింది. 2021-22లో 7,19,531 లక్షల కోట్ల లావాదేవీలు పెరిగాయి. అలాగే ఈ లావాదేవీ 2022-23లో రూ.11,39,476 లక్షల కోట్లు అవుతుంది. 2023-24లో లావాదేవీలు రూ.16,44,302 లక్షల కోట్లకు పెరిగాయని, ఇందులో 13,11,295 లక్షల కోట్ల లావాదేవీలు, యూపీఐ ద్వారానే జరిగాయని తెలుస్తోంది.



# శాటిలైట్ స్పెక్ట్రమ్‌పై కొత్త నిర్ణయం

**ముంబై, నవంబరు 9:** మన దేశంలో తన స్టార్ లింక్ సేవలను తీసుకువచ్చేందుకు ఎలోన్ మస్క్ సంస్థ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. దానిలో భాగంగా శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సేవలను వేలం వేయకుండా స్పెక్ట్రమ్ ను కేటాయించాలని కోరుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వారికి అనుగుణంగా నిర్ణయం వచ్చింది. అయితే దీన్ని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, ఎయిల్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ వ్యతిరేకిస్తున్నారు. వేలంద్వారానే కేటాయింపులు జరపాలని కోరుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ స్పెక్ట్రమ్‌ను పాలనా పరంగానే కేటాయిస్తామని స్పష్టం చేశారు. అయితే కేటాయింపులు ఉచితం కాదని, ట్రాయ్ ధరను నిర్ణయిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (ఐటీయూ) నిబంధనలను ప్రతి దేశం పాటించాలన్నారు. ఏ దేశం కూడా శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయడం లేదన్నారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ అంటే ఉపగ్రహాలు, గ్రౌండ్ స్టేషన్ల మధ్య కమ్యూనికేషన్ కోసం ఉపయోగించే రేడియో ఫ్రీక్వెన్సీ. టెలివిజన్ ప్రసారాలు, ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్ కమ్యూనికేషన్ వంటి సేవలను సులభతరం చేయడానికి ఇవి చాలా అవసరం. ముఖేష్ అంబానీ స్పెక్ట్రమ్ వేలం విధానాన్ని కోరుతుంటే, ఎలోన్ మస్క్ మాత్రం పాలనా విధమైన కేటాయింపులు జరపాలని కోరుతున్నారు. శాటిలైట్ సిటీ బ్రాడ్ బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తే ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం సులభంగా అందించే వీలుంటుంది. మస్క్ కు చెందిన లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్లతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. శాటిలైట్ల ద్వారా వచ్చే సంకేతాలను భూమిపై ఉంటే రిసీవర్లు గ్రహించి ఇంటర్ నెట్ డేటాగా అందజేస్తాయి. ఇప్పటికే అనేక దేశాలలో స్టార్ లింక్ సంస్థకు మిలియన్ల మంది ఖాతాదారులున్నారు. మన దేశంలోనూ ఆ సేవలను తీసుకురావాలని మస్క్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దానికి మార్గం సుగమమైంది. అయితే స్టార్ లింక్ మన దేశంలోకి వచ్చినా లోకల్ బ్రాండ్‌లతో విపరీతమైన పోటీ ఉంటుంది. ఎందుకంటే స్టార్ లింక్ ఛార్జీలు మనకన్నా దాదాపు పది రెట్లు ఎక్కువగా ఉంటాయి.

# యుపిఐ లైట్‌తో పేమెంట్లు టాప్..

**ముంబై, నవంబరు 9:** ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన యూపీఐ లైట్ సేవలు పట్టణ ప్రాంతాల్లో ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో యూపీఐ లైట్ చెల్లింపుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యూపీఐ లైట్ చిన్న లావాదేవీల కోసం ప్రత్యేకంగా ప్రారంభించారు. యూపీఐకు సంబంధించిన సరళీకృత వెర్షన్‌గా యూపీఐ లైట్ అని నిపుణులు చెబుతున్నారు. ఇది వాలెట్ లైసెన్స్ లేదా పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్స్, థర్డ్‌పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్స్ కోసం సంబంధిత రెగ్యులేటరీ కాంప్లెక్సీలు అవసరం లేకుండా వాలెట్ లాంటి ఫంక్షనాలిటీ సౌలభ్యాన్ని అందిస్తుంది. యూపీఐ లైట్ తక్కువ విలువ లావాదేవీల కోసం పిన్ నమోదు అవసరం లేకుండా సింగిల్ క్లిక్ చెల్లింపులను అనుమతిస్తుంది. ఆటో టాప్‌అప్ ఫీచర్ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ సమయంలో పరిచయం చేసిన ఈ ఫీచర్‌యూపీఐ లైట్‌ని మరింతగా వినియోగదారులను ఆకర్షిస్తుంది. ఇప్పుడు బ్యాలెన్స్ నిర్దిష్ట థ్రెషోల్డ్ కంటే తక్కువగా ఉన్నప్పుడు యూపీఐ లైట్ ఆటోమేటిక్‌గా టాప్ అప్ చేస్తుంది. మొబైల్ వాలెట్‌లలో ప్రసిద్ధి చెందిన ఆటోరీఛార్జ్ ఫంక్షన్ లాగానే అంతరాయం లేని చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది. పెరిగిన లావాదేవీ పరిమితులు ప్రారంభంలో రూ.200కి పరిమితమైన యూపీఐ ప్రతి లావాదేవీ పరిమితిని రూ.500కి, రూ.1000కి పెంచారు. యూపీఐ లైట్ ద్వారా నిర్వహించే లావాదేవీల పరిధిని గణనీయంగా విస్తరించింది. ఇది రూ.2,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. యూపీఐ లైట్‌ని రోజువారీ లావాదేవీల కోసం మరింత బహుముఖంగా మార్చింది. ఇది చిన్న విలువ కొనుగోళ్లకు వాలెట్‌లకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారింది.





# వాణిజ్యం

## తగ్గిన ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టం


**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఎలక్ట్రిక్ వాహన (ఇవి) రంగ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు వెలువరించింది. అయితే కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో నికర నష్టం స్వల్పంగా తగ్గి రూ.495 కోట్లకు పరిమితమైంది. అధిక విక్రయాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.524 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయంరూ.873 కోట్ల నుంచి రూ.1,214 కోట్లకు పెరిగింది. వాహన విక్రయాలు 74శాతం జంప్‌చేసి 98,619 యూనిట్లకు చేరాయి. 2025 మార్చికల్లా కంపెనీ 2వేల సొంత ఔట్‌లెట్లకు నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌కల్లా 782 స్టోర్లను కలిగి ఉంది. ఫలితాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేరు బిఎస్ఇలో 2.5శాతం నష్టంతో రూ.73 వద్ద ముగిసింది.





## ఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రమోటర్ భారతీ టెలికం మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌లో తాజాగా 1.2 శాతం వాటాను కొనుగోలు చేసింది. అయితే డీల్ విలువను వెల్లడించనప్పటికీ, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ ప్రకారం వాటా విలువ రూ.11,680 కోట్లుగా అంచనా. కాగా ఈ లావాదేవీ తదుపరి భారతీ ఎయిర్‌టెల్‌లోభారతీ టెలికం వాటా 40.33 శాతానికి చేరింది. మరోవైపు ఇండియన్ కాంటినెంట్ వాటా 3.31 శాతానికి పరిమితమైంది. భారతీ టెలికంలో సునీల్ భారతీ మిట్టల్ వాటా 50.56 శాతం కాగా, సింగ్‌టెల్ 49.44 శాతం వాటాను కలిగి ఉంది.





# మారుతి డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైన్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మార్పు లతో కొత్తతరం డిజైర్‌ను మారుతి సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబరు 11న ధర, ఇతర వివరాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో

మారుతి సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం విశేషం. స్వచ్ఛందంగా మారుతి ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకుగాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకుగాను 39పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతి సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps